
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
7-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 250 పేజీలు: 10+4 వెల: 6.50

గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు 5లో

భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత

# పకడ్బందీగా 'ఉచిత' ఇసుక అమలు



- ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటాం
- చెత్తనుంచి విద్యుదుత్పత్తి చేసే యూనిట్లు ఏర్పాటు
- ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమం విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఉచిత ఇసుకపై పాలసీని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామ న్నారు. ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇదే సందర్భంలో ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ప్రధాని స్వచ్ఛతే శుభ్రత కార్యక్రమాన్ని అత్యంత సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మున్సి పాల్టీలోకూడా చెత్త కనపడటానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరిచేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు. ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకా దేశాలు జారీ చేసారు.ఈ విషయాన్ని ప్రభుత్వం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. పురపాలనంశంపై సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశిస్తూ పట్టణాలతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా శ్రద్ద కనబరచాలన్నారు. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించడంతో పాటు దోమల బెడద నివారించడానికి డ్రోన్ సహకారం తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ నిర్వహణలో ఒకప్పుడు మనం ముందున్నామని గత ఐదేళ్లలో ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యాయో కూడా తెలీని పరిస్థితి నెలకొందన్నారు.

ఢిల్లీకివెళితే కేంద్రంచేసే ప్రధాన ఫిర్యాదు ఏంటంటే స్వచ్ఛ భారత్‌కు తాము ఇచ్చిన డబ్బులకు ఇప్పటి వరకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు అంటున్నారని, జిల్లా కలెక్టర్లు వెంటనే ఈ యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇచ్చేలా తమ తమ జిల్లాలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. దీనికోసం గతంలో తాము ప్రవేశపెట్టిన పద్ధతులను పునరుద్ధరించాలని సూచించారు.

రహదారుల నిర్వహణ పిపిపి విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనివల్ల ఆ రహదారిని వారు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా రోడ్డుమీద గుంతలు పడినా ఎప్పటికప్పుడు ఆ గుంతలను పూడ్చి మరమ్మతులు చేస్తారన్నారు. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యం ఆకాశమే హద్దుగా ఉండాలన్నారు. అమరావతిలో ప్రత్యేకించి ఒక పిపిపి విభాగం ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాల్లో పిపిపి మోడల్‌లో ఏదైనా పని చేయాలంటే ఈ విభాగాన్ని సంప్రదించి వారి నుంచి సలహాలు సూచనలు కూడా పొందవచ్చని తెలిపారు. పేదలకు రూ.25 లక్షలు ఆరోగ్య బీమా కల్పిస్తామని ఎన్నికల్లో మాటిచ్చామనిఆదిశగా ఈ ఆరోగ్య >>2



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు తమ సమస్యలు వివరిస్తున్న పిఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగులు

## ఉద్యోగాలు కల్పిస్తాం ఎవరినీ తొలగించం

కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులతో భేటీలో డి.సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేసారు. ఏ ఒక్కరి ఉద్యోగాన్ని తాము తీసేది >>2

# విద్యను వ్యాపారం చేయొద్దు



ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జగ్‌మోహన్ సింగ్

ప్రైవేటీకరణ నుంచి విద్యారంగాన్ని కాపాడాలి

ఉపాధ్యాయ సంఘాలే కీలక పాత్ర పోషించాలి

ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలలో ప్రొఫెసర్ జగ్‌మోహన్ సింగ్

**నెల్లిమర్ల,అక్టోబరు 6 ప్రభాతవార్త :** విద్యారంగ పటిష్టత కోసం ఉపాధ్యాయ సంఘాలు కీలక పాత్ర పోషించాలని అఖిల భారత విద్యా హక్కు వేదిక (ఎఐఎఫ్ఆర్‌టిఇ) జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ జగమోహన్ సింగ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం విజయనగరం పూల్‌బాగ్‌లోని జె కన్వెన్షన్ హాలు ఆవరణలో ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు, 20వ విద్యావైజ్ఞానిక రాష్ట్ర మహాసభలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు జగ్‌మోహన్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని విజయనగరం నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎఐఎఫ్ఇఎ పతాకాన్ని ఆ సంఘం అధ్యక్షుడు సుధీర్‌కుమార్,ఎపిటిఎఫ్ పతాకాన్ని ఉపాధ్యాయ ప్రగతి ప్రధాన సంపాదకుడు జి.సత్యనారాయణ లాంఛనంగా ఆవిష్కరించారు.

ఈ సభలో ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్ మాట్లాడుతూ దేశంలో విద్యా రంగం నానాటికి ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ వైపు మళ్లుతున్నదని, ఈ విపత్కర పరిస్థితులను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అన్నారు. ప్రధానంగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేలా విద్యారంగాన్ని పటిష్ట పరిచేందుకు ఉపాధ్యాయ సంఘాలు ప్రతిన బూనాలని ఆయన సూచించారు. స్వర్గీయ భగత్‌సింగ్ విద్యారంగం కోసం ఎంతో కృషిచేశారని అన్నారు. విద్యారంగంలో లింగ సమానత్వం ఉండాలని అన్నారు. 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న ఎపిటిఎఫ్‌ను అభినందిస్తున్నానన్నారు.

కార్యక్రమంలో విజయనగరం ఎంఎల్ఎ పూసపాటి అదితివిజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి, పేదలకు విద్యావకాశాలు కల్పించేందుకు తమ తాత పివిజి రాజు మాన్సాస్ సంస్థను నెలకొల్పి ఎన్నో విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. కుటుంబ వ్యవస్థ నానాటికి మారిపోతున్నదని, పిల్లల భవిష్య >>2



ఆదివారం సికింద్రాబాద్-గోవా రైలును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రైల్వే జీఎం జైన్

## ప్రయాణికులకు మౌలిక సదుపాయాలే లక్ష్యం

సికింద్రాబాద్-గోవా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 6 ప్రభాతవార్త:** రైలు ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఆదివారం సికింద్రాబాద్-వాస్కోడిగామాల మధ్య కొత్తగా వేసిన బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, సికింద్రాబాద్ డిఆర్ఎం భరత్‌కుమార్ జైన్ సంబంధితవిభాగం ప్రధానాధికారులు పాల్గొన్నారు. కార్యక్ర >>2

## ఎయిర్‌షోలో విషాదం తొక్కిసలాటలో నలుగురు మృతి



సొమ్మసిల్లి పడిపోయిన 265 మంది

చెన్నై మెగా ఎయిర్‌షోకు పోటెత్తిన సందర్శకులు

**చెన్నై, అక్టోబరు 6:** తమిళనాడు రాజధాని చెన్నైలోని మెరీనాబీచ్‌లో ఆదివారం నిర్వహించిన ఎయిర్‌షోలో తొక్కిసలాట జరిగింది. దీనితో ఎయిర్‌షోకు వచ్చిన వీక్షకుల్లో నలుగురు మరణించారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎయిర్‌షో చూసేందుకు లక్షలమంది తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఎయిర్‌షో ముగిసిన తర్వాత తిరిగి వెళుతున్నపుడు మద్రాస్ బీచ్ రైల్వేస్టేషన్ వద్ద జరిగిన తొక్కిసలాటలో నలుగురు అక్కడే చనిపోగా మరో 265 మంది సొమ్మసిల్లిపడిపోయి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వేడి వాతావరణం కారణంగా కొంతమంది అస్వస్థతకు గురయ్యారు. మృతులు శ్రీనివాసన్(48), కార్తికేయన్(34), జాన్‌బాబు (56), దినేష్‌లుగా గుర్తించారు. వైమానిక దళం తన 92వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మెగా ఎయిర్‌షోకు 13 లక్షలమందికిపైగా ప్రజలు రైలలు, మెట్రో, కార్లు, బస్సులద్వారా వేదిక వద్దకు చేరుకుని ప్రదర్శనను వీక్షించారు. ఎయిర్‌షోకోసం అతిపెద్ద వేడుక నిర్వహించడంతో లిమ్కాబుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో ఈ ఈవెంట్‌కూడా నమోదయింది.

ఈ ఘటన జరిగిన వెంటనే పోలీసు పౌర ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యారు. మృతదేహాలను పోస్టుమార్టంకోసం స్థానిక ప్రభుత్వ దవాఖానకు క్షతగాత్రులను చికిత్సకోసం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. మధ్యాహ్నాం ఒంటిగంటకే ఎయిర్‌షోముగిసినప్పటికీ సాయంత్రంవరకూ ట్రాఫిక్ కొనసాగింది. క్షతగాత్రులను అంబులెన్సులద్వారా ఆసుపత్రులకు తరలించేందుకు కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. మెరీనాబీచ్ సమీపంలోని లైట్‌హౌస్ మెట్రోస్టేషన్, వెళచ్చేరివద్ద ఉన్న ఎంఆర్టీఎస్ రైల్వేస్టేషన్లు క్రిక్కిరిసి పోయాయి. షో ముగిసిన తర్వాత తిరుగు ప్రయాణంకోసం వేలాది మంది ఒక్కసారిగా స్టేషన్‌లకుచేరుకోవడంతో ప్లాట్‌ఫామ్‌లపై నిలబడేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. అన్నా స్క్వేర్‌లోని బస్‌స్టాప్‌కు సందర్శకులు పోటెత్తారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరిస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా భారత వైమానికశాఖ చెన్నై మెరీనాబీచ్‌లో భారీ ఎయిర్‌షోను ప్రారంభించింది. ఈనెల 8న ఇక్కడ జరిగే 92వ వైమానిక దళ దినోత్సవ ఏర్పాట్లలోభాగంగా ఈ షోను నిర్వహిస్తున్నట్లుగా అధికారులు వెల్లడించారు. ఈప్రదర్శనలో రఫేల్ యుద్ధవిమానాలు, సుఖోయ్30, మిగ్29,జాగ్వార్, తేజాస్ మొదలయిన 72 రకాల విమానాలనుప్రదర్శిస్తున్నట్లు వైమానిక అధికారులు తెలిపారు. హెలికాప్టర్ల విన్యాసాలు, భారత వైమానికదళం గరుడ కమాండోల విన్యాసాలు కూడా నిర్వహించారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్, డిప్యూటి సిఎం ఉదయనిధి స్టాలిన్, చీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్, ఎయిర్‌చీఫ్ మార్షల్ ఎపిసింగ్, తమిళనాడు మంత్రులు సీనియర్ వైమానికదళ అధికారులు పలువురు పాల్గొన్నారు.

## ఇసుక కుంభకోణం ముగిసిన వెంకట్‌రెడ్డి కస్టడీ

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక కుంభకోణం కేసులో అరెస్టైన గనుల శాఖ పూర్వ డైరెక్టర్ విజి వెంకటరెడ్డిని మూడు రోజుల కస్టడీ ముగిసింది. ఆ వెంటనే ఆయనను ఎసిబి జ్యూడిషియల్ కస్టడీకి అప్పగించింది. మూడు రోజుల పాటు విచారించినప్పటికి ఆయన పూర్తిగా సహకరించలేదని ఎసిబి అధికారులు తెలిపారు. కస్టడీలో వెంకటరెడ్డిని దాదాపు 60ప్రశ్నలు సంధించారు. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థలకు వేలకోట్ల రూపాయల మేర అనుచిత లబ్ది కలిగించడం వెనుకున్న అంతిమ లబ్దిదారు వివరాలు రాబట్టేందుకు అనేక అంశాలపై ఎసిబి అధికారులు ప్రశ్నలు అడిగారు. ఈ కుంభకోణంలో రూ.2600 >>2

## నక్సల్ సమస్యపై నేడు అమిత్‌షా భేటీ

హాజరుకానున్న తెలుగు సిఎంలు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం నాడు ఢిల్లీలో సమావేశం కానున్నారు. ఈ భేటీకి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడుతో పాటు ఎపి హోంమంత్రి అనిత, ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు శాంతి కుమారి, నీరబ్ కుమార్, డిజిపిలు ద్వారకా తిరుమల రావు, జితేందర్‌లతో పాటు నిఘా విభాగాల ఉన్నతాధికారులు కూడా హాజరు కానున్నారు. దీంతో పాటు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా, బెంగాల్,మధ్యప్రదేశ్, బిహార్, ఝార్కండ్ రాష్ట్రాలకుచెందిన మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారని సమాచారం.



2026 నాటికి దేశంలో మావోయిస్టుల సమస్య వుండకుండా చూసేందుకు కేంద్రం చేబడుతున్న చర్యల గురించి ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మావోయిస్టు ప్రభా >>2


## అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లు 18 మంది అరెస్టు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కర్నాటక, మహారాష్ట్ర, రాజస్తాన్‌లలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న 18 మంది అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్లను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు భారీ ఆపరేషన్ ద్వారా అరెస్టు చేశారు. ఈ నేరగాళ్లు దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో 319 నేరాలకు పాల్పడగా ఇందులో 45 తెలంగాణలో వున్నట్లు తేలింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఐదు లక్షల రూపాయల నగదుతో పాటు 26 సెల్‌ఫోన్లు, 16 ఎటిఎం కార్డులు సహా ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ ఆదివారం మీడియాకు వెల్లడిం చారు. హైదరాబాద్‌లో వరుసగా జరుగుతున్న సైబర్ నేరాలపై రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న నేరగాళ్లను వరుసగా అరెస్టు చేస్తున్న చేస్తుండడం తెలిసిందే. ఇప్పుడు హైదరా బాద్ సైబర్ క్రైం పోలీసులు కూడా ఇతర రాష్ట్రాలలో తలదాచుకున్న సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు రంగంలో దిగారు. ఆరు ప్రత్యేక బృందాలు కర్నాటక, మహా రాష్ట్ర, రాజస్తాన్‌లలో స్థావరాలు ఏర్పాటు చేసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లను అరెస్టు చేసేందుకు కొన్ని రోజుల పాటు అక్కడే మకాం వేశాయి. పోలీసుల ఆపరేషన్ ఫలించి 18 మంది కరుడు గట్టిన సైబర్ నేరగాళ్లు పట్టుబడ్డారు. ఇందులో పెట్టుబడుల నేరాలకు సంబంధించిన కేసులు ఆరు వుండగా డిజిటల్ నేరం తాలూకు కేసు ఒకటి, సెక్స్‌ట్రాక్షన్ కేసు ఒకటి. ఓటిపి నేరం కేసు ఒకటి, ఇన్సూరెన్స్ నేరం ఒకటి వుంది. అరెస్టయిన నేరగాళ్లలో ముంబాయికి చెందిన నికేష్ భాటి, సంజయ్ బిమన్ దాస్, అమీర్ కాశీనాథ్ దాస్, మహమ్మద్ ఆరిఫ్ బర్కత్ అలి షేక్, అజయ్ గోపినాథ్ మిశ్రా, నాగ్‌పూర్‌కు చెందిన సాకేత్ సతీష్ తెంబుర్నే, రాజస్తాన్ లోని అజ్మీర్‌కు చెందిన యోగేష్ కుమార్, సమీన్ ఖాన్, షకుల్ ఖాన్ మీర్వాటి, బెంగళూరుకు చెందిన రిధ్ బేడి, శ్రీధర్, ఉదయ్ కుమార్, వరుణ్ కుమార్, కౌషిక్‌లు వున్నారు. వీరిపై తెలంగాణలో 45 కేసులుండగా దేశ వ్యాప్తంగా 319 కేసులున్నాయి.

## సిఎం చంద్రబాబుతో మాజీ సిఎం కిరణ్ భేటీ

**హైదరాబాద్,అక్టోబరు6:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నాయకుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి భేటీ అయ్యారు, ఆదివారం హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ లోని చంద్రబాబు నివాసంలో అరగంట పాటు సమావేశం కొనసాగింది. ఇరువురు నేతలిద్దరూ తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించినట్లు సమాచారం.

కాగా కొద్ది రోజుల క్రితమే కిరణ్‌కుమార్‌రెడ్డి,కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కూడా కలిశారు. మరోవైప సిఎం చంద్రబాబు సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. అయితే ప్రస్తుత సిఎంతో మాజీ సిఎం భేటీపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ఎందుకంటే సిఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ కానున్నారు.



తిరుమలలో భారీగా కొత్త సంస్కరణలు

తగ్గనున్న వివిపిల సంస్కృతి

టిటిడిలో రివర్స్ టెండరింగ్ రద్దు

## పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం

**పి.పద్మనాభమ్/తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ల ప్రభుత్వ పాలన నుండి ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం పెద్దలు ప్రక్షాళన మొదలు పెట్టారు. ఇప్పటికే టిటిడిలో కీలకమైన సమర్థులైన ఉన్నతాధికారులను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి శనివారం ఉదయం తిరుమలలో టిటిడి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇదివరకటిలాగా కాకుండా ఇప్పుడు తిరుమలలో పవిత్రతను కాపాడాలని, భక్తుల అభిప్రాయాలు సేకరించి తదనుగుణంగా సౌకర్యాలు కల్పన, పాలనఉండాలని నిర్ధేశించారు. లడ్డూప్రసాదంతో బాటు అన్నప్రసాదం నాణ్యత మెరుగు పరచడమేగాక ఈ ప్రసాదాల తయారీకి 75లక్షల రూపాయలు వ్యయంతో అధునాతన పరిశోధనశాల (ల్యాబరేటరీ)ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఈ ల్యాబ్ రావడం వల్ల లడ్డూల తయారీకి వినియోగించే నెయ్యి గాక ఇతరత్రా ఆహార పదార్థాలు, అన్నప్రసాదాలు నాణ్యత పరీక్షించే అవకాశం కలుగుతుంది.

తిరుమలక్షేత్రం పవిత్రతకు పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా సిఎం చంద్రబాబు ఆదేశాలివ్వడం ఇప్పుడు అధికారుల్లో సంచలనంగా మారింది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి వీటిని దాతల >>2



# భూమివైపు దూసుకొస్తున్న సౌర తుఫాను

## ఉపగ్రహాలు, కమ్యూనికేషన్ల వ్యవస్థకు తీవ్ర అంతరాయం, భారత్‌పై ప్రభావం తక్కువే

**న్యూయార్క్, అక్టోబరు 6:** భారీ సౌరతుఫాను త్వరలోనే భూమిని తాకుతున్నదని నాసా హెచ్చరించింది. ఈ తుఫాను కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్రప్రభావంచూపుతుందని నాసా తెలిపింది. సూర్యుడి ఉపరితలంపై పేలుళ్లు సంభవిస్తుంటాయి. దాని కారణంగా ఏర్పడే కణాలు అయస్కాంత క్షేత్రాలు ఇతర పదార్థాలతోకలిసి అధిభౌతిక వాతావరణాన్ని తాకుతాయి. దీన్నే సౌరతుఫాను అని చెపుతారు. ఉపగ్రహాలతోపాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంటుందని నాసా వెల్లడించింది. ఈ సౌర తుఫానును ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఈ తుఫానుపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఉపగ్రహ ఆపరేటర్స్‌ని జాతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అప్రమత్తంచేసింది. సౌరతుఫాను నేపథ్యంలో రాబోయే కొద్దిరోజులు కీలకమని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సౌరతుఫాను భారత్‌పై ఎక్కువ ప్రమాదం ఉండదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణియన్ అన్నారు. అంతకుముందు వచ్చిన సౌర తుఫానుతో సమానంగా ఉంటుందనిచెప్పారు. తాజాగా వచ్చే తుఫాను భూమిని తాకేందుకు మరికొద్దిరోజుల సమయం ఉందన్నారు. భారత్‌పై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చున్న ఆయన కొంతసమయం వేచి చూడాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది మే నెలలో కూడా బలమైన సౌరతుఫాను భూమిని తాకినసంగతి తెలిసిందే.

# 'ఉచిత ఇసుక' అమలు

>> బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. నాడు తాము వైద్య రంగంలో పిపిపి మోడల్‌లో చేపట్టిన చర్యలో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. అధికారు లందరూ వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సంక్షేమం అనేది ఒక అవకాశమన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయత్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలి. ఇన్సూరెన్స్ కూడా అందరికీ యూనివర్సల్ కావాలి. ప్రైవేట్ ఆస్పత్రులతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్‌గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వసతులు, విశాలమైన స్థలం అన్నీ ఉన్నాయి కాబట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందించాలి. విశాఖను ఐటీ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఏపీలో ఐటీ,ఎలక్ట్రానిక్స్ కంపెనీ లకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలను అందించే దిశలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐటీ శాఖపై సోమవారంకూడా ఆయన సంబంధిత అధికారులనుంచి కీలక సమాచారం తెలుసుకున్నారు. మనం తీసుకునివచ్చే నూతన ఐటీ పాలసీ కచ్చితంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. పేరున్న ఐటీ,ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు సూచన చేసారు. ఉపాధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ఐటీ అభివృద్ధి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు విద్య ముగియగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఐటీ రంగంలో పెట్టుబడులను వచ్చేవారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. విజయవాడ(కేసరపల్లి) ఐటీ పార్కుతో సహా మన రాష్ట్రంలో ఎక్కడ ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయ దానికి వీలుందో అక్కడ దృష్టిపెట్టి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పాఠశాల విద్యా స్థాయి నుంచే విద్యార్థులకు ఐటీపై అవగాహన కలిగించే దిశలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఉంటుందన్నారు. కచ్చితంగా ఏపీ ఐటీ రంగంలో ఉన్నత ప్రమాణాలతో జాతీయ, అంతర్జాతీయ రంగాలను ఆకర్షించే దిశలో సాగు తుందన్నారు. ఇసుక రవాణాలో అవకతవకలకు, అక్రమాలకు చోటు ఇవ్వకూడదనే ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు. ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసు కుంటే, ఆ పద్ధతిని చిత్తశుద్ధితో అమలు చేస్తా మన్నారు. ఇసుక విధానంపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్య మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఆయన ఎక్స్‌వేదికగా తన వ్యక్తిగత ఖాతాలో ఈ విషయంపై ఆయన స్పందించారు. ఈ అంశంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చినట్లు తెలిపారు.ఇసుకకు సంబంధించి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు జరుగుతున్న చర్యలను గమనించాలన్నారు.ఇటువంటి అంశాలపై ఎంత మాత్రం అలసత్వం వద్దన్నారు. ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సిఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని గనులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



ఆదివారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన 'రామ్‌లీలా'లో రాముని పాత్రలో హిమాంశుసోని

# గుంతకల్లు రైల్వే పోలీసులకు డిజిపి పురస్కారం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 6 ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో సమయస్ఫూర్తి, చాకచక్యంతో సమర్ధవంతంగా పని చేసిన గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా సిబ్బందికి ప్రతిష్టాత్మక డిజిపిసి విభాగం అవార్డులను రాష్ట్రడైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ శిహెచ్ ద్వారక తిరుమలరావు ప్రధానం చేశారు. విధుల నిర్వహణలో సిబ్బందిని ప్రోత్స హించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి అవార్డులను అందజేస్తుంది. యాభై రెండేళ్ల వయస్సు గల మహిళ ప్రయాణికురాలిని రైలు నుంచి బయటకు తోసేసి చైన్ స్నాచింగ్‌కు పాల్ప డిన చేసిన కేసు ఈ ఏడాదిలో కదిరి రైల్వే పోలీసు స్టేషన్‌లో నమోదైంది. (క్రైం నెంబర్ 09/2024) ఈ కేసును దర్యాప్తు చేసి చేధించి నందుకు స్పెషల్ ఆఫీసర్ నాగేష్ బాబుతో పాటు రైల్వే ఎస్‌పిలు చౌడేశ్వరి, రాహుల్ మీనా, ఎస్ఐలు గోపాల్, ప్రవీణ్‌కుమార్, కానిస్టేబుళ్లు షామీర్, హుస్సేన్‌లు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌కు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సంచలనం సృష్టించిన ఈ కేసును ఛేదించినందుకు డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావు రూపాయలు 40 వేల నగదును, ప్రతిష్టాత్మక డిజిపి ప్రశంసా పత్రాలను పోలీసు హెడ్ క్వార్టర్‌లో ప్రధానం చేశారు.

# ఎవరినీ తొలగించం

>> లేదన్నారు. ఆయా శాఖల్లో సుదీర్ఘకాలం కాంట్రాక్టు విధానంపై పనిచేసేవారి సమస్యలపై చర్చించి,వారిని క్రమబద్ధీకరిస్తామన్నారు.గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో కలిశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తా మని పెండింగ్ జీతాలు క్లీయర్ చేసేలా అధికారు లకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగం తిరిగిఇప్పించి ఆదుకోవాలంటూ సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కల్యాణ్‌కి విజ్ఞప్తిచేసింది. కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గతపదేళ్లుగా హెల్పర్ పనిచేస్తున్న తనను మూడు నెలల క్రితం విధులనుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువులను ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకుతిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కుమారి వేడుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కల్యాణ్ అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని భరోసా ఇచ్చారు.

# మౌలిక సదుపాయాలే లక్ష్యం

>> మంలో జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రైల్వేలకు సంబంధించి అనేక మౌలిక సదుపాయాల కల్పనకు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధే నిదర్శనం అన్నారు. సికింద్రాబాద్ నుంచి గోవాకు ప్రత్యేక రైలు నడపాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉందని చెబుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామాకు వారానికి 2 రోజులపాటు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ రైలు తెలంగాణాలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన ప్రాంతాలైన కర్నూలు, డోన్, గుంతకల్లు ప్రజలకు గోవా మార్గంలో సౌకర్యం కల్పిస్తుందన్నారు. అలాగే గోవాతోపాటు, బళ్లారి హోస్పేట్, హుబ్లీ, ధార్వాడ్, లోండా మొదలైన కర్ణాటకలోని పట్టణాలకు వెళ్లాలనుకునే వారికి ఈ రైలు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అందుకు ముందు, రైల్వే జీఎం.అరుణ్‌కుమార్ జైన్ స్వాగతోపన్యాసం చేస్తూ గోవాకు కొత్తగా బైవీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించడం చాలాఅవసరమని, ఈ రైలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటూ సౌలభ్యంతో అదనపు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ రైలు రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా నాలుగు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపకరంగా ఉంటుందన్నారు. సికింద్రాబాద్-వాస్కోడి గామా ప్రారంభోత్సవ రైలు ఆదివారం ప్రారంభించామని రెగ్యులర్ సర్వీసులు ఈ నెల 09 నుంచి ప్రారంభం నడుపుతున్నట్లు వెల్లడించారు. ఆదివారం ప్రారంభమైన ప్రారంబోత్సవ ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుంచి ఉ దయం 11:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాచిగూడ, షాద్‌నగర్ జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, కర్నూలు, సిటీ డోన్, గుంతకల్లు, బళ్లారి, హోస్పేట్, కొప్పళ్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, లోండా, కాజిల్‌రాక్, కులేం, సాన్వోర్డెమ్ మడ్గావ్‌ల మీదుగా వాస్కోడి గామాకు సోమవారం ఉదయం 7:20 గంటలకు చేరుకుంటుందన్నారు.

# నేడు అమిత్‌షా భేటీ

>> విత రాష్ట్రాలకు వివరించనున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో మూడు రోజుల క్రితం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌తో పాటు ఆ రాష్ట్రంలో నక్సలైట్ల ఏరివేత కోసం చేబడుతున్న పోలీసు ఆపరేషన్ గురించి కూడా అమిత్ షా వివరించనున్నారు. ఈ విషయంలో రాష్ట్రాల భాగస్వామ్యంపైనా చర్చించే అవకాశం వుంది. దీంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో రహదారుల అభివృద్ధి, అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన, అభివృద్ధి పనులు, కమ్యూనికేషన్స్ అభివృద్ధి కోసం చేబట్టాల్సిన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించే వీలుంది. కాగా ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాలలో నక్సలైట్ల సమస్య గురించి ఇరు రాష్ట్రాల తరపున ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం. తెలంగాణకు సరిహద్దుగా వున్న ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్ల సమస్య ఎక్కువగా వుం డడం, ఈ కారణంగా అక్కడి నక్సలైట్లు తరచూ రాష్ట్రంలో వచ్చేందుకు ప్రయత్నిస్తుండడం, వీటి నివారణకు చేబడుతున్న కూంబింగ్ గురించి తెలంగాణ తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే వీలుంది. ఇక ఒడిషాలో వున్న నక్సలైట్ల సమస్య వల్ల ఎపి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి, చేబడుతున్న ఆపరేషన్ల గురించి ఆ రా ష్ట్రం తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని తెలిసింది. తెలుగు రాష్ట్రాలలో నక్సలైట్లను ఎదుర్కొనేందుకు మరిన్ని నిధులు కోరేందుకు రెండు రాష్ట్రాలు నిర్ణయించుకున్నాయని తెలిసింది. ఈ సమావేశం తరువాత తెలుగు రాష్ట్రాల సిఎంలతో పాటు చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయ్యే వీలుంది.

# ముగిసిన వెంకట్‌రెడ్డి కస్టడీ

>> కోట్ల మేర దోచుకున్నట్లు ప్రాథమికంగా తేల్చిన ఎసిబి దీనికి మూలం ఎక్కడుంది? సూత్ర ధారులెవరు? అనే దానిపైనే ప్రధానంగా ప్రశ్నిం చింది. ఎవరి ఆదేశాల మేరకు ఈ అక్రమాలకు పాల్పడ్డారో కూపీ లాగేందుకు యత్నించింది. వెంకటరెడ్డి మాత్రం పూర్తిస్థాయిలో విచారణకు సహకరించలేదు. ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు వ్యవహరించాననే చెప్పుకొచ్చారు. కొన్ని ప్రశ్నలకే సమాధానమిచ్చి, మరికొన్నింటిని దాటవేశారు. ఇంకొన్నింటికి నర్మగర్భంగా జవాబిచ్చారు. నిన్న సాయంత్రం 5 గంటలకు ఆయన మూడు రోజుల కస్టడీ ముగియడంతో జ్యుడిషియల్ రిమాండ్ కోసం విజయవాడ జైల్లో అప్పగించేశారు. ఈ మూడు రోజుల విచారణలో వెల్లడించిన అంశాలు వాటి ఆధారంగా రూపొందించిన వాంగ్మూల పత్రా లపై ఆయన సంతకాలు తీసుకున్నారు. జేపీ వీఎల్, జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా, వాటి ప్రతి నిధులు, మరికొందరు వ్యక్తులతో కలిసి వెంకటరెడ్డి నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని గుర్తించిన ఎసిబి, దీన్నితెరవెనక నడిపించిన ప్రధాన వ్యక్తులెవరో గుట్టు తేల్చే పనిలో ఉంది. వెంకటరెడ్డి నేరుగా ఎవరి పేర్లూ చెప్పనప్పటికీ ఎసిబి అధికారులు తమ వద్దనున్న అధారాలతో కొందరు ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు ప్రస్తావిస్తూ వారి ప్రమేయంపై ప్రశ్నలడిగారు. కొన్నింటికి అవునని మరికొన్నింటికి కాదని ఆయన సమాధానమి చ్చారు. దీన్నిబట్టి గత ప్రభుత్వంలో కీలక స్థానా ల్లోని వ్యక్తుల ప్రమేయం ఈ కుంభకోణంలో ఎక్కడ, ఎలా ఉందో ఎసిబి అధికారులు ఓ నిర్ధారణకు వచ్చారు.

# విద్యను వ్యాపారం చేయొద్దు

>> త్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రుల స్థానంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని అన్నారు. ఉత్తరా ంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ విద్యారంగంలో అసంబద్ధమైన విదానాలను మార్పుచేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలమైన విద్యావిధానాలను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం కొనసాగుతున్నందున వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి మార్పులుచేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులునాయుడు, కేంద్ర ప్రభుత్వ ఉదో ్యగ సంఘాల నాయకుడు వి.నాగేశ్వరరావు,ప్రొఫెసర్ హరగోపాల్,ఆడారి కిషోర్‌కుమార్, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.చిరం జీవి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఎ.సదా శివరావు, ఎఐఎఫ్ఇఎ జాతీయ ఉపాధ్యక్షుడు వై.సత్యం, ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వ రరావు, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి నాయుడు, జిల్లా నాయకులు బలరామ్‌నాయుడు, ఎన్.వి. పైడిరాజు, శ్రీదేవి, ఆర్,కృష్ణ తదితరులు పాల్గొ న్నారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది ప్రతిని ధులు, ప్రముఖులు హాజరయ్యారు. వేడుకల ప్రారంభ కార్యక్రమంలో చీపురుపల్లి, రాజాం జవ హర్ బాలభవన్ చిన్నా రులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు అందర్ని ఆకట్టుకున్నాయి.

# పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం

>> సహకారంతో మరింతగా కొనసాగించేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. క్యూలైన్‌ల వ్యవస్థను చక్కదిద్ది భక్తులకు వీలైనంత వరకు త్వరగా సంతృప్తికర స్వామివారి దర్శనం కల్పించాలని, విఐపిల రాకసమయంలో హడావుడి ఉండకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సామాన్యభక్తులకు మెరుగైన సేవలందించాలని, వారి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని పనులు చేయాలనేది సిఎం అన్నారు. అంతేగాక గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ధార్మికసంస్థ టిటిడిలోనూ రివర్స్ టెండరింగ్ విధానంతో వెంకన్న ఖజానాను లూటీచేశారనే ఆరోపణల నేపథ్యంలో సిఎం పర్యటన అనంతరం టిటిడి ఇఒ శ్యామలరావు 1/10/24 ఆర్‌ఒసి నంబర్ టిటిడి-222021 (31)27/2020-సిఇ (డిబి)-టిటిడి ఉత్తర్వులు విడుదల చేస్తూ రివర్స్ టెండరింగ్ విధానాన్ని టిటిడిలో రద్దుచేయడం ప్రక్షాళనలో ఒకభాగంగా మారిందని టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటు న్నారు. ఇప్పుడు రివర్స్ టెండరింగ్ రద్దుతో శ్రీవారి సొమ్మును సంరక్షించగలిగారని శ్రీవారి భక్తులు కూడా సానుకూలవ్యాఖ్యలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం అమలుచేయా లని రాష్ట్రమంత్రి ఆనంకు సిఎం చంద్రబాబు సూచించడం మరింతగా ప్రక్షాళనలో ఒకభాగమేనని ఆసక్తికర చర్చగా మారింది. తిరుమల పర్యావరణ పరిరక్షణ,ప్రశాంతత నెలకొల్పేందుకు టిటిడి అధికారులు అడుగులేస్తున్నారు.ఇక దేశవిదేశాల నుండి ప్రముఖులు ఎవరైనా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తే దేవుని సేవకంటే విఐపిల సేవలో వారితో కలసి ఫోటోలు దిగడం, వారిని గెస్ట్‌హౌస్‌ల నుండి ఆలయానికి తీసుకురావడం, తిరిగి సాగనంపడం వంటి ఆర్భాటాలకు, హడావుడికి కాకుండా కేవలం స్వామి వారి ఆశీస్సులందుకునే వరకే పరిమితం కావాలని ఆదేశించారు. వారితో కలసి అధికారులు ఫోటోలు దిగడం, వారికి మరింతగా ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా తమ ఉనికి చాటుకునేలా చూడటం వంటి ఆర్భాటాలకు దూరం కావాల్సిందే. భక్తులపట్ల గౌరవం చూపాలని, దురుసుగా ప్రవర్తించకూడదని సిఎం బాబు స్పష్టమైన సంకేతా లిచ్చారు.

ఇప్పుడు తిరుమలతిరుపతిదేవస్థానంలో ప్రక్షాళన మరింతగా చేపట్టడంలో భాగంగా మరీ రానున్న రోజుల్లో ప్రముఖుల పర్యటనలో టిటిడి అధికారులు ఎలా వ్యవహరిస్తారనేది చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమలలో భక్తులను పలకరించి గ్యాలరీల్లో, క్యూలైన్లలో అందుతున్న సౌకర్యాలపై స్వయంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పలకరించి అభి ప్రాయం తీసుకోవడం మరో విశేషం. బ్రహ్మోత్స వాల వేళ గ్యాలరీల్లో భక్తులకు ఇంకామెరుగైన సదుపాయాలు కల్పించాలా, తాగునీరు. అన్నప్రసా దాలు, కాఫీ,పాలు,మజ్జిగ అందుతున్న వివరాలను తెలుసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి ఉ.9.48,
అనూరాధ, రా.2.24,
వర్జ్యం తె.4.33-6.18
దు.ము.12.28-1.16, 2) మ.2.51-3.39,
శుభసమయం : ఉ.9.00-9.40,
సా.5.15-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**వృషభం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్లు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**కన్య :** భూవివాదాలు తీరి లబ్ది పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**వృశ్చికం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 601496
2nd Prize Rs.7000/- 83663
3rd Prize Rs.3500/-
05081 39997 53262 55649 65775
67680 68895 74464 86939 90371
4th Prize Rs.200/-
2832 3836 4209 4688 5593
7090 7790 8174 9185 9577
5th Prize Rs.100/-
2494 2595 3061 4647 4859
5088 6177 6848 6902 7977
6th Prize Rs.50/-
0105 1881 3230 5295 6694 8596
0149 1962 3555 5491 7050 8623
0290 2042 3639 5627 7266 8691
0322 2044 3643 5898 7299 8791
0329 2074 4044 5913 7481 8804
0348 2234 4213 5953 7667 9025
0667 2350 4556 5984 7674 9026
0690 2420 4662 6002 7733 9075
0766 2468 4676 6029 7766 9114
1075 2591 4934 6095 7985 9300
1095 2617 4950 6189 8207 9348
1217 2815 5098 6199 8219 9452
1257 2828 5101 6255 8293 9458
1259 2892 5125 6269 8358 9552
1490 2898 5183 6363 8362 9773
1774 3102 5256 6571 8542
1788 3123 5280 6617 8569

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 237129
2nd Prize Rs.7000/- 51981
3rd Prize Rs.3500/-
08889 21220 27384 39431 46987
57630 61230 74795 78735 99315
4th Prize Rs.200/-
0248 1242 3615 4237 4818
5022 5299 8404 9505 9545
5th Prize Rs.100/-
0073 1121 2934 3684 6479
8356 8972 9047 9301 9470
6th Prize Rs.50/-
0095 2302 3587 5448 7230 8327
0166 2410 3640 5813 7358 8503
0518 2689 3934 5934 7396 8511
0554 2729 3957 5995 7467 8612
0776 2815 4045 6020 7616 8622
0827 2826 4124 6180 7636 8645
0849 2897 4247 6224 7708 8864
0959 2945 4325 6253 7790 9026
1093 2994 4356 6261 7804 9225
1250 3162 4437 6301 7844 9348
1262 3169 4725 6407 7861 9408
1271 3249 4758 6593 7902 9532
1280 3299 4801 6696 7971 9547
1348 3327 4850 6790 8061 9756
1901 3425 4995 6946 8063 9963
2005 3488 5065 7093 8284
2270 3530 5066 7142 8302

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 141492
2nd Prize Rs.7000/- 27927
3rd Prize Rs.3500/-
03147 03319 03364 11044 28128
32020 39600 80059 81145 92626
4th Prize Rs.200/-
0241 0952 1791 2279 2573
3009 4296 5146 5297 9635
5th Prize Rs.100/-
0989 1080 1824 3999 4075
4317 4806 5407 6245 7859
6th Prize Rs.50/-
0044 1268 2997 5586 6876 8615
0070 1711 3334 5841 6880 8652
0144 1716 3347 5860 6999 8677
0252 1757 3565 5864 7055 8845
0314 1760 3705 5922 7071 8859
0352 1815 3715 5930 7240 8866
0539 1843 3856 6073 7250 9028
0651 1858 4065 6115 7260 9049
0661 1997 4091 6221 7316 9356
0839 2089 4188 6250 7513 9534
0856 2173 4438 6268 7886 9636
0965 2505 4733 6321 7893 9819
1038 2518 5229 6410 7905 9841
1165 2810 5243 6433 8140 9874
1167 2858 5325 6741 8153 9955
1178 2892 5327 6782 8320
1202 2905 5448 6840 8329

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 643152
2nd Prize Rs.7000/- 56308
3rd Prize Rs.3500/-
24100 29851 35087 45333 52516
60869 62899 73573 81676 91651
4th Prize Rs.200/-
0435 0700 1211 4253 6769
7149 7431 7800 8439 8574
5th Prize Rs.100/-
0498 2029 4602 5274 6193
8699 8850 9038 9129 9936
6th Prize Rs.50/-
0140 1739 3460 5331 6792 8635
0267 1740 3741 5429 7153 8704
0360 2010 3753 5517 7279 8831
0440 2078 3763 5565 7310 8853
0501 2082 3918 5614 7423 8921
0521 2337 4031 5652 7649 8928
0647 2526 4126 5979 7669 9036
0677 2639 4140 6001 7817 9044
0744 2644 4153 6126 7909 9069
0987 2714 4242 6134 8237 9137
1017 2731 4290 6150 8261 9149
1029 2903 4425 6174 8302 9525
1194 2909 4572 6180 8389 9574
1234 2977 4637 6301 8495 9894
1287 3020 4831 6309 8543 9991
1563 3165 4948 6408 8573
1585 3292 5238 6550 8603

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 562848
2nd Prize Rs.7000/- 90862
3rd Prize Rs.3500/-
02567 16650 45846 58002 59891
65016 69728 82498 91692 98160
4th Prize Rs.200/-
0162 0898 1449 2695 2939
3152 3607 4279 4456 9218
5th Prize Rs.100/-
0733 0758 0962 1824 4377
4846 5763 6838 8127 8520
6th Prize Rs.50/-
0137 2194 3781 5312 6744 8372
0149 2288 3788 5364 6763 8606
0272 2305 3789 5578 6876 8675
0412 2345 3912 5696 6980 8814
0636 2412 4235 5824 7016 8877
0660 2459 4237 5902 7051 9015
0811 2515 4308 5949 7307 9046
0941 2553 4517 6219 7351 9096
1029 2583 4560 6301 7429 9241
1054 2736 4773 6467 7506 9388
1130 2796 4859 6533 7726 9416
1201 2906 4872 6551 7805 9426
1627 2926 4946 6595 7904 9596
1715 3104 5041 6613 7983 9957
1848 3223 5196 6646 8035 9990
1877 3641 5219 6692 8254
2119 3772 5243 6697 8292

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 238509
2nd Prize Rs.7000/- 87357
3rd Prize Rs.3500/-
01328 04018 19214 28917 34925
41935 52233 53507 62612 79370
4th Prize Rs.200/-
1828 1858 2121 3703 5927
7163 8153 9437 9536 9821
5th Prize Rs.100/-
0461 0909 1214 1251 1359
4385 6486 6947 7358 7681
6th Prize Rs.50/-
0093 1797 3653 5113 6543 8491
0480 1860 3853 5281 6727 8515
0617 1947 3915 5298 6738 8625
0705 1957 3942 5383 6827 8654
0721 2643 4113 5403 6832 8883
0758 2724 4188 5831 6865 9037
1008 2948 4224 5913 7177 9076
1044 2994 4278 5918 7235 9208
1342 3047 4475 5960 7452 9248
1451 3109 4503 5999 7809 9298
1467 3186 4572 6114 7892 9328
1575 3272 4670 6117 8003 9490
1632 3291 4684 6149 8034 9524
1695 3344 4859 6238 8042 9798
1742 3380 4969 6282 8117 9820
1747 3450 4998 6464 8315
1785 3476 5014 6514 8419

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 426239
2nd Prize Rs.7000/- 48979
3rd Prize Rs.3500/-
06533 35137 45869 46587 50427
64409 78815 85413 88394 92005
4th Prize Rs.200/-
1272 2224 3536 3603 7485
7560 8992 9304 9595 9929
5th Prize Rs.100/-
1996 2878 3623 3678 3962
5656 6096 7505 8872 9035
6th Prize Rs.50/-
0015 1872 3110 4923 6581 8138
0147 1904 3327 4926 6601 8266
0321 1967 3422 5099 6673 8334
0344 2124 3445 5143 6856 8491
0538 2150 3462 5149 6874 8748
0564 2306 3467 5158 6957 8857
0873 2310 3720 5294 7181 8888
0876 2427 3861 5502 7194 9110
1192 2485 3894 5583 7416 9144
1217 2556 4044 5715 7576 9401
1309 2639 4315 5806 7635 9416
1333 2643 4440 5844 7708 9435
1467 2765 4453 5879 7810 9598
1667 2775 4504 5962 7912 9784
1699 3017 4796 5970 8001 9905
1779 3086 4831 6255 8120
1858 3108 4851 6276 8124

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 144499
2nd Prize Rs.7000/- 37697
3rd Prize Rs.3500/-
16042 31143 34228 41471 59108
76981 90113 93669 95503 99673
4th Prize Rs.200/-
1243 2431 3569 4289 5227
5408 8363 8466 8623 8850
5th Prize Rs.100/-
0929 1578 2245 5159 6069
7984 8176 9375 9473 9731
6th Prize Rs.50/-
0107 1432 3058 4820 6479 7860
0279 1836 3091 4966 6544 8004
0341 1848 3162 5162 6597 8197
0407 2048 3291 5385 6613 8217
0410 2179 3316 5576 6688 8306
0452 2292 3357 5604 6743 8547
0547 2364 3461 5641 6895 8642
0557 2480 3523 5927 7123 8661
0608 2490 3760 6032 7137 8942
0613 2543 3834 6053 7203 9001
0801 2795 4270 6161 7228 9006
0892 2801 4300 6175 7238 9238
0985 2816 4302 6202 7287 9463
1271 2827 4342 6226 7550 9603
1330 2846 4353 6380 7591 9624
1347 3002 4392 6444 7601
1412 3033 4582 6451 7754

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 138806
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
00579 06174 10664 13438 29182
44758 47859 61004 66963 87209
4th Prize Rs.200/-
2424 3168 4337 5406 5722
7773 7868 7904 9100 9782
5th Prize Rs.100/-
0088 0481 1737 2325 2868
4725 5568 7093 9362 9700
6th Prize Rs.50/-
0200 1726 3470 5296 7058 8787
0228 1873 3492 5420 7096 8869
0232 1913 3574 5465 7155 8930
0267 1958 3673 5627 7159 9117
0268 2075 3869 5777 7239 9234
0334 2093 3987 5855 7385 9236
0535 2100 4030 6082 7442 9307
0794 2250 4121 6206 7593 9438
0822 2273 4208 6414 7894 9446
0824 2342 4230 6510 8107 9602
0864 2419 4355 6578 8132 9621
0870 2600 4470 6656 8248 9798
0920 3102 4793 6765 8305 9965
1249 3277 4892 6770 8413 9969
1444 3344 4917 6862 8507 9976
1474 3404 5004 6887 8594
1661 3456 5069 6993 8643

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 543875
2nd Prize Rs.7000/- 34554
3rd Prize Rs.3500/-
01614 18336 19341 25749 49082
54120 73375 79243 83522 98599
4th Prize Rs.200/-
0238 0597 0665 0716 0738
1079 3710 6174 6533 6671
5th Prize Rs.100/-
2071 3309 4812 6039 6539
6622 7570 8451 8493 8504
6th Prize Rs.50/-
0009 1664 2958 5452 6607 8339
0219 1726 3016 5480 6768 8361
0279 1778 3379 5507 6790 8475
0396 1868 3469 5627 6796 8673
0454 1930 3482 5639 7136 8758
0735 1962 3569 5658 7175 8794
0759 1992 3571 5700 7195 8835
0919 2055 3636 5721 7408 8968
0987 2060 4261 5886 7450 8971
1277 2403 4375 5905 7468 9163
1318 2485 4511 5911 7628 9295
1319 2574 5038 5951 7677 9308
1450 2729 5216 6117 7686 9388
1469 2756 5247 6242 7710 9615
1530 2811 5283 6426 7908 9789
1619 2862 5326 6457 8026
1622 2934 5361 6565 8164

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 948516
2nd Prize Rs.7000/- 37734
3rd Prize Rs.3500/-
15825 26762 48195 48878 59629
61538 72204 83363 83616 94670
4th Prize Rs.200/-
1131 1863 3781 4225 7346
7496 8111 8333 8574 9667
5th Prize Rs.100/-
0094 0155 0269 0289 2764
4975 7344 8090 9357 9421
6th Prize Rs.50/-
0052 2298 5297 6412 7610 8860
0390 2634 5371 6464 7618 8968
0496 2923 5517 6665 7649 9196
0696 2996 5591 6828 7678 9628
1010 3035 5651 6969 7704 9636
1062 3079 5715 7015 7709 9637
1138 3156 5719 7071 8037 9639
1324 3210 5761 7081 8084 9714
1446 3881 5768 7221 8149 9767
1492 4277 5840 7244 8181 9774
1528 4414 5848 7296 8307 9844
1658 4531 5952 7377 8376 9896
1698 4648 5954 7437 8566 9905
1926 4759 5990 7460 8699 9953
2023 4820 6086 7536 8731 9982
2035 4840 6172 7592 8772
2111 5124 6217 7600 8777

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 193319
2nd Prize Rs.7000/- 69228
3rd Prize Rs.3500/-
14664 25390 25824 36747 47280
47913 58424 69987 71831 82619
4th Prize Rs.200/-
0583 1080 1269 2159 3138
4164 4385 5899 7599 8073
5th Prize Rs.100/-
0502 0924 1252 2961 3254
3396 5920 5999 8260 8908
6th Prize Rs.50/-
0070 2134 3500 4719 6248 7835
0163 2168 3524 4810 6357 7983
0202 2211 3575 4820 6362 8016
0264 2249 3587 4895 6400 8063
0688 2377 3767 4927 6403 8229
0876 2404 3813 4966 6602 8295
0951 2543 3881 5109 6687 8419
1127 2594 4018 5220 6757 8523
1179 2613 4102 5273 6932 9002
1542 2862 4108 5299 6948 9213
1606 2885 4206 5515 6967 9255
1845 2910 4276 5967 7169 9312
1896 2998 4320 5992 7381 9506
1926 3085 4447 6075 7392 9567
1957 3183 4509 6127 7404 9714
1958 3208 4531 6137 7651
1960 3331 4544 6213 7818

# అమరావతిలో డ్రోన్ సమ్మిట్..లోగో విడుదల



అమరావతి డ్రోన్ సమ్మిట్ ప్రచార పత్రం ఆవిష్కరణ దృశ్యం

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను ఈ నెల 22,23 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ రెండు రోజులపాటు జరిగే సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు సహా కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్లున్మాంగ్ పుల్నమ్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లోగో, వెబ్‌సైట్‌ను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్, ఏపీ డ్రోన్‌స కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ విజయవాడలో విడుదల చేశారు. ఈ సందర్భ:గా సురేశ్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత వినియోగం దానివల్ల ఎదురయ్యే సవాళ్లు వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఏ విభాగాల్లో డ్రోన్లు వాడి మెరుగైన సేవలు పొందవచ్చనే విషయాలపై అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నామని వీటి రూపకల్పనపై చర్చిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని డ్రోన్ తయారీ సంస్థలు, డ్రోన్ తయారీ నిపుణులు సమ్మిట్‌లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. సమ్మిట్‌కు వచ్చేవారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ వెబ్‌సైట్‌లో ఈ నెల 15 వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. విజయవాడలో హ్యాకథాన్‌ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 22 న దేశంలో ఎక్కడా జరగని విధంగా 5వేల డ్రోన్లతో విజయవాడ బరం పార్కులో డ్రోన్ షో నిర్వహిస్తామని తెలిపారు. భారీ డ్రోన్ షోను ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చన్నారు.

అత్యాధునిక సేవలందించే డ్రోన్లు తయారు చేసిన వారికి ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పారు. ఎంపికైన డ్రోన్‌కు ప్రథమ బహుమతి రూ.3 లక్షలు ,ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.లక్ష అందిస్తామన్నారు. డ్రోన్ క్యాపిటల్‌గా ఏపీ మారాలన్నది సీఎం చంద్ర బాబు సంకల్పమని దీన్ని నెరవేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్ సమ్మిట్‌లో ప్రజలు, విద్యార్థులు, నిపుణులు, తయారీ దారులు ఎవరైనా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చన్నారు.



కొనకళ్ళ నారాయణను అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర,నటుడు సుమన్

## ఆర్టీసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ళ

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసి చైర్మన్‌గా కొకళ్ళ నారాయణరావు భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర,అనగాని సత్యప్రసాద్ పలువురు టిడిపి నేతలు కొనకళ్ళను సత్కరించి అభినందనలు తెలిపారు. కొనకళ్ళ నారాయణ గతంలో రెండు సార్లు మచిలీపట్నం ఎంపీగా పనిచేశారు. టిడిపి,జనసేన,భాజాపా కూటమి పొత్తులో మచిలీపట్నం ఎంపీ సీటు జనసేనకు కేటాయించడంతో నారాయణకు టికెట్ దక్క లేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే టీడీపీ అధినేత,సీఎం చంద్రబాబు ఆయనకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సముచిత ప్రాధాన్యతను ఇస్తామని ప్రకటించారు.అన్నట్లుగా అధిష్టానం ఆయనకు ఆర్టీసీ చైర్మన్ బాధ్యతలను అప్పగించింది.బాధ్యతల స్వీకరణ సందర్భంగా కొనకళ్ళ మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీకి పూర్వ వైభవం తెస్తామన్నారు.తనపై అత్యంత నమ్మకంతో ఆర్టీసీచైర్మన్ బాధ్యతలను అప్పగించిన ముఖ్మమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామన్నారు. ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కొత్త బస్సులు కొనుగోలు చేసామన్నారు.ఇక కొనకొళ్ళ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద.బిసి జనార్దన్‌రెడ్డి, చలనచిత్రనటుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గరుడసేవకు కొండపైకి ద్విచక్రవాహనాలు బంద్



**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై శ్రీ వేంకటేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళ వారం (రేపు)అత్యంత ప్రధానమైన గరుడసేవ నిర్వహిస్తారు.ఈ గరుడవాహనసేవకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి. ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు చేపట్టారు. ఈ ఏడాది గరుడసేవ రేపు రాత్రి 6.30గంటలకే ప్రారంభమవుతుంది. గరుడసేవను దృష్టిలో వుంచుకుని సామాన్యభక్తులకు స్వామివారి దర ్శం కల్పించడంతోబాటు గరుడసేవ వీక్షించేలా తిరుమలకొండపై ఎల్‌ఇడి స్క్రీన్లుఏర్పాటుచేశారు. గరుడసేవరోజు తిరుమల ఘాట్‌లో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా చూడటానికి సోమవారం రాత్రి 9గంటల నుండి బుధవారం ఉదయం 6గంటల వరకు తిరుమల-తిరుపతి మధ్య ద్విచక్రవాహనాలను పూర్తిగా రద్దుచేశారు. ఎప్పటిలాగే భక్తులకు తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో భక్తులకు గరుడసేవరోజు అన్నిరకాల ఏర్పాట్లు ,అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చారు. భద్రత పరంగా పోలీసుయంత్రాంగం, టిటిడి విజిలెన్స్ అన్ని చర్యలు చేపట్టింది.

## పాస్‌ల జారీకి ప్రత్యేక సమన్వయ అధికారులు :కలెక్టర్ సృజన



**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా శరన్నవరాత్రులో ఇంద్రకీలాద్రికి వచ్చే సామాన్య భక్తులందరికీ సులువుగా అమ్మవారి దర్శనం కల్పించడం,అనధికార దర్శనాలతో భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులనుదృష్టిలో ఉంచుకొని విఐపి దర్శనాలకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవడం జరిగిందని, పాసుల జారీకి ప్రత్యేకంగా సమన్వయ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కోటా ప్రకారం 21 కేటగిరిల్లో విఐపి పాస్‌లు జారీ చేయడం జరుగుతోందన్నారు. ఒక్కో కేటగిరీకి సంబంధించి పాస్‌ల కోసం సమన్వయ అధికారలను సంప్రదించాల్సి ఉంటుం దని సూచించారు. విఐపీలు అందరికీ దర్శనం పాసులు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని, ఎలాంటి వాహనాల పాసులు జారీ చేయడం జరగదని తెలిపారు. విఐపీ దర్శనం పాస్‌లు ఉన్నవారు పున్నమి ఘాట్ వద్దకు చేరుకొని అక్కడి నుండి దేవాలయం వారు ఏర్పాటు చేసిన కార్లలో మాత్రమే కొం డపైకి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. కొండపై ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చేసిన ఈ ఏర్పాట్లు సజావుగా కొనసాగించేందుకు సహ కరించాలని కలెక్టర్ కోరారు.

## సుప్రీం తీర్పు తర్వాత కూడా లడ్డూపై రాజకీయం

### సిఎం చంద్రబాబు వ్యవహార శైలిపై మండిపడ్డ జగన్




**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీం కోర్టుతీర్పు చెప్పిన తరువాత కుడా తిరుపతి లడ్డూపై రాజకీయం చేస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా వ్యవహార శైలిని గమనిస్తే ఆయన చేసిన నేరాన్ని ఇతరులపై నెట్టే వాతావరణం స్పష్టంగా కన్పిస్తోందన్నారు.సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడ చంద్రబాబులో ఏ మార్పు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తున్నారంటూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన స్పందించారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పు ఇచ్చినా కూడ ఆ తీర్పును వక్రీకరిస్తారా?అని ప్రశ్నించారు. తప్పులను సుప్రీంకోర్టు ఎత్తి చూపుతూ మిమ్మల్ని నిలదీస్తే మాకు అక్షింతలు వేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో నెయ్యి కల్తీపై స్పష్టత లేకపోతే సీఎం చంద్రబాబు ఎవరి మీదో ఆరోపణలు చేస్తారని ప్రశ్నించిందన్నారు. రాజకీయాలు చేయవద్దని వ్యాఖ్యానించిందన్నారు.క్రమంగా ఎన్డీఏ కూటమి నిజస్వరూపం ప్రజలకు అర్దమవుతుందన్నారు.

## 98 శాతం వరద బాధితుల ఖాతాల్లో పరిహారం జమ

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితుల్లో ఇప్పటి వరకు 98 శాతం మందికి పరిహారం జమ చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. కేటాయించిన రూ.602 కోట్ల పరిహారంలో రూ.18 కోట్లు మాత్రమే మిగిలినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో వరద సాయం అందని 2 శాతం మంది ప్రజల ఖాతాల్లో సోమవారం నగదు జమచేయనున్నట్లు తెలిపింది. ఆధార్ అనుసంధానం సహా పలు కారణాలతో ఇప్పటికీ పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. ఎన్టీఆర్ జిల్లాలో 15వేలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4620 కుటుంబాలతో సహా ఇతర జిల్లాల్లో బాధిత ప్రజలకు జిల్లా అధికార యంత్రాం గం ద్వారా అకౌంట్లతో డబ్బులు జమ చేయనుంది.

## ప్రముఖుల డిక్లరేషన్‌ను టిటిడి వెల్లడిచేయాలి

### టిడిపి అధికారప్రతినిధి సుధాకర్‌రెడ్డి



**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్యమతస్థులు తిరుమలేశుని దర్శనం కోసం వచ్చినపుడు ఆ ప్రముఖుల వివరాలను టిటిడి వెల్లడించాలని టిడిపి రాష్ట్రఅధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి కోరారు. 1810వ సంవత్సరంలోనే బ్రిటీష్‌పాలకులు టిటిడిలో డిక్లరేషన్ నిబంధనలు తీసుకువచ్చారన్నారు. దేవాదాయశాఖ 30/1987అనుసరించి 1990లో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. టిటిడి నిబంధనల్లో 136వదిగా చేర్చారని అన్నారు. ఈ నిబంధన ప్రకారం అన్యమతస్థులు తిరుమలేశుని దర్శనానికి వస్తే దేవునిపై నమ్మకం, గౌరవం ఉందని ప్రమాణపత్రం సమర్పించాలన్నారు. ఇప్పుడు మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆ ప్రమాణపత్రం ఇవ్వడానికి నిరాకరించి తిరుమలకు రావడం మానుకున్నారని సుధాకర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. జగన్‌పాలనలో తిరుమలలో అవినీతి అపచారం రాజ్యమేలాయని ఆరోపించారు.

## దేవునిసేవకు వచ్చామనే భావంతో విధులు

### భక్తులను గౌరవంతో పలకరించాలి: ఐజి శ్రీకాంత్

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో తొమ్మిదిరోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవచేసే భాగ్యం భగవంతుడు కల్పించాడనే విశ్వాసంతో విధులు అశేషసంఖ్యలో పాల్గొంటారన్నారు. భక్తులకు ఇతోధిక సేవలందించాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం పోలీసుశిబిరంలో బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో




నిర్వహించాలని, భక్తులను గౌరవంతో పలకరించాలని శాంతిభద్రతల ఐజి సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు. దేవుని సేవకు వచ్చామనే ఆలోచనతోనే ఇక్కడ అంకితభావంతో సేవలందించాలన్నారు. క్యూలైన్లపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తులను సాఫీగా వాహనసేవలు వీక్షించేలా చూడాలన్నారు. ఈ ఉత్సవాల్లో ముఖ్యంగా మంగళవారం జరిగే గరుడసేవ, 12వతేదీ శనివారం జరిగే చక్రస్నాన మహోత్సవాలులో భక్తులు ఐజి శ్రీకాంత్, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుతో కలసి ఆయన సూచనలు, హెచ్చరికలు చేశారు. బందోబస్తు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సెక్టార్‌ల వారీగా పోలీసులు తమతమ విధులు టిటిడి నిబంధనలను అనుస రించాలన్నారు. గ్యాలరీల్లో భక్తులు తోపులాటకు తావులేకుండా చూడాలన్నారు. మాఢవీధుల్లో వాహనసేవల వద్దకు భక్తులు రాకుండా చూడాలన్నారు.

## తిరుమల సమాచారం



## 'సింహ'వాహనంపై శ్రీమన్నారాయణుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆనందనిలయంలో కొలువైన అనంతకోటిబ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఆదివారం ఉదయం "సింహవాహనం"పై భక్తులను కటాక్షించాడు. ఏడుకొండల్లో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు ఆదివారం ఉదయం దేవదేవుడు యోగనరసింహుడు అలంకారంలో సింహవాహనాన్ని అధిరోహించి మలయప్పస్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతుఅందుకున్న మలయప్ప స్వామివారు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం కల్పించారు. వాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యం గార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి గోవింద నామంతో పులకించారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సిం హవాహనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనమైన సింహం సమానప్రయత్నంలో వుంటామని ఈ సింహనోత్సవం ద్వారా దేవదేవుడు నిరూపించారు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంప తులు, హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ చక్రవర్తి, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## ముత్యపుపందిరిపై మూడునామాలదేవుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీనివాసుడికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి మలయప్పస్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.



### రెండోరోజూ ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం

**తిరుమల,అక్టోబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠంలో తొమ్మిదిరోజులపాటు జరిగే సాలకట్ల బ్రహోత్సవాలలోమూడవరోజు ఆదివారం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి మధ్యాహ్నం శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు కల్యాణోత్సవ మండపం ప్రాకారంలో వేడుకగా పాలు,తేనె, చందనం,పుసుపు,కొబ్బరిజలం సుగంధద్రవ్యాలతో ఆలయ అర్చకులు, జీయ్యర్‌స్వాములు వేదోక్తంగా విశేష అభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ







మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఏడుకొండలస్వామిని దర్శించుకోవడం మనసు ఆనందంగా ఉందన్నారు. ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ చక్రవర్తి, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచి జరగాలి

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మృదంగం విద్వాంసుడు పద్మశ్రీయల్లా వెంకటేశ్వరరావు, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నారావారిపల్లెకు ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు



నారావారి పల్లెలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఏర్పాటు చేసిన సుజల స్రవంతి వద్ద ఎంపి కలిశెట్టి

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 6 ప్రభాతవార్త:** రాష్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఆదివారం సందర్శించారు. చంద్రబాబు కులదైవమైన నాగాలమ్మతల్లికి ఎంపీ ప్రత్యేక పూజలు చేసి అనంతరం చంద్రబాబు మాతృమూర్తులైన ఖర్జూరనాయుడు, అమ్మన్నమ్మ ఘాట్‌ను సందర్శించి నివాళర్పించారు. అలాగే తెదేపా వ్యవస్థాపకులు నందమూరితారక రామారావు విగ్రహానికి ఎంపీ ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా నారావారి పల్లె సర్పంచ్ బొబ్బా లక్ష్మి గిరినాయుడు,ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి, ముఖ్యమంత్రి చంద్రబాబు పినతండ్రి కుమారుడు నారా సుబ్రహ్మణ్యనాయుడు, నారా నిరంజన్ నాయుడుతోపాటు పలువురుని కలిసి చంద్రబాబు జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. 1979లో తొలిసారిగా ఎమ్మెల్యే అయిన చంద్రబాబుదానంగా ఇచ్చిన 3ఎకరాల స్థలంలో నిర్మించిన ఆసుపత్రికి, కళ్యాణ మండపాలను ఎంపీ సందర్శించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాజకీయాల్లో అడుగుపెట్టక ముందే ప్రజల క్షేమం కోసం పరితపించిన మహానాయకుడు చంద్రబాబునాయుడని ఎంపీ కొనియాడారు. మనిషి మహోన్నతగా ఎదగడానికి ఆయన పెరిగిన వాతావరణం, పరిస్థితులు కారణమౌతునని అందుకు చంద్రబాబునాయుడే నిదర్శంగా చెప్పవచ్చునన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత ఉన్న నారావారి పల్లెకు చెందిన ముఖ్యమంత్రిచంద్రబాబు శ్రీవారికి భక్తుడన్నారు. ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే విలాస భవంతులు నిర్మించుకున్న నాయకులు ఉన్న ఈరోజుల్లో నాలుగు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు తన సొంత ఊరిలో ఇప్పటికీ సాదారణ ఇల్లే ఉండటం ఆయన నిజాయితీకి,నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆమె మామ పేరుతో గ్రామంలో చేపట్టిన సుజల స్రవంతి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ సందర్శించారు. తనకు చంద్రబాబునాయుడే ఆదర్శమని ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎంపీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వార్త

ఎవరూ తప్పు పట్టనంత ఉత్తమంగా చేసే వరకూ ఆగుదామని, మనిషి భావించి ఉంటే లోకంలో ఏ పని అసలు జరిగి ఉండేది కాదు.

-కార్డినల్ న్యూమాన్

# భద్రతకు ముప్పు తెస్తున్న 'పశ్చిమాసియా'

ప్రపంచదేశాల్లో ముఖ్యంగా మధ్యప్రాచ్యదేశాల్లో భౌగోళిక ఉద్రిక్తతలు పెరిగిపోతున్నాయి. బాంబుల మోత, క్షిపణుల దాడులు ఒక్కటేమిటి అన్ని కోణాల నుంచి ఒక దేశంపై మరొకదేశం దాడులకు పాల్పడుతున్నాయి. మరుభూమిని తలపించే విధంగా ఈ దాడులు మరింతగా పెచ్చుమీరిపోయాయి. ఎందుకింత రాద్ధాంతం? ఒకరికి మద్దతుగా మరొకరు. వారికి మద్దతుగా మరికొన్ని దేశాలు ఇలా ఒకరిపై ఒకరు విరుచుకుపడుతున్నారు. ప్రత్యేకించి గత ఏడాది కాలంగా పశ్చిమాసియాలో ఈఉద్రిక్తతలు మరింతగాపెరిగిపోయాయి. ఇప్పుడు గల్ఫ్‌దేశాలకు సైతం ఎగబాకాయి. పాలస్తీనా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతూ హెజ్‌బొల్లాను కోలుకోలేని విధంగా దెబ్బతీసిన సంగతి తెలిసిందే. ఇదే హమాస్, హెజ్‌బొల్లాలకు ముందు నుంచి మద్దతుగా నిలిచిన ఇరాన్ ఇక ఇజ్రాయిల్‌పై కక్ష కట్టింది. ఏకకాలంలో 200కిపైగా క్షిపణులతో విరుచుకుపడి ఇజ్రాయిల్ మూలస్థావరాల్లోకి చొచ్చుకుపోయిన సంగతి తెలిసిందే. మూడోప్రపంచ యుద్ధం తప్పదేమో అన్నట్లుగా ఈ దాడులుసాగాయి. అగ్రరాజ్యాలు పదేపదే పిలుపునిస్తున్నా ఎక్కడా ఏదేశం కూడా తగ్గడంలేదు. ఇజ్రాయిల్ అయితే దాడులు ఆపే ప్రసక్తేలేదని ప్రకటించుకుంది. ఒకరి దేశాధినేతలు మరొకరికి టార్గెట్‌గా మారారంటే ఉద్రిక్తతలు, హింస ఏస్థాయిలోకి వెళ్లిపోయిందో తెలుస్తోంది. ఈ రాద్ధాంతం మొత్తం ఇరాన్ మిలిటరీ అధిపతి ఖాసిం సులైమానీని ఇజ్రాయెల్ మద్దతుతో అమెరికా మట్టుబెట్టినప్పటినుంచి రాజుకుంది. ఇక గాజాపై ఇజ్రాయెల్ దాడులుచేసి వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించుకోవడం, గాజాస్ట్రిప్‌పై నిరంతర దాడులుచేయడం హెజ్‌బొల్లాకు సుతరామూ ఇష్టంలేకుండా పోయింది అందువల్లనే హఠాత్తుగా ఇజ్రాయిల్‌పై దాడిచేసి వందలమందిని హతమార్చింది. రక్షణ రంగంలో ఆరితేరిన ఇజ్రాయెల్ ఇక దాడులు ముమ్మరం చేసి అటు హమాస్, ఇటు హెజ్‌బొల్లా, యెమెన్‌లోని హౌతీలను మట్టుబెట్టేంతవరకూ నిద్రపోమని ప్రతిజ్ఞ చేసింది. అందుకు అనుగుణంగానే దాడులు ముమ్మరం చేస్తూ వచ్చింది. ఎప్పుడైతే హెజ్‌బొల్లా చీఫ్ ఇతర టాప్ కమాండర్లను హతమార్చిందో వారికి అండదండలిస్తూ వచ్చిన ఇరాన్ కన్నెర్రచేసింది. ఇక ఉపేక్షించే వీలులేదని హఠాత్తుగా దాడులు ప్రారంభించింది. అంతేకాకుండా ఐదేళ్లలో ఎక్కడా బయటకురాని ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమైనీ ఇక ఇజ్రాయెల్‌కు మనుగడ కష్టమేనని కాల్పులు విరమించి దారికి వస్తే సరేసరి లేదంటే దాడులు మరింతగా ముమ్మరం చేస్తామని, అమెరికా మద్దతుతో చెలరేగుతున్నా ఇజ్రాయెల్ అంతం చూస్తామంటూ ప్రకటించారు. అమెరికా మద్దతుతోనే తమ గడ్డపై దాడులకు పూనుకుంటున్నదని ఇది ఎంతమాత్రం ఉపేక్షించబోమని ప్రకటించి అదేస్థాయిలో దాడులు కొనసాగించింది. ప్రస్తుతం ఇరాన్ తాత్కాలిక విరామంలోనే ఉన్నప్పటికీ ఇజ్రాయిల్ మాత్రం తన దాడులు ఆపలేదు. లెబనాన్ దక్షిణభాగంలోకి చొరబడి మరీ దాడులుచేస్తోంది. ఇరువైపులా అపారమైన ప్రాణనష్టం జరుగుతున్నా ఎవ్వరూ దిగిరాని పరిస్థితులు అలుముకున్నాయి. అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్‌ను సైతం ఇజ్రాయిల్ తమదేశంలో పర్యటించేందుకు వీలులేదంటూ నిషేధం ప్రకటించింది హెజ్‌బొల్లా దాడులు ఖండించలేదని, తర్వాత కూడా హెజ్‌బొల్లా, ఇరాన్ తీరును ఖండించలేదంటూ ఇజ్రాయెల్ సమితి చీఫ్‌పై వేటువేసిన వైనం ప్రపంచ దేశాలను సైతం విస్మయానికి గురిచేసింది. ఈ దాడులు ప్రతిదాడులమధ్యలో ఇప్పుడు సామాన్యపౌరులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. శరణార్థులుగా వెళదామనుకుంటున్నా మధ్యలోనే దాడులు జరుగుతాయన్న భయంతో అలాగే కాలం వెళ్లదీస్తున్నారు. ప్రాణనష్టం వివరాలు ఇప్పుడు బయటకు రాకున్నా గాజాస్ట్రిప్‌లో అయితే సుమారు 40వేలమందికిపైగా మృతిచెందినట్లు మానవ హక్కుల నేతలు చెపుతున్నారు. ఇది చాలదన్నట్లుఅమెరికా హౌతీ స్థావరాలపై చేసిన దాడులు మరింత అగ్గిని రాజేసాయి. మొత్తం 15 హౌతీ స్థావరాలపై దాడులుచేసినట్లు ప్రకటించింది. యెమెన్ రాజధాని సనాతోపాటు ఇతరకీలక నగరాల్లో ఈ దాడులు చేసామని లక్ష్యాలు ఛేదించామని అమెరికా చెపుతోంది. ఈక్రమంలో హౌతీలవైపు నుంచి కూడా ఇజ్రాయెల్‌కు ముప్పు పొంచి ఉంది. ఎందుకంటే అమెరికా ముందునుంచీ ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నందున హౌతీలు, హెజ్‌బొల్లాలు, హమాస్ ఈముగ్గురినీ ఎదుర్కోవడంతోపాటు ప్రధాన దాడులకు దిగిన ఇరాన్‌తో కూడా పోరాడాల్సిన పరిస్థితివచ్చింది. ఈ ఆధిపత్య పోరులో ఈదేశాల పౌరులు భీతిల్లిపోతున్నారు. ప్రాణభయంతోబతుకుతున్నారు. అంతర్జాతీయ సంస్థలు, అగ్రరాజ్యాలు తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి. ఇరుదేశాధినేతలను సమావేశపరిచి చర్చలు జరపాలి. ఆసియా పరంగాచైనా, భారత్‌లతోపాటు అటు అమెరికా, ఇటు రష్యావంటిదేశాలు ముందుకురావాల్సిందే. రష్యా ముందు నుంచి ఇరాన్‌కు మద్దతిస్తున్న దేశంగానే కొనసాగుతోంది. అందువల్లనే ఇప్పుడు తక్షణజోక్యం అనివార్యం అవుతోంది. ఇరాన్‌లోని చమురు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ ముందుకువెళితే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలుకూడా చుక్కలనంటుకునే ప్రమాదం ఉంది. అంతేకాకుండామరింతగా విధ్వంసాలకు చోటిచ్చినట్లవుతుంది. పరిస్థితులుచేతులు దాటకముందే అగ్రరాజ్యాలు అటు ఐక్యరాజ్యసమితి, సమితిలోని భద్రతామండలి తక్షణ జోక్యం చేసుకోవాలి. చర్చలపరంగా ముందుకుపోవాలి. అవసరమైతే దౌత్యపరమైన ఆంక్షలు పెంచాలి. ఆర్థిక ఆంక్షలు, అంతర్జాతీయంగా ఈ దాడులకు కారకులైన వారిని కఠిన విధానంలో సమాధాన పరచకపోతే అంతర్జాతీయంగా మూడో ప్రపంచ యుద్ధానికి ప్రపంచదేశాలు సన్నద్ధం కావాల్సిన దారుణ పరిస్థితులు నెలకొంటాయని చెప్పకతప్పదు.

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే ఆలాపన దాని అంకురం, ఆచరణ ఫలం.



ఎమర్సన్

అవమానించేవాడు ఇసుకపై రాతలాగా వెంటనే దాన్ని విస్మరిస్తాడు. అవమానానికి గురైన వాడు ఇత్తడిపై చెక్కిన రాతలాగా ఎన్నటికీ మరిచిపోలేడు.



ఆస్కార్‌వైల్డ్

## ప్రజావాక్కు



### దర్యాప్తునకు కాల పరిమితి ఉందా?

**తిరుమల** లడ్డులోకల్తీ నెయ్యికలిసిన ఆరోపణలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చేత దర్యాప్తు చేయించాలని వైవీ సుబ్బారెడ్డిగారు సుప్రీంకోర్టుకి వెళ్లారు. ఇప్పుడు ఆయన విజ్ఞప్తిని కాదని సుప్రీంకోర్టు వేరే సిట్ బృందాన్ని నియమించింది. అంటే సుబ్బారెడ్డి అభ్యర్థనను కోర్టు తోసిపుచ్చినట్లే. అయితే ఈ దర్యాప్తుకి కాల పరిమితి లేదు? సి.బి.ఐ పర్యవేక్షణ అంటే ఎప్పటికి ముగుస్తుందో ఎవరికీ తెలియదు. రెండవది కోర్టులను రాజకీయవేదికలను చేయవద్దని న్యాయమూర్తి వ్యాఖ్యానం. అసలు ఈమధ్యకాలంలో కొంత మంది న్యాయమూర్తుల వ్యాఖ్యానాల్లోనే రాజకీయ రంగు, రుచి, వాసన చోటు చేసుకుంటున్నాయి. ఇది గొంగటో తింటూ వెంట్రుకలు ఏరుకుంటున్న చందమే.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### సుప్రీం నిర్ణయం హర్షణీయం

ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది ఆరాధించే ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారిదేవస్థానంలో ఇటీవల కాలంలో జరుగుతున్న వివిధ పరిణామాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం నిశితంగా పరిశీలిస్తోంది. స్వామివారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్న ఆరోపణలు వ్యాప్తిలోకి రావడం ద్వారా కోట్లాది మంది భక్తులమనోభావాలను ప్రభావితం చేయడంతో పాటు రాజకీయంగా పరస్పరఆరోపణలతో కేసు సుప్రీంకోర్టు చేరింది. ఈ క్రమంలో కల్తీ వివాదంపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సిబిఐ డైరెక్టర్ ప్రవీణ్‌సూద్ పర్యవేక్షణలో ఐదుగురు కేంద్ర, రాష్ట్ర అధికారులతో కూడిన స్వతంత్ర దర్యాప్తు బృందం ద్వారా పూర్తిస్థాయి విచారణ చేసి నివేదికను అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### విస్తరిస్తున్న కల్తీ ఆహారం

కొన్ని హోటల్స్‌లోని వాళ్లు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాల కోసం నాసిరకం సరుకులను వినియోగిస్తున్నారు. పసుపు, కారంలో హానికర కృత్రిమ రంగులను కలుపుతున్నారు. రోజులతరబడి ఫ్రిజ్‌ల్లో నిల్వఉంచినమాంసాహారాన్ని వినియోగదారులు అడిగిన వెంటనే వేడి చేసి వడ్డిస్తున్నారు. దాంతోప్రజలుఅనారోగ్యంపాలవుతున్నారు.

-ఎం.రాగిణిరెడ్డి, కామారెడ్డి

### జైళ్లలో కుల సంకెళ్లు సిగ్గుచేటు

దేశంలోని జైళ్లలో కులవివక్ష కొనసాగడం దౌర్భాగ్యం. ఖైదీలకు కులాల వారీగా పనుల అప్పగింత, వసతి ఏర్పాటు నేటికీ అధికారికంగా కొనసాగుతుందని తెలిసినప్పుడు నవ్వాలో, ఏడవాలోతెలియనిస్థితి. పౌరులంతా సమానమేనంటూ రాజ్యాంగం రాసుకొని దశాబ్దాలైనా ఈ విషసంస్కృతి ప్రభుత్వ ఆధ్వర్యంలోనేనడిచిపోవడం, సభ్యసమాజం దృష్టిసోకకపోవడం అనారోగ్యకరమైనవింత. నేడు సుప్రీంకోర్టు అన్నిరాష్ట్రాలకూ, కేంద్రానికి ఈ విపరీత పోకడ కొనసాగరాదని, అందుకు అవసరమైన మార్పుల్ని జైలు మాన్యువల్స్‌లో ప్రవేశపెట్టాలని తాఖీదు నివ్వడం అభినందనీయం. జైలు గోడల మధ్య జరిగే కుల వివక్ష దృష్టికి వస్తే, దాన్ని విచారణకు అర్హమైన కేసుగా పరిగణించాలని కోర్టులకు, అధికారయంత్రాంగానికి సూచించడం మంచి పరిణామం. సమాజం కులరహితంగానో, అన్ని కులాల్ని సమానంగా చూసే స్థితికి చేరడంగానో అయ్యేందుకు చాలా దూరం, కాలం పడుతుంది. అంత బలమైన వ్యవస్థను మార్చడానికి ఎన్నో మార్పులు సంస్కరణలు కావాలి.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం, విజయనగరం

### ఎంపిల చొరవ అభినందనీయం

**రాష్ట్రంలో** వివిధ రైల్వే ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయడానికి రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్‌తో జరిగిన సమావేశంలో గట్టిగా కోరడం, అందుకు ఆయన సానుకూలంగా స్పందించడం సంతోషదాయకం. అలాగే విజయవాడ నగరానికి బుడమేరు వరద తాకిడికి కూడా రైల్వే వారు చేపట్టిన అనేక నిర్మాణాలు కారణం అనిచెప్పాలి. ఇప్పుడు రాయనపాడు, గుణదల రైల్వేస్టేషన్లను అభివృద్ధిచేయటం తో సమస్య మరింత జటిలం కానుంది

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పశువుల ఆకలితీర్చే పథకం

**వీధిశునకాల** ఆకలి, దప్పికలను తీర్చే దిశగా బృహత్ బెంగళూరు మహానగర పాలికే నగరంలో పాలికె ఆహార పథకానికి శ్రీకారం చుట్టారు. పాలికె పశుసంవర్థక విభాగంలో భాగంగా పెరుగన్నం, రొట్టెముక్కలు, బిస్కెట్లు మంచినీరు అవసరమైన ప్రాంతాల్లో గ్రామసింహాలకు అందించే విధంగా పాలికె ప్రణాళికలు రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. ఆకలి బాధతో మనుషులపై దాడికి కుక్కలు ఏమాత్రం వెనుకాడడం లేదు. దీంతో ఇతరజీవాలు, పక్షులు కూడా లబ్ధిపొందుతాయి.

-ఆర్ వెంకటేష్ చరన్, బెంగళూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భూ పరిరక్షణకు 'ల్యాండ్ రికార్డు'లే ముఖ్యం

**భూముల విషయాలలో రకరకాల విధాన మార్పులతో ఏ భూమి ఎవరిదో, తమకు సర్వహక్కులు ఉన్నా ఎందుకు చెందకుండా పోతున్నదో అని గ్రామస్థులు తికమక పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితుల నుంచి ఎవరి హక్కులు వారికి కల్పించినప్పుడే, ఉన్న హక్కులను తొలగించకుండా ఉన్నప్పుడే, ఆక్రమణదారులను, అడ్డగోలుగా భూముల మీద కన్నువేసి పెద్ద వారి ప్రాపకంతో అనుభవిస్తున్న మోసకారులను నిజమైన పట్టాదారులకు, భూములను హక్కు రీత్యా సాగుచేస్తున్న వారికి సంతృప్తి కలుగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే జిల్లాస్థాయి లోని రికార్డులుగా కూడా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలు భూముల విషయంలో సక్రమ పద్ధతిలో జరుగుతాయి.**



రావులపాటి సీతారాంరావు

రెండు తెలుగు రాష్ట్రాలలో ఈ మధ్యకాలంలో భూములకు సంబంధించిన గొడవలు ప్రత్యేకంగా హక్కుదారుల గురించి, పట్టాదారుల గురించి, వారికి సంబంధించిన రికార్డుల గురించి అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లాండ్ టైట్లింగ్ యాక్ట్ వివాదాస్పదంగా మారింది. కొత్త ప్రభుత్వం ఆ యాక్ట్‌ను తొలగించడానికి సన్నద్ధమై ఉంది. తెలంగాణలో కూడా కెసిఆర్ తన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి ఇబ్బందుల్లో పడింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోనూ అంతకుమునుపురెండు రాష్ట్రాలకు సంబంధించిన భూ వివరాలు పెద్దగా వివాదాస్పదం కాలేదు. అప్పుడు భూ వివరాలకు, లెక్కలకూ, రికార్డులకు సంబంధించిన గ్రామకరణం, పట్వారి వ్యవస్థలు, బ్రిటిష్‌వారి కాలంలో కూడా ఉండటం చేత ప్రజలు పెద్దగా బయటకు వచ్చి భూ వివాదాలను అందరి దృష్టికి తేవడం జరిగిన దాఖలాలు లేవు. బహుశా మీడియా గ్రామాలలో చొచ్చుకొనిపోయి ఇలాంటి విషయాలు రవాణా సౌకర్యాలు లాంటివి లేకపోవడం వల్లనో, మరే కారణం చేతనో బహిర్గతం చేయలేదు. అదేవిధంగా వ్యవస్థలను ప్రశ్నించే సాహసం కూడా అప్పటికాలం వారు చేసి ఉండకపోవచ్చు. గ్రామ పట్వారి, కరణం, పోలీసు పటేల్, మాల్‌పటేల్ వ్యవస్థలు ముఖ్యంగా తెలంగాణా ప్రాంతాలలో ఒక ప్రత్యేకతను సంతరించుకొని రెవెన్యూ, పోలీసు శాఖలకు గ్రామాలలో చెవులూ -కండ్లుగా పనిచేసేవి. కాలక్రమేణా ఆ వ్యవస్థల్లోని లోపాలు బయటకు రావడంతో కాలగర్భంలో అవి కలిసిపోయాయి. ఎన్.టి.ఆర్ ప్రభుత్వంలో వాటి మీద వేటు వేయడం జరిగిందని బహుళ ప్రచారం జరిగినా, గ్రామాల్లో చాలా మంది ఉద్యోగాల్లంటివి కోల్పోయినా, కాలం చెల్లినా, చెల్లకపోయినా కొన్ని వ్యవస్థలు కనుమరుగుకావడం సహజం. కాలం అలాంటి మార్పులు తెస్తుంది. కొందరు తప్పుపట్టినా ప్రయోజనం లేదు. కానీ ఆ వ్యవస్థలకు బదులుగా మరో ప్రత్యామ్నాయ వ్యవస్థలు పటిష్టంగా ఏర్పాటు చేసుకోకపోవటం వల్లనే భూ విషయాలలో ఇలాంటి అవకతవకలూ, విమర్శలూ, కష్టాలూ, గ్రామసీమల్లోనే కాదు పట్టణ ప్రాంతాల్లో కూడా వెలుగుచూస్తున్నాయి. కొత్తగా రెండు రాష్ట్రాలలో ఏర్పడిన ప్రభుత్వాలు భూములకు సంబంధించిన విషయాలలో పటిష్టమైన నిర్ణయాలు తీసుకొని శాశ్వత రికార్డులు, పొరపొచ్చాలు లేకుండా ఏర్పాటు చేయాలనే దృఢసంకల్పంతో సన్నాహాలు ఈ మధ్యనే చేస్తున్నాయి. తెలంగాణలో 'ధరణి'కి సంబంధించిన అవకతవకలను తొలగించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నట్లుగా చెపుతున్నది. అందుకోసమే ఒక కమిటీని కోదండ రెడ్డి నాయకత్వంలో సునిల్‌కుమార్ (పూర్వ చీఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్) రేమండ్ పీటర్ (ఐఎయస్ రిటైర్డ్) వారిని మరికొంత మంది సభ్యులతో ఏర్పాటు చేసింది. ధరణి అన్నది తీసేసి భూమాతపేరు పెట్టమని ఆ కమిటీ సలహా ఇచ్చింది. రికార్డు ఆఫ్ రైట్స్ (పట్టాదారు పాస్‌బుక్ 2020 యాక్ట్)ను తొలగించమని కూడా రికమెండ్ చేసింది. కొత్త చట్టం కోసం ఒక ఫ్రేమ్ వర్క్‌ను తయారు చేసి రైతుల హక్కులను కాపాడే విధంగా కొన్ని మార్పులు చేసింది. ధరణికి సంబంధించిన చట్టంలో ఎన్ని అనుకూలమైన అంశాలు ఉన్నా ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే మార్పులు చేయడానికి వీలు కల్పించలేదని ఫిర్యాదుల పరిష్కారానికి ఫీజు కూడా రైతులు చెల్లించాల్సిన స్థితి ఉండటం సరియైనది కాదన్న విమర్శల నేపథ్యంలో ఈ కమిటీ ల్యాండ్ గవర్నెన్స్, లీగల్ సపోర్ట్‌సెల్ ఉండాలని ప్రతిపాదించింది. ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు స్వీకరించే విధానాన్ని (ఫీజు లేకుండా) ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. గ్రామాల్లో ఉండే యువకుల సర్వీసులను ల్యాండ్ రికార్డు, లాండ్ సమస్యలను స్వయంగా వెరిఫై చేసుకోటానికి వినియోగించుకోవచ్చు అన్న రికమండేషన్ చేసింది. గ్రామస్థాయిలో రెవెన్యూ పాలన లేకపోవడంతో కోదండరెడ్డి కమిటీ గ్రామలలోని వ్యక్తులను భూములకు సంబంధించిన విషయాలలో తీసుకోవాల్సిన చర్యల విషయంలో వినియోగించుకోవచ్చన్న సూచన కూడా చేయడం గమనార్హం. ఎన్ని చెప్పినా క్షేత్రస్థాయిలో రైతులూ, భూములున్నవారు సంతృప్తిపడే పాలన సాగిస్తేనే, ఆహారధాన్యాల ఉత్పత్తి, ఇబ్బందులులేని విధంగా సంతృప్తికరంగా జరుగుతుంది. భూముల విషయాలలో రకరకాల విధాన మార్పులతో ఏ భూమి ఎవరిదో, తమకు సర్వహక్కులు ఉన్నా ఎందుకు చెందకుండా పోతున్నదో అని గ్రామస్థులు తికమక పడుతున్నారు. ఈ అయోమయ పరిస్థితుల నుంచి ఎవరి హక్కులు వారికి కల్పించినప్పుడే, ఉన్న హక్కులను తొలగించకుండా ఉన్నప్పుడే, ఆక్రమణదారులను, అడ్డగోలుగా భూముల మీద కన్నువేసి పెద్ద వారి ప్రాపకంతో అనుభవిస్తున్న మోసకారులను నిజమైన పట్టాదారులకు, భూములను హక్కు రీత్యా సాగుచేస్తున్న వారికి సంతృప్తి కలుగుతుంది. గ్రామస్థాయిలో రికార్డులు సక్రమంగా ఉన్నప్పుడే జిల్లాస్థాయి లోని రికార్డులుగా కూడా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలు భూముల విషయంలో సక్రమ పద్ధతిలో జరుగుతాయి. భూ రిజిస్ట్రేషన్లు తప్పులు లేకుండా ఉంటాయి. పూర్వకాలంలో గ్రామంలో పర్మినెంటు రికార్డుగా తెలంగాణలో ఖాస్రాపహాణీ ఉండేది. అది గ్రామస్థులకు నమ్మదగిన రికార్డుగా ఏళ్ల తరబడి ఉన్న విషయం అప్పటి గ్రామస్థులు చెప్పటంలో అతిశయోక్తి లేనేలేదు. మోసగించటం ఆనాటి కాలం వారికి లేకపోవటం వల్ల రికార్డులలో మోసం ఉండకపోయేది.



# గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత!

మోటె చిరంజీవి

గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తు అవుతోంది. పట్టణ, మండల సరిహద్దు గ్రామాలతోపాటు గ్రామాల్లోని శివారు ప్రాంతాలు, పడావుపడిన భూముల్లో, పాడుపడ్డ బావులసమీపాల్లో చెరువు గట్టులవద్ద అడ్డాలుగామార్చుకుని గంజాయి, బోనోఫిక్స్ ఇతర మత్తు పదార్థాలను సేవిస్తున్నారు మత్తు ప్రేమికులు. వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూపులు క్రియేట్ చేసుకొని సమాచారాన్ని చేరవేసుకుంటున్నారు. చదువుకున్న, ఉద్యోగంచేస్తున్న యువకులే లక్ష్యంగా దందా చేస్తున్నారు. ముందు ఉచితంగా అలవాటు చేసి ఆ రొంపలోకి దింపుతున్నారు. గంజాయి ఆశచూపి విద్యార్థులు, యువతీ యువకులు లక్ష్యంగా వలవేస్తున్నారు. ముందుగా కళాశాలల్లో ఇద్దరు ముగ్గురు యువకులకు ఉచితంగా అలవాటుచేసి, బానిసలుగా మార్చి, మిగతా వారికి వీరితో సరఫరా చేయిస్తున్నట్లు సమాచారం. పట్టణాల్లో పోలీసుల నిఘా అధికంగా ఉండటం వల్ల పచ్చని పల్లె వైపు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు బయటకు చెప్పుకోలేక కుమిలిపోతున్న సంఘటనలు కనపడుతున్నాయి. పాఠశాల, కళాశాలల్లో ఇది ఎక్కువైంది. మత్తులో యువకులు ఓవర్‌స్పీడ్‌తో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. చిన్నతనంలోనే కుటుంబానికి శోకాన్నిమిగులుస్తున్నారు. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ, బి.టెక్, పి.జి విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్న గుట్టలను, అడ్డాగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు పోలీసులకు నిత్యం ఏదో ఒకచోట పట్టుబడుతున్నారు. ఈ విధంగా పట్టుబడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. సిగరెట్‌లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ములాగిస్తూ హుక్కా తరహాలో యువకులకు అలవాటు చేసుకున్నారు. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటుపడిపోతున్నారు. గంజాయి మత్తుకు పల్లె యువత చిత్తుఅవుతోంది. యువత లక్ష్యాన్ని మరిచి మత్తులో సులువుగా సంపాదించేందుకు మత్తు పదార్థాల వ్యక్తులుగా మారుతున్నారు. సరదాగా ప్రారంభమైన అలవాటుగా మారి అనేక నేరాలకు తెగబడుతున్నారు. ఇటీవల జరుగుతున్న చాలా నేరాలకు ఈ మధ్య ప్రధాన కారణం. దీంతోనే యువత గొడవలు, కొట్లాటలకు ఎగపడుతున్నారు. పాన్‌షాపులు, హోటళ్లు, ఐస్‌క్రీమ్ షాప్‌లు, సోడబండ్లు, ఆటో అడ్డాల వద్ద గంజాయి విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయనేది నిర్వివాదాంశం. సిగరెట్, పాన్ మసాలా, చాక్లెట్ వంటి వివిధ రూపాల్లో లభిస్తుందని యువత మత్తులో బానిసలుగా మారడమే కాకుండా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. పేదవాళ్లు, కార్మికుల సంగతి పక్కన పెడితే రిసార్టులు, ఫామ్‌హౌస్‌లు, క్లబ్బులలో కూడా గంజాయి వినియోగం సాగుతుందని వినికిడి. గంజాయి మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఎక్కువ మోతాదులో తీసుకుంటే మెదడు సరిగ్గా పని చేయడం మానేస్తుంది. అతిగా గంజాయి తీసుకున్న వారు దృష్టిని కోల్పోవడం ప్రారంభమవుతుంది. అలాగే రక్తపోటు కూడా పెరుగుతుంది. దీంతో గుండెపోటు వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్యనిపుణులు. కళ్లుఎర్రగా కనిపించడం ప్రారంభిస్తాయి. శ్వాసకోశ సమస్యలు పెరిగేప్రమాదం కూడా ఉంది. ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్‌లు ఇప్పిస్తూ మామూలుస్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. యువత పక్కదారిపడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులున్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారాలేదా, ఎవరితో తిరుగుతున్నారు. ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టిసారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లలప్రవర్తనలో ఏమాత్రంతేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. మత్తుపదార్థాల వినియోగం దేశభవిష్యత్తుకే పెను సవాల్‌విసురుతున్న నేపథ్యంలో గంజాయి స్మగ్లర్లపై, విక్రయదారులపై, వినియోగదారులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి.

# సాంకేతికతే మహిళల పట్ల శాపమవుతోందా?



డాక్టర్ నీలం సంపత్

నిన్నటికి నిన్న సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగుళూర్ నగరంలో ఓ ఫ్యాషన్ ఫ్యాక్టరీలో తనతో పాటు ఉద్యోగం చేస్తూ, తనతో సహజీవనం చేస్తున్న తోటి ఉద్యోగినిని మరొకరితో సన్నిహితంగా ఉంటుందన్న అనుమానంతో 59 ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో దాచిపెట్టిన వైనం సభ్య సమాజాన్ని భయంతో ఉలిక్కిపడేలా చేసింది. ఈ తరహా అత్యంత భయంకరమైన, అతి హేయమైన ఘటనలు గత కొన్నిసంవత్సరాలుగా మనదేశంలోని వివిధ నగరాలల్లో మళ్లీమళ్లీ జరుగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఢిల్లీ నగరంలో శ్రద్ధా వాకర్, ఆఫ్తాబ్‌ల నాలుగేళ్ల సహజీవనం వారికి నిండు నూరేళ్ల పాటు కలిసి జీవించే అవకాశాన్నివ్వకపోగా వారి బంధాన్నిశాశ్వతం చేసుకుందామని కోరినందుకే ఆమె 35 ముక్కలుగా నరకబడింది. అది మరిచిపోక ముందే ముంబాయి నగరంలో మరో ప్రియుడు తనతో సహజీవనం చేస్తున్న ప్రియురాలిని 20 ముక్కలుగా నరికి కుక్కర్‌లో ఉడికించి ముంబాయి నగరంలోని వివిధ ప్రాంతాలలో వెదజల్లాడు. తెలంగాణ రాష్ట్రంలో ఓ వివాహితయైన భక్తురాలు గుడి పూజారితో ప్రేమాయణం నడిపి పెళ్లి చేసుకుందామని ప్రతిపాదన చేసినందుకే అత్యంత కిరాతకంగా హత్య చేయబడి మ్యాన్‌హోల్‌లో సమాధి చేయబడింది. హైదరాబాద్ నగరంలోనే ముగ్గురి మధ్య జరిగిన ట్రయాంగిల్ లవ్‌స్టోరీలో తన స్నేహితుడు తన ప్రియురాలితో చనువుగా వుంటున్నాడనే అక్కసుతో తన స్నేహితుని హత్యచేసి ఆయన గుండెను వేరుచేసి దానినివాట్సాప్ ద్వారా తన ప్రియురాలికి పంపిన వైనం గుండెల్ని జలదరింప జేసింది. ఇలా ప్రేమలు, సహజీవనాలు మనుషులను మానవీయ విలువలు గల మనుషులుగా తీర్చిదిద్దకుండా వారిని మృగాలుగా మారుస్తూ మనుషులే సాటి మనుషులను జంతువుల కన్నా హీనంగా కత్తికో కండగా నరుకుతున్న వైనం తలపండిన సైకాలజిస్టులకే వెన్నులో చలి పుట్టిస్తోంది. వివిధ కారణాలతో పోలీసు స్టేషన్ల గడపదొక్కిన అత్యంత భయంకరమైన హత్యలతో పాటు పోలీసుశాఖ మిస్సింగ్ కేసులుగా నమోదు చేసిన హత్యలు మరెన్నో ఊహిస్తేనే ఒళ్లు జలదరిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో మహిళలకు లివింగ్ రిలేషన్‌షిప్ భావనతో రాజ్యాంగం ప్రసాదించిన జీవించే హక్కుకు భంగం కలిగిస్తూ వారిని శవాలుగా మారుస్తూ ముక్కలు, ముక్కలుగా నరకబడేలా చేస్తున్న వైనాన్ని చట్టాలు, ప్రభుత్వాలు సంఘటనలు జరిగిన తర్వాత పోస్ట్ మార్టమ్ రిపోర్ట్‌తో పొద్దుగడుపుతున్నాయని మహిళా హక్కుల కార్యకర్తలు, బుద్ధిజీవులనుకుంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై దేశంలో స్త్రీలను దేవతలుగా ఆరాధిస్తాం. మన దేశ వివాహ వ్యవస్థ సుదృఢమైనదే కాదు, మొత్తం ప్రపంచానికే ఆదర్శమైందంటూ తమను తాము దైవాంశ సంభూతులుగా అభివర్ణించుకుంటున్న పాలకులు దిక్కులు పిక్కటిల్లేలా ఘోషిస్తున్న వేళ వ్యక్తిగత స్వేచ్ఛ పేరుతో వేల లక్షల సంవత్సరాలుగా స్త్రీపురుషుల దాంపత్యానికి మూలంగా కొనసాగుతున్న భిన్నకులాలు, మతాలకు సంబంధించిన మనదేశ వైవాహిక సంబంధిత ఆచారాలూ, సంప్రదాయాలూ, సామాజిక కట్టుబాట్లపై చీకటి తెరలు కమ్ముకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచీకరణ ప్రభావంతో ప్రాచ్య, పాశ్చాత్య సంస్కృతుల మోజులో పడి వైవాహిక బంధంతో సంబంధం లేకుండానే వయోజనులైన స్త్రీ, పురుషులు సహజీవనం చేయొచ్చనే వెసులుబాటు వైపు యువతీయువకులు మొగ్గు చూపుతున్నారు. దీనికి కారణం ఉన్నత చదువులతో పాటు ఉద్యోగాల లభ్యత, తద్వారా సమకూరుతున్న ఆర్థిక స్వావలంబనల ఫలితంగా తల్లిదండ్రుల తోడ్పాటు లేకుండానే తమ కాళ్లపై తాము నిలబడి స్వతంత్రంగానే జీవనాన్ని గడపవచ్చనే ధీమా కూడా ఓ కారణం కావచ్చనే సామాజిక వేత్తల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.



సినిమా, క్రీడ, రాజకీయ రంగాలతో పాటు సంపన్న వర్గాలకు చెందిన సెలబ్రిటీలలో రోజు, రోజూ లివింగ్ రిలేషన్‌షిప్ కల్చర్ పెచ్చుమీరుతోంది. వైవాహికబంధంతో ఒకటైతే విడాకులు తీసుకోవడానికి కోట్లరూపాయల్లో భరణం చెల్లించాల్సి వస్తుందనే భయమో, లేదా తమ అభిరుచి మారినప్పుడు ఓ సాధారణ ఒప్పందంతో సహజీవన భాగస్వామిని సులభంగా వదిలించుకొని మరొకరితో కొత్త జీవనాన్ని కొనసాగించవచ్చనే కోరికనో కాని కారణమేదైనా వారిలో సహజీవనమే ఫ్యాషన్‌గా మారుతోంది. సెలబ్రిటీల జీవితాలకూ, మామూలు మధ్య తరగతుల వ్యక్తుల జీవితాలకూ మధ్యతేడా తెలియని అనేకమంది పెళ్లి కాని యువతీయువకులే కాకుండా సినిమాలూ, సీరియల్స్‌లో అత్యంతసాధారణంగా కనపడే సహజీవన సంఘటనల చేత ప్రేరేపించబడుతున్న వివాహితుల్లో సైతం కొంతమంది సహజీవన ఊబిలో పడి కిరాతకుల్లాంటి మానవ మృగాల చేతుల్లోబడి ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న వైనంతో ఒళ్లు గగుర్పొడుస్తోంది. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే సమాజం కూడా ఇష్టంగానో, అయిష్టంగానో కాని దాన్ని ఆదరించి అక్కున చేర్చుకుంటోంది. నాగరికత పరిణామ క్రమంలో ఇదో గొప్పసానుకూల, ప్రగతిశీలసామాజిక మార్పుగా భావిస్తూ చట్టాల సవరణ జరుగుతోంది. వాటికి అనుగుణంగా అంతర్జాతీయ ఒత్తిళ్ల పొత్తిళ్ల నేపథ్యంలో న్యాయస్థానాలు సైతం సదరు సహజీవనాలకు చట్టబద్ధతను ఆపాదించడంతో పాటు వారిసంతానానికి సైతం వారసత్వపు హక్కులను కానుకగా అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అనుసంధానంతో పని చేసే కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లూ, మొబైల్ ఫోన్ల లాంటి రకరకాల ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల ద్వారా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, షేర్‌చాట్, స్నాప్‌ఛాట్స్ లాంటి సోషల్ మీడియా వేదికలతో పాటు బుల్లితెర ద్వారా ప్రసారమౌతున్న రకరకాల రియాల్టీ షోలూ, లైవ్ షోలూ, డైరెక్ట్‌గా రిలే అవుతున్న అనేక చిత్రాలూ, వీడియోలు మనుషుల్లో స్వతంత్ర దృక్పథంతోపాటు విచ్చలవిడి లైంగిక ప్రవృత్తిని పెంపొందిస్తున్నాయనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. కుటుంబ పెద్దలు, తల్లిదండ్రుల క్రమశిక్షణకు అందనంత దూరంలో పైచదువులకోసమో, బంగారు భవిష్యత్ గురించి కలలుకంటూ నిర్వర్తిస్తున్న ఒంటరి జీవనానికి అలవాటు పడుతూ కుటుంబ గౌరవాన్ని సామాజిక కట్టుబాట్లను లెక్క జేయకుండా తమలో జనించే కోరికలను తృప్తిపరచుకోవడం కోసమే తాము జీవిస్తామనే స్వతంత్ర దృక్పథాన్ని అలవర్చుకుంటుండడం గమనార్హం. ఈ సుందర ప్రపంచ సృష్టికీ, దాని మనుగడకూ, భవిష్యత్‌కు మూలంగా కొనసాగుతున్న వైవాహిక బంధానికి ప్రత్యామ్నాయంగా ఆచరణలోకివస్తున్న సహజీవనంపై సమగ్రచర్చ జరగాల్సిందే. కుటుంబాలకు సంబంధించిన పెద్దల ప్రత్యక్ష పర్యవేక్షణ, నిరంతర నిఘాతో పాటు సామాజిక సర్వేయలెన్స్‌కు ఏ మాత్రం అవకాశమివ్వని లివింగ్ రిలేషన్‌షిప్ మహిళలను కత్తికో కండగా నరుకుతూ సామాజిక విధ్వంసానికి ఊపిరులూదుతున్న నేపథ్యంలో దానికి అనుమతులనుఇవ్వడం ఆమోదయోగ్యం కాదనే సత్యాన్ని గ్రహించాలి. మితిమీరిన మద్యం, మత్తుపదార్థాల వాడకాన్ని కూకటి వేళ్లతో పెకిలించడానికి అవసరమైన చట్టాలను తయారుచేసి, అమలు పరుస్తూ నేరస్తులను న్యాయస్థానాల ముందుంచే బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించే పోలీస్‌వ్యవస్థను సృష్టించాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల ఏర్పాటుతో సత్వరన్యాయ విచారణతో నేరస్తులను శిక్షించడం ద్వారా బాధిత కుటుంబాలకు స్వాంతన చేకూర్చాలి. ఆధునిక సాంకేతికతే వెన్నుదన్నుగా ఇంటర్నెట్ అనుసంధానంతో అశ్లీల వీడియోల వరదలను పారిస్తున్న అన్నిరకాల నెట్ వర్క్‌లను నియంత్రించడానికి ప్రభుత్వమే ఓ శాశ్వత రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటుచేయాలి. అశ్లీల వీడియోలను తయారుచేస్తూ సమాజంలో పంపిణీచేస్తున్న వ్యక్తులనూ, వ్యవస్థలనూ పాశ్చాత్య దేశాలలోలాగా కఠినా తికఠినంగా శిక్షించాలి. అన్నింటి కన్నాముందు ఉమ్మడికుటుంబ వ్యవస్థకుఊపిరులూదాలి. తల్లిదండ్రులు తమపిల్లలకు ఉగ్గుపాలతోనే మనుషులు, మనుషులను ప్రేమించే మానవీయవిలువలనురంగరించిపోయాలి.

# గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు

## 24 మంది మృతి



**జెరూసలేం, అక్టోబరు 6:** హెజ్బుల్లా అంతమే లక్ష్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు చేస్తున్నాయి. మరోవైపు ఆదివారం తెల్లవారుజామున సెంట్రల్ గాజాలో ఓ మసీదుపై ఇజ్రాయెల్ చేసిన దాడిలో 24 మంది మరణించినట్లుగా పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. మృతులంతా పురుషులేనని వెల్లడించారు. కాగా డెయిర్ అల్-బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదులో నిరాశ్రయులైన ప్రజలు ఉంటున్నారు. ఆదివారం ఉదయం మసీదుపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయడంతో 24 మందిపౌరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ దాడిపై ఇజ్రాయెల్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఉత్తర లెబనాన్‌లోని శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ అధికారి, అతడి కుటుంబ సభ్యులు మరణించారని హమాస్ శనివారం వెల్లడించింది. పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడితో మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటి వరకు గాజాలో దాదాపు 42,000 మంది మరణించారు.

యుద్ధం ప్రారంభం నుంచీ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. కానీ ఇటీవల హెజ్‌బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంతమంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) ప్రకటించింది. రానున్న ఏడు రోజుల్లో ఈ దాడి జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం వ్యూహరచన జరుగుతోందని ఐడిఎఫ్ వర్గాలు తెలిపాయి.

**ఆయుధ విక్రయాలు నిలిపివేస్తాం : ఫ్రాన్స్**

**టెల్‌అవీవ్, అక్టోబరు 6:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధంలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది నిరాశ్రయులై వలస వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను నిలిపివేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పిలుపునిచ్చారు. అయితే ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఖండించారు. ఫ్రాన్స్ అధినేత తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. 'రాజకీయ పరిష్కారమే కీలకమని నేను భావిస్తున్నాను. ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను ఆపేస్తున్నాం. కాల్పుల విరమణ పిలుపును పట్టించుకోవడం లేదు. ఇది ఇజ్రాయెల్ పొరపాటు.. దాని భద్రతపై కూడా ప్రభావం చూపుతుందనుకుంటున్నా. యుద్ధం విద్వేషాలకు దారి తీసింది. లెబనాన్ మరో గాజాలా మారకూడదు' అని మెక్రాన్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా లెబనాన్‌లోని సరిహద్దుల్లో దళాలను పంపాలన్న నెతన్యాహు నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు.



ఈ పరిణామాలపై నెతన్యాహు మండిపడ్డారు. 'ఇరాన్ నేతృత్వంలోని అరాచక శక్తులతో ఇజ్రాయెల్ పోరాడుతున్నందున ప్రపంచం ఇజ్రాయెల్ వైపు నిలవాలి. కానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ సహా ఇతర పాశ్చాత్య నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు. ఇరాన్ హెజ్‌బొల్లా, హమాస్, హూతీపై ఆయుధ నిషేధం విధిస్తుందా? అక్టోంబరు 7 నాటి దాడుల్లో వేలమంది ఇజ్రాయెలీలు మరణించారు. అక్టోబరు 7నాటి దాడి కంటే పెద్ద మారణకాండను ఉత్తర సరిహద్దుల్లో హెజ్‌బొల్లా ప్లాన్ చేసింది. ఈ పాశ్చాత్య దేశాలు మద్దతుగా నిలిచినా.. లేకున్నా ఇజ్రాయెల్ ఈ యుద్ధం గెలిచే వరకు పోరాడుతుంది' అని నెతన్యాహు ఓ విడియోలో పేర్కొన్నారు.

**ఏడు యుద్ధరంగాల్లో పోరాటం**

తమ దేశం ప్రస్తుతం ఏడు యుద్ధరంగాల్లో పోరాడుతోందని నెతన్యాహు తెలిపారు. 'ఇజ్రాయెల్ ప్రస్తుతం ఏడు చోట్ల శత్రువులకు వ్యతిరేకంగా పోరాడు తోంది. గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, యెమన్‌లోని హూతీలు, వెస్ట్ బ్యాంకులోని ఉగ్రమూకలు, ఇరాక్, సిరియాలోని మిలీషియాలు, ఇరాన్ నుంచి తనను తాను రక్షించుకుంటోంది' అని చెప్పారు.

# భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. రాజధాని నగరం భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో రూ.1800 కోటకుపైగా విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఈ విషయాన్ని గుజరాత్ హోం శాఖ సహాయక మంత్రి హర్షసంఘవి వెల్లడించారు. భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారుచేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీనితో గుజరాత్ ఎటిఎస్ ఢిల్లీకిచెందిన ఎన్‌సిబి సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎండిఎం డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. వీటివిలువ సుమారు రూ.1800 కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఫ్యాక్టరీలో మరింత ముడి సరుకును స్వాధీనంచేసుకున్నారు. దీంతోపాటు ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు సహాయక మంత్రి హర్షసంఘవి ఎక్స్‌వేదికగా తెలిపారు.





ఎటిఎస్, ఎన్సీబి సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆరోగ్యకర సమాజం కోసం అధికారులు ఎంతోశ్రమిస్తున్నారు. భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తామని అన్నారు. ఈభారీ రాకెట్ బగ్రోడా ఇండస్ట్రియల్ ఏరియాలో నడుస్తోంది. మెఫెడ్రోన్ డ్రగ్స్‌ను భారీ మొత్తంలో గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు. 2500 చదరపు అడుగుల ఫ్యాక్టరీ షెడ్‌లో నడుస్తోంది. నంబరు ప్లేట్లు లేకుండా గుజరాత్ ఎటిఎస్ అధికారులు ఆప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఎన్సీబీ కూడా వీరికి సహకరించింది. ఇద్దరు వ్యక్తులు కీలకఅనుమానితులను అరెస్టుచేసారు. సన్యాల్‌ప్రకాష్ బానే అంతకు ముందు 2017లో కూడా అరెస్టు అయ్యాడు. ముంబయిలోని అంబోలిలో అరెస్టు అయిన అతడు ఐదేళ్లపాటు జైలులో ఉన్నతర్వాత అమిత్‌చతుర్వేదిఆధ్వర్యంలో ఒక టీమ్‌ను ఏర్పాటుచేసి అక్రమ డ్రగ్ ఉత్పత్తి కేంద్రం నడిపిస్తున్నాడు. ఆరేడునెలల క్రితమే వీరిద్దరూ బగ్రోడాలో ఒకపారిశ్రామిక షెడ్డును లీజుకు తీసుకున్నారు. ముడిసురుకులు, యంత్రసామగ్రి అన్నింటినీ సమకూర్చుకున్న తర్వాత ఉత్పత్తిని ముమ్మరం చేసారు. రోజుకు 25కిలోల ఎండిని ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తోంది. ఆతర్వాత రానురాను ఇల్లీగల్‌డ్రగ్స్‌కు ఈ ఫ్యాక్టరీని హబ్‌గా మార్చేసారు.

స్వాధీనం చేసుకున్నయంత్రాల్లో గ్రైండర్లు, మోటార్లు, గ్లాస్‌ఫాస్క్‌లు, హీటర్లు ఇతర సామగ్రిని మొత్తం సీల్‌చేసారు. ఇతర ప్రాంతాలకు సరఫరాచేసే సామర్థ్యంతో ఈ ఫ్యాక్టరీని నడుపుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని ఎంతకాలంనుంచి ఈ డ్రగ్ ఉత్పత్తిలో కొనసాగుతున్నారన్న అంశంపై ఇపుడు ఆరా తీస్తున్నారు. వారి ఆర్థిక లావాదేవీలపైనా నజర్ పెట్టారు.



## ఐదురోజుల పర్యటనకు భారత్‌కు చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్నారు. సతీమణి షాజిదా మొహ్మద్‌తో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమంత్రి నరేంద్రమోడీతోపాటు ఇతర సీనియర్ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ద్వైపాక్షిక చర్చల కోసం ఆయన భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## జార్ఖండ్ మాజీ సిఎం చంపయ్ సోరెన్‌కు అస్వస్థత

**రాంచీ, అక్టోబరు 6:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. సోరెన్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆస్పత్రి జిఎం డాక్టర్ సుధీర్‌రాయ్ తెలిపారు. కాగా, ఆస్పత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు నేరుగా వెళ్లలేనని, విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో చంపాయ్ సోరెన్ పేర్కొన్నారు. జెఎంఎం చీఫ్, అప్పటి సిఎం హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడంతో ఫిబ్రవరి 2న ఆయన జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో చంపాయ్‌తో సిఎం పదవికి రాజీనామా చేయించారు. ఈ పరిణామాలతో అసంతృప్తి చెందిన చంపాయ్ సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బిజెపిలో చేరారు. 67 యేళ్ల గిరిజన నేత అయిన చంపాయ్ సోరెన్‌కు 'జార్ఖండ్ టైగర్'గా పేరుంది. 1990లో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు.





## డబులింజన్ సర్కార్లలో అన్నీ వైఫల్యాలే

**జనతాకీ అదాలత్‌లో అరవింద్‌కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితవిద్యుత్ హామీని అమలుచేస్తే తాను బిజెపి తరపున ప్రచారంచేస్తానని, ప్రధాని నరేంద్రమోడీ అందుకు సిద్ధమేనా అని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఆదివారం ఢిల్లీలోజ రిగిన జనతాకీ అదాలత్‌పేరిట ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్లు అంతటా విఫలం అయ్యాయని, హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఆపార్టీకి ఓటమి ఖాయమని అన్నారు. ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్‌పోల్స్ బిజెపి ఎన్డీయే ఓటమి ఖాయం అనితేల్చేసాయన్నారు. డబులింజిన్ ప్రభుత్వాలు అంటే ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగమేనంటూ మండిపడ్డారు.

బిజెపి ప్రజా వ్యతిరేకం అని తేల్చేసిన కేజ్రీవాల్ బస్ మార్షల్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు ఢిల్లీలో హోంగార్డుల వేతనాలను నిలిపివేసిం దన్నారు. దేశరాజధానిలో ప్రజాస్వామ్యంలేదని అక్కడ ఎల్జీ రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు.

## లడక్‌భవన్‌లో సోనమ్ వాంగ్‌ఛుక్ నిరసనదీక్ష

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** పర్యావరణ వేత్తసోనమ్ వాంగ్‌చుక్ తన అనుచరులతో నిరాహార దీక్షకు శ్రీకారంచుట్టారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో బసచేసిన లడక్‌భవన్ వేదికగా నిరసన ప్రారంభించారు. తొలుత దేశరాజధానిలోని జంతర్ మంతర్ వద్దదీక్షకోసం అనుమతికోరగా పోలీసులు నిరాకరించారు. ఇందుకు సంబంధించిన లేఖను ఎక్స్‌వేదికగా ఆయన పోస్టు చేసారు. ప్రత్యామ్నాయంగా వేదిక లేకపోవడంతో లడక్ భవన్‌లోనే నిరసనకు దిగుతున్నట్లు ఆయనప్రకటించారు. లేహ్ అపెక్స్ బాడీ ఎల్యేబీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ కెడిఎల నేతృత్వంలో గతనల ఒకటవ తేదీనుంచి లేహ్‌లోని సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీ చలోపాద యాత్రను మొదలుపెట్టారు. లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్‌తో పాదయాత్ర చేపట్టిన వాంగ్‌చుక్ మరికొంతమందిని సోమవారం రాత్రి ఢిల్లీపోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదలచేసారు. ప్రస్తుతం వాంగ్‌చుక్‌సహా దాదాపు 18 మంది లడక్‌భవన్ గేటువద్ద నిరసన దీక్షను ప్రారంభించారు.





## కడుపులో రెండుకిలోల తలవెంట్రుకలు శస్త్రచికిత్సచేసి తొలగించిన వైద్యులు

**బరేలి, అక్టోబరు 6:** కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లిన 31 ఏళ్ల మహిళను పరీక్షించిన వైద్యులు విస్తుపోయారు. ఆమె పొట్టలో ఏకంగా రెండుకిలోల తలవెంట్రుకలు కనిపించాయి. ఆపై శస్త్రచికిత్సచేసి తొలగించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఈ సంఘటన జరిగింది. బాధిత మహిళ అరుదైన వ్యాధితో బాధపడుతూ గత 15 ఏళ్లుగా వెంట్రుకలు తింటున్నట్లు గుర్తించారు. చాలాకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెట్రైకోలోటోమేనియా అనే అరుదైన రుగ్మతతో బాధపడుతున్నట్లు వైద్యులునిర్ధారించారు. ఈసమస్యతో బాధపడేవారిలో జుత్తు తినాలనే కోరిక బలంగా ఉంటుంది. బరేలిలో ఇలాంటి ఘటన వెలుగుచూడటం గత 25 ఏళ్లలో ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు. మహిళకు 16 ఏళ్లు ఉన్నప్పటినుంచే ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. అప్పటినుంచి వెంట్రులకు తింటుండటంతో అవన్నీ కడుపులో పేరుకుపోయి పెద్ద బంతిలా తయారయ్యాయి. ఇవిపేగులు ఇతర అవయవాల పనితీరును దెబ్బతీసింది. పలుమార్లు ఆసుపత్రుల్లో చూపించుకున్నప్పటికీ ఫలితంలేకుండా పోయింది. గత సెప్టెంబరు 22న మరోమారు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ బరేలిలోని మహారాణాప్రతాప్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ ఆమెకు పలుపరీక్షలు నిర్వహించారు. చివరికి ఆమె కడుపులో తలవెంట్రుకలు ఉండటం గుర్తించి శస్త్రచికిత్సచేసి తొలగించారు. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రినుంచి డిశ్చార్జిచేసామని ఆమెకు సైకలాజికల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## ట్రంప్ ప్రచారసభలో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం

**పెన్సిల్వేనియా, అక్టోబరు 6:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. గత జులైలో పెన్సిల్వేనియా ప్రచారసభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన అదే ప్రాంతంలో మరో ప్రచారసభ నిర్వహించారు. ఈ సభకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ హాజరయ్యారు. కాల్పుల సమయంలో మృతి చెందిన వ్యక్తికి ట్రంప్ సంతాపం తెలిపారు. మా ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆస్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. అని నిందితుడి ఉద్దేశిస్తూ ట్రంప్ తన ప్రసంగం కొనసాగించారు. ట్రంప్‌కు మద్దతుగా హాజరైనవారంతా టోపీలు ధరించారు. ఎలాన్‌మస్క్ అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్‌ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం ఇదే తొలిసారి. అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ట్రంప్ తప్పక గెలవాలి. ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. ఆయన విజయం సాధించకపోతే డెమొక్రాట్లు చట్టవిరుద్ధమైన చర్యలను అమలుచేస్తారు. ఫలితంగా స్వింగ్‌స్టేట్స్ కనుమరుగయిపోతాయని కాలిఫోర్నియాలోలాగనే అమెరికాలో కూడా ఒకే పార్టీరాజ్యమేలుతుందని మస్క్ విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్‌కుడిచెవిపైభాగంనుంచి తూటా దూసుకువెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. తనపై కాల్పులుజరిగిన చోటే ప్రచారసభలో పాల్గొంటానని ట్రంప్ ఇటీవల ఎక్స్‌లో పోస్టుపెట్టారు. మీకు మద్దతుగా నేను కూడా పాల్గొంటానని ఎలాన్ మస్క్ అదే ఎక్స్‌పోస్టులో జవాబిచ్చారు.



# కెనడాలో భారత్ విద్యార్థుల పార్ట్ టైం జాబ్ కష్టాలు

## చిన్న ఉద్యోగాలకు కూడా భారీగా క్యూలైన్‌లు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ చిన్నపాటి ఉద్యోగాలు చేస్తూ ఆ తరువాత చదువు అయిపోయాక అక్కడే కొంతకాలం వుండి, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లి సెటిల్ అవుదామని భావించే భారత విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. కెనడాలో ఎంఎస్ చదివేం దుకు వెళుతున్న భారత విద్యార్థులకు వారంలో నాలుగు నుంచి ఐదు రోజుల పాటు కొన్ని గంటల వరకు పార్ట్ టైం జాబ్ చేసుకునేందుకు అవకాశం వుంది. ఈ పార్ట్ టైం ఉద్యోగాల కోసం ప్ర స్తుతం గతంలో ఎన్నడూ లేనంతగా డిమాండ్ ఏర్పడింది. ఈ ఉద్యోగాల కోసం స్థానికులతో పాటు భారత విద్యార్థులు పోటీ పడాల్సి వస్తోంది. కెనడాలోని బ్రాంప్టన్ సిటీలో కొత్తగా ప్రారంభించిన ఓ రెస్టారెంట్‌లో వెయిటర్లు, సర్వర్లు కావాలని స్థానిక మీడియాలో ప్రకటన రాగా దీనికి అనూహ్య స్పం దన వచ్చింది. కేవలం 20 ఉద్యోగాల కోసం మూడు వేల మంది రెస్టారెంట్ ముందు బారులు తీరా రు. ఇందులో రెండు వేల మంది స్థానికులు కాగా వెయ్యి మంది భారత విద్యార్థులు వున్నారని స్థానిక మీడియాలో ఓ కథనం వచ్చింది. ఇదే సమయంలో వీడియో కూడా వచ్చింది. కెనడాలో చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయాలని భావించే భారత విద్యార్థు లకు ఇది ఆశనిపాతంగా చెప్పాలి. కెనడాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు వచ్చే విదేశీ విద్యార్థుల కోటాను ఇటీవల ఆ దేశ సర్కారు తగ్గించడం తెలిసిందే. ఇదే సమ యంలో ఫీజులను కూడా భారీగా పెంచింది. ఇవి కూడా కెనడాలో పై చదువులు చదువు కోవాలనుకునే వారికి ఇబ్బందికరంగా మారింది. ఇంతకు ముందు అమెరికా లో ఉన్నత చదువు చదివి ఆ తరువాత అక్కడే ఉద్యోగాలు చేస్తూ ఆ దేశంలోనే స్థిరపడ్డ భారతీయులు ఎందరో వున్నారు. ఆ తరువాత అమెరికాలో పరిస్థితులు మారాక కెనడాకు వెళ్లి కొంత కలం అక్కడ వుండి ఆ తరువాత పొరుగు దేశమైన అమెరికాకు ఏదో రకంగా వెళ్లి స్థిరపడిన వారు కూడా వున్నారు. అయితే ప్రస్తుతం అమెరికా సంగతి ఎలా వున్నా కెనడా పరిస్థితులు మాత్రం దారుణంగా మారుతున్నాయని అక్కడ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారత విద్యార్థులు చెబుతున్నారు. రాబోయే కా లంలో కెనడాలో ఉన్నత విద్య చదవాలనుకునే వారు కేవలం చదువు కోసమే వెళ్లడం మంచిదని, ఆ దేశంలో స్థిర పడాలనే ఆలోచన మానుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



## వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు

### ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానం

**మంగళూరు, అక్టోబరు 6:** కర్ణాటకలో ప్రముఖ వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు కావడం కలకలం సృష్టిస్తోంది. మంగుళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్‌బవ సోదరుడు వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ ఆలీ ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుసమ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆదివారం తెల్లవారు జామున కులూరు వంతెన సమీపంలో వ్యాపారవేత్తకు చెందిన కారు ఉన్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే ఘటనా స్థలానికిచేరుకున్నా మని, ప్రమాదానికి గురైన బిఎండబ్ల్యు వాహనం బ్రిడ్జివద్ద కనిపించింది. ముంతాజ్ ఆలీ దానిని అక్కడే వదిలేసి పక్కనే ఉన్న నదిలోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సందేహిస్తున్నామని చెప్పారు. ఇదేవిషయమై దర్యాప్తు జరుగుతోందని త్వరలోనే సమగ్ర వివరాలు ప్రకటిస్తామని అన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు ముంతాజ్ ఆలీ తన కారులో ఇంటినుంచి బయలుదేరి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఐదు గంటలకు కులూరు వంతెన వద్ద ఈప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని తమ ప్రాథమిక విచారణలో వెల్లడించారు.

అయితే కారు ప్రమాదానికి గురైన విషయం స్పష్టంగా తెలుస్తోందని పోలీ సులు చెప్పడం గమనార్హం. మంగుళూరు సిటీ పోలీసులు ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సిబ్బంది కోస్ట్‌గార్డ్‌తోసహా ఇతర ఏజెన్సీల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

## బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని మాజీ ప్రియుడిపై యాసిడ్ దాడి

**ఆలిఘర్(యుపి), అక్టోబరు 6:** మాజీప్రియుడు తనను పదేపదే బ్లాక్‌మెయిల్ చేస్తు, బెదిరిస్తుండటంతో భరించలేని ఒక మహిళ ఆతడిపై ఏకంగా యాసిడ్‌పోసింది. ఒక రెస్టారెంట్‌లో ఈ దాడి చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఆ మహిళ పోలీ సుల కస్టడీలో ఉంటే బాధిత యువకుడు మాత్రం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. అంతకుముందే ఆతడితో పరిచయం ఉందని అదికాస్తా వివాదాలమయం కావడంతో ఆమె దూరం పెట్టింది. దీనితో గత పరిచయాలను సాకుగా తీసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో ముగింపు చెప్పాలని భావించింది. రెస్టారెంట్‌కురావాలని మాజీ ప్రియుడు చెప్పడంతో ఒక సీసాలో యాసిడ్‌ను తీసుకని వెళ్లింది. వాగ్వాదం పెరిగిన తరుణంలోనే ఆ మహిళ ఆతడి ముఖంపై యాసిడ్‌పోసింది. దీనితో తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. ప్రత్యేకించి మోచేతిపై ఎక్కువ అయ్యాయి. వెంటనే ఆతడి షర్ట్‌ను తొలగించి రెస్టారెంట్ నుంచి పరారయ్యాడు.

# ప్రతిఘటించిందనే చంపేసా

## బాలిక హత్యకేసులో నిందితుడి అంగీకారం

**కోల్‌కత్తా, అక్టోబరు 6:** పశ్చిమబెంగాల్‌లో 11 ఏళ్ల బాలిక దారుణ హత్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. ట్యూషన్‌క్లాస్‌కి వెళ్లి వస్తున్న బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసి పొలాల్లో శవాన్ని పారేసారు. ఈ ఘటన దక్షిణ్ 24 పరగణాల జిల్లాలో జరిగింది. కోల్‌కత్తాడ్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన మరవకముందే ఈదారుణంతో స్థానికంగా తీవ్రనిరసనలకు హింసాత్మక సంఘటనలకు కారణమైంది. ఈకేసులో అరెస్టు అయిన ప్రధాన నిందితుడు మోస్తకిన్ సర్దార్ బాలికను తానే హత్యచేసినట్లు అంగీకరించాడు. అత్యాచారంచేసేందుకు ప్రయత్నించానని అయితే బాలిక ప్రతిఘటించడంతో ఆమెను చంపేసినట్లు తెలిపాడు. మృతదేహాన్ని సమీపంలోని కాలువలో పారేసినట్లు పోలీసులకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు బాలిక పోస్టుమార్టం నివేదికకోసం ఎదురుచూస్తున్నారు. రెండురోజులక్రితం ట్యూషన్‌ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న బాలికను సర్దార్ కిడ్నాప్‌చేసాడు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారంచేసేందుకు యత్నించాడు. ఆతర్వాత బాలికను చంపేసాడు. హత్య తర్వాత సర్దార్ ఇంటికి తిరిగి వచ్చి రాత్రిభోజనంచేసి నిద్రపోయాడు. నేరంచేసినందుకు నిందితుడు ఎంతమాత్రం పశ్చాత్తాపం లేదని పోలీసులు చెప్పారు. బాలిక స్నేహితుల సమాచారంతో నిందితుడు మోస్తకిన్ సర్దార్‌ని అరెస్టుచేసారు. చాలారోజులుగా నిందితుడు బాలికతో స్నేహంకోసంట్రైచేస్తున్నాడని, ఆమెకు ఐస్‌క్రీమ్ ఆఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ హత్యతో స్థానికంగా జిల్లాలో నిరసనలు చెలరేగాయి. పోలీసులు సక్రమంగా విచారించకపోవడంతో తనకూతురు మృతిచెందిందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెపై అత్యాచారం చేసి హత్యచేసినట్లు కుటుంబీకులతోపాటు బిజెపి ఆరోపిస్తోంది. వందలాదిమంది స్థానికులు పోలీస్ ఔట్‌పోస్టును తగలబెట్టారు. పోలీసులపై రాళ్లు రువ్వారు. మరోవైపు సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. వమిళా నిరసనకారులు లాఠీలు, చీపుర్లు, ఆయుధాలతోనిరసన తెలిపారు.




# బహిరంగ విసర్జన చేయవద్దన్నందుకు తీవ్రంగా దాడి

**నెట్‌లో వైరల్ అయి బేడీలు వేసిన పోలీసులు**

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బహిరంగ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని బైక్‌పై వచ్చి పనిగట్టుకుని తీవ్రంగా కొట్టిన ఆగంతకుడి సంగతి నెట్‌లో వైరల్ అయింది. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడిచేసాడు. ఆ ప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దేశరాజధాని ఢిల్లీలో ఈసంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్‌ప్రాంతంలోని పార్క్‌వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం తెలిపాడు. ఈ సందర్భంగా వారిమధ్య వాగ్వాదంజరిగింది. ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతోకలిసి బైక్‌పై ఆప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంపాల్‌దుప్పటిని తొలగించి ఆతడిని గుర్తించాడు. అనంతరంచేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు. అక్కడినుంచి వెళుతూ మళ్లీ వెనక్కివచ్చి రాంపాల్‌ను మళ్లీ చితక బాదాడు. ఆవీధిలోకి ఒక కారురావడంచూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడినుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఆప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన ఈ విడియో క్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

దీనితో పోలీసులు స్పందిం చారు. రాంఫాల్‌ను కర్రతో కొట్టిన ఆర్యన్‌ను అరెస్టు చేసారు. నిందితుడిని కోర్టులో ప్రవేశ పెడితే బెయిల్‌పై విడుదలయ్యాడు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# చాట్రాయి మండలంలో వరి కోతలు ప్రారంభం

## - తుఫాన్ ప్రభావంతో ఆందోళనలో రైతులు

చాట్రాయి,అక్టోబర్ 6, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. ముందుగా వచ్చే వరి విత్తనం 1010 కావడంతో రైతులు కోతలు కోసే పనిలోకి పడ్డారు. మిగిలిన రకాలు కన్నా 1010 వరి విత్తనం 20 రోజులు నుండి 30 రోజులు ముందుగానే కోతకు వస్తుందని రైతులు తెలియజేస్తున్నారు. ఒకపక్క తుఫాన్ హడావుడి చేస్తున్నడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం కూడా చెదురుముదురు వర్షాలు పడటంతో కోతలు కోసే రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు పచ్చి వడ్లునే అమ్ముకునేందుకు సిద్ధమవుతున్నారు. కోత కొయ్యగానే కాటా వేసే పనిలో రైతులు ఉన్నారు. వరి పంటను ఎండ పెట్టుకుంటే ఎక్కువ ధర వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వాతావరణం సహకరించకపోవడంతో వచ్చిన కాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ మరో మూడు రోజుల పాటు చెప్పడంతో పండిన పంట చేతికి వస్తుందా లేదనే భయంతో రైతులు ఉన్నారు. తుఫాన్ ప్రభావం లేకపోతే పంట చేతికి వస్తుందని ఈ సమయంలో వర్షాలు పడితే పంట పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉందని రైతులు తెలియజేస్తున్నారు. మిగిలిన వరి వంగడాలు కూడా మరో 10 రోజుల నుండి 20 రోజుల్లో కోతకు వచ్చే అవకాశం ఉందని ఈ సమయంలో వర్షం పడితే ఆ పంట కూడా నష్టపోయే అవకాశం ఉందని రైతులు బోరున విలపిస్తున్నారు. బట్రాయి మండలంలో 11 ఎకరాలలో వరిసాగు ఉండగా ముందుగా 1500 ఎకరాల్లో పంట చేతికి వచ్చిందని రైతులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా తుఫాన్ ప్రభావం లేకుండా ఉండాలని రైతులు కోరుకుంటున్నారు.



# ఇస్రో రాకెట్లు, ఉపగ్రహాల కోసమే కాదు వాస్తవ ప్రపంచం సమస్యల పరిష్కారం కోసం

## కలెక్టర్ నాగరాణి

భీమవరం అక్టోబర్ 6 ప్రభాతవార్త : భారతదేశ అంతరిక్ష కార్యక్రమం కేవలం రాకెట్లు, ఉపగ్రహాల గురించి మాత్రమే కాదని, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడం ద్వారా భవిష్యత్ తరాలు స్థిరమైన, సురక్షితమైన, పూర్తి అవకాశాలతో కూడిన ప్రపంచాన్ని వారసత్వంగా పొందేలా చేయడమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఆదివారం భీమవరం బివి రాజు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు - 2024 ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇది సమాజానికి అంతరిక్ష శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం యొక్క అపారమైన సహకారాన్ని ప్రదర్శించడానికి ఏర్పాటు చేయబడిన కార్యక్రమం అన్నారు. 2024లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను 'స్పేస్ అండ్ క్లైమేట్ చేంజ్' థీమ్ తో నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. అంతరిక్ష సాంకేతికతలు, విశ్వం గురించి మన అవగాహనను విస్తరింప చేయడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇస్రో సాధించిన అత్యద్భుతమైన అంతరిక్ష పరిశోధన ఫలితాల గురించి అవగాహన పెంచుకొని, విద్యార్థులు, యువత అంతరిక్ష సాంకేతికతపై మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇస్రో యొక్క అత్యాధునిక పరిశోధనలు సుస్థిర భవిష్యత్తు కోసం ఎలా పరిష్కారాలను రూపొందిస్తున్నాయో ప్రదర్శించడం, ఈ అద్భుతమైన ప్రయాణంలో పాల్గొనడానికి తరువాతి తరాన్ని ప్రేరేపించడం దీని లక్ష్యం అన్నారు. ఇస్రో యొక్క అంతరిక్ష యాత్రలు భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రశ్రేణి అంతరిక్షయాన దేశాలలో చేర్చాయని తెలిపారు. వాతావరణ సూచనలో సహాయపడే ఉపగ్రహాలను ప్రయోగించడం నుండి చంద్రుడు, అంగారక గ్రహాలకు మిషన్‌లను పంపడం వరకు ఇస్రో కార్యకలాపాలు విస్తరించాయని, అలానే మనం జీవించే విధానాన్ని, మనం గ్రహాన్ని అర్థం చేసుకునే విధానాన్ని ఇస్రో పరిశోధనలు మార్చాయన్నారు. భూమి పరిశీలనలో ఇన్ శాట్, జి శాట్, కార్టోశాట్ వంటి ఉపగ్రహాలు విలువైన డేటాను అందిస్తున్నాయన్నారు. ఇవి వాతావరణ నమూనాలను పర్యవేక్షించడంలో, ప్రకృతి వైపరీత్యాలను ట్రాక్ చేయడంలో, నీటి వనరులను నిర్వహించడంలో మనకు సహాయపడతాయన్నారు. సముద్ర మట్టాలు పెరగడం, హిమానీనదాలు కరిగిపోవడం వంటి వాతావరణ మార్పుల ప్రభావాలను అధ్యయనం చేయడంలో కూడా ఈ డేటా కీలకంగా ఉంటుందన్నారు. చంద్రయాన్, మంగళయాన్ మిషన్లు చంద్రుడు, అంగారక గ్రహాలను అన్వేషించడమే కాకుండా సంక్లిష్ట అంతరిక్ష లక్ష్యాలను సాధించడంలో భారతదేశ సామర్థ్యాన్ని కూడా

7వ పేజీలో




ప్రదర్శించాయన్నారు. ఈ మిషన్లు మిలియన్ల మందికి స్ఫూర్తినిచ్చాయిని, వీటి ద్వారా భారతదేశం అంతరిక్ష పరిశోధనలో ముందంజలో ఉందని రుజువు చేశాయన్నారు. ఇస్రో యొక్క రిశాట్, ఓసిన్ శాట్ ఉపగ్రహాలు అటవీ నిర్మూలన, పంటల ఆరోగ్యం, సముద్ర ఉష్ణోగ్రతల గురించి ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తాయన్నారు. వ్యవసాయం, పరిరక్షణ, విపత్తు నిర్వహణ గురించి సమాచార నిర్ణయాలు తీసుకోవడంలో మనకు ఇవి సహాయపడతాయన్నారు. ప్రపంచం వాతావరణలో జరుగుచున్న మార్పులు మానవాళిని భయపెడుతున్నాయని, వీటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఉపగ్రహాల పరిశోధనలు చాలా ముఖ్యమైనవి అన్నారు. భారతదేశం యొక్క స్వంత నావిగేషన్ సిస్టమ్ ఖచ్చితమైన స్థానాలు, సమయ సమాచారాన్ని నిర్ధారిస్తుందన్నారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, పట్టణ ప్రణాళిక కోసం కూడా ఇది ఉపయోగించబడుతుందన్నారు. వాతావరణ మార్పుల సందర్భంలో అంతరిక్ష సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వాతావరణ పరిస్థితులు, కార్బన్ ఉద్గారాలు, పర్యావరణంపై మానవ కార్యకలాపాల ప్రభావాన్ని కొలవడానికి ఉపగ్రహాలు మనకు అనుమతిస్తాయన్నారు. ఈ ప్రయత్నానికి ఇస్రో మిషన్లు గణనీయమైన కృషి చేసాయన్నారు.




# 250 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ




ఏలూరు, అక్టోబర్, 5: ప్రభాత వార్త : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. ఖరీఫ్ లో ధాన్యం సేకరణకు సంబంధించి సిబ్బందికి కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో శనివారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు త్వరలో ప్రారంభం కానున్న దృష్ట్యా సిబ్బంది శిక్షణలో పొందిన అంశాలతో జిల్లాలో ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరించాలన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణలో పౌర సరఫరాల సంస్థ నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలోని 250 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేస్తున్నామన్నారు. వీటిలో 76 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ద్వారా 164 రైతు సేవా కేంద్రాలు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా 45 , రైతు ఉత్పత్తి కేంద్రాల ద్వారా 2 మొత్తం 250 రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించడం జరుగుతుందన్నారు. సంబంధిత కేంద్రాలలో విధులు నిర్వర్తించే సాంకేతిక సిబ్బంది, ఇతర సిబ్బందికి ధాన్యంలో తేమ శాతం లెక్కించడం, ధాన్యం తూకం, వాహనాల ద్వారా రైస్ మిల్లులకు పంపడం, తదితర అంశాలపై సంబంధిత వ్యవసాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, కస్టోడియన్ అధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, హెల్పర్లు, తదితర సిబ్బందికి టిసిఎస్ సంస్థ ద్వారా సాంకేతికపరమైన శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తేమ శాతం కొలిచే విధానాన్ని జేసీ పరిశీలించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, జిల్లా సహకారశాఖాధికారి శ్రీనివాస్, వ్యవసాయ, పౌర సరఫరాల సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా అమ్మవారిని దర్శించుకున్న మంత్రి





ప్రభాతవార్త పాలకొల్లు : దేవి నవరాత్రుల సందర్భంగా పాలకొల్లు యడ్లబజార్ లో వేంచేసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవార్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ...డా. నిమ్మల.. పాలకొల్లు టౌన్ హాలు లో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన లిఫ్ట్ సౌకర్యమును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ టౌన్ హాల్ అభివృద్ధికి కృషి చేస్తున్న పాలకవర్గంను అభినందించడం జరిగింది.

# ఎమ్మెల్యే నాయకర్‌కు సత్కారం



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణం బ్లైండ్ స్కూల్ గ్రౌండ్ లో గల క్రిస్ట్ లుథరన్ చర్చ (ఎ క్లాసు ఫారిస్), రాయపేట నందు లినరసాపురం శాసన సభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ మరియు వారి సతీమణి శ్రీమతి సునీత నాయకర్‌లిను చర్చ్ యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాసన సభ్యులు మాట్లాడుతూ ఏ సమస్య వున్నా తన వద్దకు రమ్మని, వాటిని తగు విధముగా పరిష్కరిస్తాను అని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో కోటిపల్లి వేంకటేశ్వర రావు, వలవల నాని, బందెల రవీంద్ర, ఎం సుధీర్ మోహన్ నిప్పులేటీ తారక రామారావు ,బుల్లి రాజు, పోలిశెట్టి సాంబ, వట్టిప్రోలు సతీష్, గ్రంథి నాని, గంటా కృష్ణ, కుసుమ కిరణ్, కొప్పాడి కృష్ణవేణి, తోట అరుణ,



పిప్పళ్ల సుప్రజ, బొమ్మిడి సూర్యకుమారి, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడే రోడ్డెక్కిన ఉచిత ఇసుక - బిల్డింగ్ వర్కర్స్ అవస్థలు మధ్యలోనే ఆగిన ఇళ్ల నిర్మాణం

**ప్రభాతవార్త నరసాపురం :**

కూటమి ప్రభుత్వం ఉచిత ఇసక పాలసీని అమలు చేయాలని ఇసుక దోపిడీని అరికట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత బజార్ సెంటర్లో నిర్మాణ రంగ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఇరువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందివ్వకుండా ఇసుకను అక్రమార్గంలో వ్యాపారం చేసిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా ప్రజలకు ఇసుకను అందజేస్తామని ఉచిత ఇసుక పాలసీని తీసుకొస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులు కావస్తున్న ఉచిత ఇసుక పాలసీ అమలు చేయడం కానీ ఇసుక ర్యాంపులను ప్రారంభించడం కానీ చేయకపోగా మరల ఆన్లైన్ పద్ధతి ద్వారా




ఇసుకను అందజేస్తామని చెబుతుందన్నారు గత ప్రభుత్వ హయాంలో ఆన్లైన్ ఇసుక కొనుగోలు పద్ధతి వల్ల కొనుగోలుదారులకు ఇసుక అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు మరలా ఆన్లైన్ పద్ధతి వల్ల సామాన్య ప్రజలు ఇసుకను పొందే అవకాశం లేకుండా పోతుంది అన్నారు పాత పద్ధతిలోనే ర్యాంపులు పాట విధానం తీసుకొచ్చి ర్యాంపు దగ్గరే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు ఇసుక వనరులపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణతో ఇసుక దోపిడీ జరగకుండా చర్యలను చేపట్టాలన్నారు తక్షణం ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చి నిర్మాణరంగ కార్మికులను ఆదుకోవాలన్నారు ఇసుక సమస్యతో నిర్మాణరంగం కుదేలు అయిపోయిందన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం యూనియన్ ప్రెసిడెంట్ పోతినీడి రామకృష్ణ అడబాల ప్రకాష్ దివి శ్రీనివాస్ సిపిఎం పార్టీ నాయకులు పొగాకు నారాయణరావు మంచిలి నీలకంఠం పున్నమి అప్పలనాయుడు కోరాడ బద్రి పొన్నాడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన జిల్లా బిజెపి అధ్యక్షుడు నార్ని తాతాజీ



పెనుమంట్ర-ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదుకు అనూష స్పందన వచ్చిందని జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ శనివారం అన్నారు. పెనుమంట్ర మండలం పాలమూరులో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు లక్షల పార్టీ సభ్యత్వ నమోదు టార్గెట్ చేసి ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోను 200 సభ్యత్వాలు నమోదు చేయాలని బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామాల్లో సభ్యత్వ నమోదు శరవేగంగా సాగుతుందని అన్నారు. ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం పాలన రాష్ట్రంలో చంద్రబాబు పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. సుస్థిరమైన పాలన ఎన్డీఏ కే సాధ్యమని భావించి ప్రజలు పట్టం కడుతున్నారని అన్నారు. ప్రతి ఆరు ఏళ్లకు ఒకసారి జరిగే సభ్యత్వ నమోదులో కేంద్ర పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా నేతృత్వంలో నరేంద్ర మోడీ తొలి సభ్యత్వం నమోదు చేశారని అన్నారు.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వాలు సాయం

**నరసాపురం: ప్రభాతవార్త :**

వృద్ధుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేరు అసోసియేషన్ అధ్యక్షులు అందే రంగారావు అన్నారు .ఆదివారం స్థానిక శ్రీ అల్లూరి సంస్కృతి కేంద్రంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా సుమారు యాభై మంది వృద్ధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో అందే రంగారావు మాట్లాడుతూ ఉపాధి వేటలో యువత నగరాలకు వలస పోతోందని, మెరుగైన జీవితం కోసం మరికొందరు విదేశాలకు వెళ్తున్నారని ఫలితంగా వృద్ధులైన తల్లిదండ్రులు ఇంటిలో ఒంటరి వారు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనయులు దగ్గర లేక వారిలో మానసిక,ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు. కొంతమంది తనయులు దగ్గర ఉన్నను తల్లి,తండ్రులను చూచుట లేదని ఇది బాధాకరం అన్నారు. ఎవరైనా తన తనయులు చూడకపోతే ఒక తెల్ల కాగితం మీద తమకు ఉన్న బాధలను, సమస్యలను వ్రాసి స్థానిక తహాశీల్దారు




కార్యాలయంలో గాని ఆర్డీవో కార్యాలయం గాని అందజేసి, ఒక కాఫీని సీనియర్ సిటిజన్ వెల్ఫేరు అసోసియేషన్ కి అందజేయాలన్నారు. వెను వెంటనే ఉభయులను సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టుకు పిలిపించి పరిష్కరించి భాధిత వృద్ధులకు న్యాయం చేస్తామని అన్నారు. అర్హులైన వృద్ధులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం పథకాలను వచ్చేలా విద్యావేత్తలైన వృద్ధులు సహాయ, సహకారాలు అందించాలని అందే రంగారావు కోరారు. ఏ విశిష్ట సేవలు అందించిన ఏనిమిది మంది వృద్ధులకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ బి.యాదగిరి, విశిష్ట అతిథులు డా. చినమిల్లి సత్యనారాయణ రావు,బందారు ప్రతాప్ నాయుడు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు, కార్యదర్శి షేక్ శిలార్ సాహెబ్, డా.జి జేసు ప్రసాదు బాబు, సన్మాన గ్రహీతలు డా.ఐ సూర్యనారాయణ రాజు, కె.గంగాధర రావు, కె.యస్. సరస్వతి రావు, ఎక్కువ స్థాయిలో వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.





తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఉపఎన్నికకు యుటిఎఫ్ బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా. గోపి మూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నికచేయడం జరిగినది.... వీరు ప్రస్తుతం యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యత లో వున్నారు.... పశ్చిమగోదావరి జిల్లాలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఈ మేరకు యుటిఎఫ్ ప్రకటన విడుదల చేసింది. ప్రభాతవార్త

# అగ్నిమాపక ఉద్యోగుల సంఘ ఎన్నిక

## ఏకగ్రీవంగా ఎన్నికైన ఆనందరావు .

ఉండి .అక్టోబర్6. ప్రభాత వార్త .: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా నిడదవోలు అగ్నిమాపక కేంద్రానికి చెందిన తమ్మినేని ఆనందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిడదవోలు పట్టణంలోని తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు సంఘ కార్యవర్గ సమావేశం జరిగింది. ఉపాధ్యక్షుడిగా నరసాపురం అగ్నిమాపక కేంద్రానికి చెందిన శ్రీను , కార్యదర్శిగా పాలకొల్లు అగ్నిమాపక కేంద్రానికి చెందిన రమాకాంత్, సహాయ కార్యదర్శిగా భీమవరం అగ్నిమాపక కేంద్రానికి చెందిన నందగోపాల్, కోశాధికారిగా భీమడోలు అగ్నిమాపక కేంద్రానికి చెందిన రామాంజనేయులు, సలహాదారుగా జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి చెందిన శ్రీనివాస్ , అగ్నిమాపక ఉద్యోగుల వెల్ఫేర్ ప్రెసిడెంట్ గా నిడదవోలు అగ్నిమాపక కేంద్రానికి చెందిన వెంకటేశ్వరరావు, వెల్ఫేర్ సెక్రటరీగా తణుకు అగ్నిమాపక కేంద్రానికి చెందిన రుద్ర నాగయ్య లు



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మస్తాన్ మరియు రాకేష్ లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సంఘ రాష్ట్ర ప్రెసిడెంట్ చంద్ర, స్టేట్ ట్రెజరర్ సత్యనారాయణ, స్టేట్ స్పోర్ట్స్ సెక్రటరీ సప్తగిరి గణేష్ పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.

ఏలూరు : అక్టోబరు 06 : ప్రభాతవార్త : ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి విజ్ఞప్తి చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ మేరకు ఆదివారం విశాఖపట్నంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిసి వినతిపత్రం అందజేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. ఆక్వా రైతుల సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు స్పష్టం చేసిన వ్యవసాయ శాఖ మంత్రి. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఆక్వాసాగు చేసే రైతులందరికి విద్యుత్తును రాయితీపై యూనిట్ ధర రూ: 1.50 పై కి అమలు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ట్రాన్స్‌ఫార్మర్‌లను మంజూరు చేసి ఆక్వాకల్చర్ పరిశ్రమను ప్రోత్సహించి, తద్వారా ఉత్పత్తి



స్థాయిలను పెంచడంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తుచేశారు. కానీ దురదృష్టవశాత్తు గత వైకాపా ప్రభుత్వం ఆక్వా కల్చర్ జోన్‌లో ఉండాలనే షరతుకు లోబడి 10 ఎకరాల కంటే తక్కువసాగు కలిగి ఉన్న ఆక్వా లబ్ధిదారులకు మాత్రమే అమలు చేయడంతో ఆక్వా రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సిన దుస్థితి తలెత్తిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత వైకాపా ప్రభుత్వం తీరును ఎండగట్టారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రస్తుత నూతన కూటమి ప్రభుత్వం ఆక్వా లబ్ధిదారులకు విద్యుత్ సబ్సిడీని పునరుద్ధరించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొత్త విద్యుత్ లైన్లు వేయాలని, నూతనంగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత నిబంధనలను సడలించి ఎలాంటి ఆంక్షలు లేకుండా మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సంఘం ప్రతినిధుల తరఫున తాను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కోరగా సానుకూలంగా స్పందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఆక్వా చెరువుల జోన్స్ మరియు చెరువుల పరిమాణలతో సంబంధం లేకుండా విద్యుత్ సబ్సిడీ యూనిట్ ఒక్కంటికి రూ: 1.50 లుకు సరఫరా చేయడానికి మరియు కొత్త విద్యుత్ లైన్లు వేయడం మరియు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటుకు సంబంధించి ఆక్వాను పునరుజ్జీవింపజేసే అంశాన్ని పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రిని తాను అభ్యర్థించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఏపీ ఆక్వా పరిశ్రమకు పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి తక్షణమే చర్యలు చేపట్టి దేశంలోనే ఆక్వా రంగాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.

# ఏకాగ్ర తో ధ్యానం చెయ్యాలి.

అత్తిలి – అక్టోబర్ 6 ( ప్రభాత వార్త ): నిశ్చలత్వంతో ధ్యానం చేస్తే ఆరోగ్యవంతుడు కాగలరని ద్రాక్షారామ కు చెందిన పిరమిడ్ మాస్టర్ బి.సుబ్రహ్మణ్య గుప్తా అన్నారు. అత్తిలి లో పిరమిడ్ స్పిరిట్యుయల్ సొసైటీ మూవ్మెంట్ అద్వర్యం లో దాసం ప్రసాద్ గృహంలో బి.సుబ్రహ్మణ్య గుప్తా, అన్నపూర్ణ ధ్యానం పై శిక్షణ ఇచ్చారు. శాఖాహారం తో ధ్యానం కుదురుతుందని అన్నారు. సాత్వికాహారం భుజించాలని అన్నారు. మనో నేత్రం తెరవాలంటే ధ్యానం ఒక్కటీ మార్గమన్నారు . జ్ఞానేంద్రియాలను నియంత్రించటం ద్వారా ఆత్మ జ్ఞాని కాగలడన్నారు .ప్రతీ ఒక్కరు ఏకాగ్రత తో ధ్యానం చెయ్యాలని కోరారు. ధ్యానం ద్వారా ఆత్మకు శక్తిని ఇవ్వాలన్నారు. కార్యక్రమం



లో ధ్యానమండలి ప్రతినిధులు దాసం ప్రసాద్ , కడలి మాణిక్యాలరావు , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# లలితా దేవిగా కనక దుర్గ అమ్మవారు



. అత్తిలి – అక్టోబర్ 4 ( ప్రభాత వార్త ): అత్తిలి రామన్నపేట లో గల ఐశ్వర్య దుర్గాదేవీ వారి ఆలయంలోదేవి నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా దుర్గాదేవి అమ్మవారికిసలుమూరి నాగేశ్వరరావు , చంద్రిక దంపతులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు చేబోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. దాసరి నాగరాజు ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్నారు. అత్తిలి బస్టాండ్ సమీపంలో గల కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా లలితా దేవి గా కనక దుర్గ అమ్మవారు దర్శనం ఇచ్చారు. . భవాని భక్తులచే భజన కార్యక్రమం నిర్వహించారు. . ఆలయ ధర్మకర్త కాకర్ల త్రిమూర్తులు ఆధ్వర్యంలో కుంకుమ పూజలను ఆలయ అర్చకుడు నాగ సురేష్ శర్మ నిర్వహించారు. అత్తిలి పోలేరమ్మ దేవాలయం వద్ద గల భవాని మందిరంలో గల కనకదుర్గమ్మ అమ్మవారిని విశేషంగా అలంకరించారు ఆలయ అర్చకులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు.కాలువ గట్టున ఉన్న ఐశ్వర్యదుర్గ అమ్మవారిని లలితా దేవిగా అలంకరించారు. ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. అత్తిలి శివాలయంలో గల పార్వతి అమ్మవారికి భక్తులు కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకుడు ఐలూరి రాజశేఖర శర్మ , శ్రీనివాస్ పూజా కార్యక్రమాలు జరిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని బిచ్చగాడు మృతి


కుక్కునూరు– ప్రభాత వార్త: గుర్తు తెలియని వాహనం ఢీకొని బిచ్చగాడు మృతి చెందిన సంఘటన ఆదివారం కుక్కునూరు మండలములో చోటు చేసుకుంది. కుక్కునూరు సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం శనివారం వెంకటాపురం గ్రామ సమీపంలో రాత్రి 7.30 గంటల సమయంలో బిచ్చగాడు రోడ్డు పక్కన వెళ్లుచుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బిచ్చగాడి తలకు, కుడి చేతికి తీవ్ర గాయాలు కాగా, చుట్టు పక్కల వారు 108 లో బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం చేస్తుండగా ఆదివారం మృతిచెందాడు. కుక్కునూరు పోలీసులు కేసు నమోదు చేశారు మృతిని వివరాల ఎవరికైనా తెలిస్తే పోలీసులకు సమాచారం తెలియపరచగలరని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# ఇస్రో రాకెట్లు, ఉపగ్రహాల కోసమే ..

సరాల్ ఉపగ్రహం సీఎన్ఈఎస్(ఫ్రెంచ్ అంతరిక్ష సంస్థ) భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడిందన్నారు. ప్రపంచానికి ముఖ్యమైన సూచిక అయిన సముద్ర ఉపరితల ఎత్తులను పర్యవేక్షించడంలో ఇది సహాయపడుతుందన్నారు. వేడెక్కడం, పెరుగుతున్న సముద్ర మట్టాలపై దాని ప్రభావం వంటి డేటా వాతావరణ సంబంధిత విపత్తులను తగ్గించడానికి ఉపయోగపడుతుందన్నారు. అంతరిక్ష సాంకేతికత కేవలం శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు మాత్రమే కాదని, ఇది ఉత్సుకత, అభిరుచి, మార్పు చేయాలనే కోరిక ఉన్న ఎవరికైనా ఉపయోగ పడుతుందన్నారు. మీరు వ్యోమగామిగా, పరిశోధకుడిగా, పర్యావరణ పరిరక్షణలో పని చేయాలనుకున్నా, అంతరిక్ష సాంకేతికత సమాజానికి సహకరించడానికి మీకు అంతులేని అవకాశాలను ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు, వీటిని విద్యార్థులు, యువత అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రహం దాటి పెద్దగా కలలు కనాలని, కష్టపడి పనిచేయాలన్నారు. శ్రీహరికోట షార్ సెంటర్ వీఎల్ఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ టి.ఎస్ రఘురాం మాట్లాడుతూ ఇస్రో సాధించిన విజయాల పట్ల మనం గర్విద్దాం అని, అంతరిక్ష సాంకేతికత యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి కలిసి పని చేద్దాం అన్నారు. పరిశోధనల ఫలితాల ద్వారా కేవలం అన్వేషణ కోసం మాత్రమే కాకుండా భూమిపై జీవితాన్ని మెరుగుపరచడం కోసం ఉపయోగపడుతుందన్నారు. అంతరిక్షానికి అవధి లేదని, అపారమైన సంపద అంతరిక్షంలో దాగి ఉందన్నారు. దానిని ఒడిసిపట్టి భూమ్మీదకి తీసుకురావడానికి సైంటిఫిక్ ప్రొటెన్షియాలిటితో టెక్నాలజీ ప్రొటెన్షియాలిటిని మిళతం చేసి వినియోగించాల్సి ఉందన్నారు. స్పేస్ ప్రోగ్రాంలో 8 బిలియన్ డాలర్ల వ్యాపారం ఇండియాలో కొనసాగుతుందని, ఇది రాబోయే 10 సంవత్సరాలకు 44 మిలియన్ డాలర్లుగా ఉంటుందనేది అంచనా అన్నారు. స్పేస్ ప్రోగ్రాంలో సైన్స్, టెక్నాలజీ, బిజినెస్ మూడు ప్రొటెన్షియాలిటిలు దాగి ఉన్నాయని తెలిపారు. శాస్త్రవేత్తలు, ప్రభుత్వం అహర్నిశలు ప్రజల కోసం, ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమస్తుందన్నారు. 2018లో యుఎన్ఓ సస్టైనబుల్ గోల్స్ ను సూచించిందని తెలిపారు. సస్టైనబుల్ ఇండెక్స్ ను ప్రతి రాష్ట్రం, జిల్లాకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని వీటి ఆధారంగానే నిధులను కూడా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. భూగ్రహం మీద 25 కోడి కోడిలియన్ టన్నుల బంగారం ఉందని, నాసా సైక్16 ఒక సాటిలైట్ వేయడం జరిగిందని, ఇంకా అది అంతరిక్షంలో చేరుకోలేదని తెలిపారు. అలాగే అంతరిక్షంలో బంగారం, ప్లాటినం, తదితర ఎంతో విలువైన సంపద ఉందని వివరించారు. ప్రపంచంలోనీ సుమారు 830 కోట్లు జనాభాకు పంచిపెడితే అపారమైన సంపద చేతికి వస్తుందన్నారు. అలాగే చంద్రుడు మీద హీలియం -3 ఉందని, ఇది 6, 7 మీటర్ల ఎత్తులో గ్యాస్ అండ్ రాక్ గా ఫామ్ అయిందని, దీనిలో 25 టన్నులు భూమి మీదకు తీసుకోగలరు రాగలిగితే ప్రపంచం మొత్తానికి రెండు సంవత్సరాల సరిపడా ఎనర్జీ రిక్వైర్మెంట్ ను మనం ఫ్రీగా ఇవ్వవచ్చు అన్నారు. ఎవరు సైంటిస్టు అవుతారు, ఎంతటి గొప్పవారు అవుతారు ఎవరు చెప్పలేనిదని, అదృష్టవశాత్తు మన ఆంధ్రప్రదేశ్ లోనే స్పేస్ సెంటర్ ఉండడం ఒక అవకాశం గా ఉందన్నారు. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ , శ్రీహరికోట, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో ) ఆధ్వర్యంలోని ఏర్పాటుచేసిన ప్రదర్శనను విద్యార్థులు, ప్రజలందరూ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా స్పేస్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం జరిగింది. స్పేస్ ఎగ్జిబిషన్ లో ప్రదర్శించిన ఇస్రో ఇప్పటివరకు ఇస్రో చేపట్టిన ప్రయోగాల నమూనాలను జిల్లా కలెక్టర్ తిలకించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో షార్ ఎస్.డి.ఎస్.సి జనరల్ మేనేజర్ పి.ఏడుకొండలు, విష్ణు కాలేజీ స్కూల్ ప్రిన్సిపాల్ బిందు, శ్రీహరికోట ఇస్రో శాస్త్రవేత్తలు, భీమవరం పట్టణం పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు విద్యార్థులు, ప్రజలు, విష్ణు కాలేజీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార ఇసుక అమ్మకాలు ఉపేక్షించేది లేదు:కలెక్టర్ నాగరాణి,

భీమవరం అక్టోబర్ 6 ప్రభాతవార్త :జిల్లాలో అనధికారిక ఇసుక అమ్మకాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా ఉచిత ఇసుకపై పత్రికా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ఇసుక అందుబాటులో లేదని తెలిపారు. జిల్లాలో ఐదు డీజిల్టేషన్ పాయింట్లులో మూడు లక్షల టన్నులు, ఆరు ఓపెన్ రీచ్ లలో 4.20 లక్షలు టన్నులు ఇసుక సి.ఆర్.జెడ్ పరిధిలో ఉండడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆంక్షలు ఉన్నాయని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, అనుమతులు వస్తే జిల్లాలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. అక్టోబర్ 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 108 ఓపెన్ రీచ్ లు, 28 డీసిల్టేషన్ పాయింట్ లు, 48 సెమీ డీసిల్టేషన్ పాయింట్ లు అందుబాటులోనికి వస్తాయని, ఉచిత ఇసుక పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో అవసరమైన లబ్ధిదారులు ఇసుకను పొందుటకు ఆన్లైన్ ద్వారా https:// www.sand.ap.gov.in వెబ్సైట్ నందు అప్లై చేసుకోవాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే పరిష్కరించడానికి జిల్లా కలెక్టరేట్ నందు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఆరు మంది టెక్నికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. 93914 45753, 86882 91997, 81869 39223, 95501 75144 నంబర్లకు ఫోన్ చేసి ఆన్లైన్ బుకింగ్ కి టెక్నికల్ సమస్యలు ఎదురైతే వారి ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఇసుక పూర్తిగా ఉచితమని, నిర్వహణ చార్జీలు, రవాణా చార్జీలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 10 టైర్ లారీ ద్వారా 18 టన్నులు, 20 టన్నులు ఇసుకను పొరుగు జిల్లాల నుండి పొందుటకు రూ.13,660/-కి మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని, అంత మించి ఎవరైనా వసూలు చేస్తే ఫెసిలిటేషన్ సెంటర్ కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. ఈ ధర గతంలోని ధరతో పోలిస్తే సగం ధరకే ఉచిత ఇసుక లభిస్తుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో అనధికార ఇసుక అమ్మకాలు జరగడానికి వీల్లేదని, దీనిపై రెవిన్యూ, పోలీస్ అధికారులు గట్టి చర్యలను చేపట్టాలన్నారు. వేరే జిల్లాల నుండి ఇసుకను తీసుకువచ్చి కొన్ని ప్రాంతాల్లో డంపు చెసి అధిక మొత్తానికి విక్రయిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఇటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బల్క్ ఇసుక ఆర్డర్ ను ఆన్లైన్లో బుక్ చేసుకున్న అనంతరం సంబంధిత బిల్డింగు ప్లాను, అప్రూవల్, తదితర డాక్యుమెంట్లను పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కు లేదా మండలాల్లో తాహసిల్దారులకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆ అధికారులు అనుమతించిన మీదట జాయింట్ కలెక్టర్ లాగిన్ కి వస్తుందని అక్కడ నుండి అనుమతి పొందిన అనంతరం పొరుగు జిల్లా జాయింట్ కలెక్టర్ లాగిన్ కి చేరుతుందని, వారు అనుమతించిన అనంతరం ఏ తేదీన, ఏ సమయానికి ఏక్కడికి రావాలనేది వినియోగదారుడి చరవాణికి సంక్షిప్త సందేశం వస్తుందిని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరలు అనుగుణంగా వినియోగదారులకు సక్రమంగా అందేలా పోలీసు శాఖ తరపున అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసినా, ప్రైవేటు వ్యక్తులు ప్రవేశించినా, ఇసుకను అధిక ధరలకు అమ్మినా తక్షణ కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వినియోగదాలు ఇసుకను పొందుటలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నను వెనువెంటనే పోలీసు శాఖ తెలియ చేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక పంపిణీ విధానంలో అనవసర పుకార్లు చేసినా, వాట్సాప్ లో అనవసర మెసేజ్ లు ట్రోల్ చేసినా అటువంటి వారిని గుర్తించి చట్టప్రకారం క్రిమినల్ చర్యలు




తీసుకుంటామని జిల్లా ఎస్పి అద్నాన్ నయీం అస్మి హెచ్చరించారు. జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వినియోగ దారులు ఇసుక ఆన్లైన్ లో బుక్కు చేసుకున్న తర్వాత వారికి సక్రమంగా ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక పంపిణీలో గాని, ఆన్లైన్ బుకింగులో ఇబ్బందులు వచ్చినా టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయాలని వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఇసుక ఫెసిలిటేషన్ సెంటరును ఏర్పాటుచేసి ఆరుమంది సిబ్బందిని నియమించామన్నారు. ఇరవైనాలుగు గంటలు పని పనిచేస్తుందని, ఏటువంటి ఇబ్బందులు ఉన్నను సాండు ఫెసిలిటేషన్ సెంటరు నెంబర్లు ఫోన్ చేస్తే తక్షణం స్పందిస్తామన్నారు. అసత్య ప్రచారాలను, ఇసుక వినియోగదారులు నమ్మవద్దని అధికారులు, సూచనలు సలహాలు పాటించాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు.పాత్రికేయుల సమావేశం అనంతరం ఉచిత ఇసుక సరఫరాపై సంబంధిత అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సూచనలు జారీ చేశారు.పాత్రికేయుల సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, జిల్లా ఏఎస్పీ వి.భీమారావు, జిల్లా గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు డి.రవి ప్రసాదు, ఈడియం యం.కిరణ్ కుమార్, సూపర్డెంటు హెచ్.గౌస్ ముద్దీన్, జిల్లా కలెక్టరేటు కోఆర్డినేషన్ సూపర్డెంటు యం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సులో మహిళలకు చట్టాలపై అవగాహన




జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు డిసిసిబి కళ్యాణ మండపంలో జాతీయ మహిళా కమిషన్ సంయుక్తంగా నిర్వహించిన మహిళ సాధికారత అనే అంశంపై శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ సిహెచ్ కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళల అభ్యున్నతి, రక్షణ కొరకు చట్టాలపైన మరియు ప్రభుత్వం అందించే వివిధ పథకాల పైన ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమం భాగంగా జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కె ఎస్ ఆర్ తేజస్వి మాట్లాడుతూ ఈ రోజుల్లో సమాజంలో ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు గురించి గానీ లేదా వివిధ రకాల చట్టాల గురించి తెలియని, అవగాహన లేనటువంటి మహిళలు సమాజంలో చాలామంది ఉన్నారన్నారు. అటువంటి వారికి అవగాహన కల్పించడానికి మన వంతుగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోరిసోర్స్ పర్సన్స్ ఏవివి భువనేశ్వరి, సాయి కుమారి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముల్లపూడి శ్రీనివాసరావు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అద్దయ్య, తహసిల్దార్ స్లీవజోషి, బూలా, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెలుగు డిఆర్డిఏ ఏ రామారావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్కె జబీర్, అంగన్వాడి టీచర్స్, డ్వాక్రా మహిళలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోకళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. ప్రసాద్ బాబు అధ్యక్షతన విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఏలూరు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి గిరిబాబు విశిష్ట అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక ఉత్తమ పౌరుడిగా ఎదగాలి అంటే అది విద్య వల్లే సాధ్యము అని అన్నారు. కళాశాలలో ఉన్న అవకాశాలన్నీ సద్వినియోగం చేసుకుంటూ కళాశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ పాల్గొంటూ ప్రతి విద్యార్థి మంచి స్థాయికి వెళ్ళాలని అన్నారు. విశిష్ట అతిథి ఏలూరు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి గిరిబాబు మాట్లాడుతూ ఎడ్యుకేషన్, ఎంటర్టైన్మెంట్, రెండు జీవితంలో అవసరమేనని వాటిని సమపాళ్ళలో సద్వినియోగం చేసుకున్నవారే విజయం సాధిస్తారన్నారు. విద్యార్థులు సేవా భావంతో




మరియు కఠోరమైన శ్రమతో ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు కళాశాల లెక్చరర్, కమిటీ ఆర్గనైజర్ పి. సన్యాసి రావు, కోఆర్డినేటర్ సిహెచ్. రమాదేవి, వి. హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి శ్రీనివాస్ రావు మరియు కళాశాల ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ మధు, రసాయనిక విభాగ అధిపతి యు. వెంకటాచార్యులు, మ్యాథమెటిక్స్ లెక్చరర్ డాక్టర్ సిహెచ్ బదరీ నారాయణ, ఆంగ్ల ఉపన్యాసకులు డాక్టర్ పి శ్రీనివాసరావు, మహిళా విద్యార్థినుల, హాస్టల్ వార్డెన్ కె. పద్మజ,కళాశాల ఆధ్యాపక, ఆదాయకేతార సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు సీనియర్ విద్యార్థులంతా కలిసి జూనియర్ విద్యార్థులను ఘనస్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆడమిల్లి పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ఆన్ లైన్ ద్వారా కళాశాలలో చేపడుతున్న అభివృద్ధి గురించి వివరించడంతో పాటు విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి భవి ష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ సింగపూర్‌లో ఉండే సిపిడిసి మెంబర్ పారేపల్లి సతీష్ కుమార్ ఒక్కో విద్యార్థికి రూ. వెయ్యి చొప్పున మొత్తం 7వేల రూపాయల ప్రోత్సాహక నగదు బహుమతిని కళాశాల అభివృద్ధి కమిటీ సెక్రటరీ, ఆడమిల్లి సర్పంచ్ గూడపాటి కేశవరావు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి



ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు విజయ కృష్ణ, ఉమ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరాల వెంకన్న ను దర్శించుకున్న భక్తులు

అత్తిలి – అక్టోబర్5 :( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఈడూరు గ్రామం లోగల వరాల వేంకటేశ్వరస్వామిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ , తోమాల సేవ , విశేష అర్చనలు జరిపారు. భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం జరిపారు.అన్నదానానికి ప్రధాన దాత గా హైదరాబాద్ కు చెందిన దాట్ల దేవాస్మిత విజయ బృంద, మరో 10 మంది దాతలు అన్నదానానికి సహకరించినట్లు శేఖరాచార్యులు తెలిపారు. అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ , సూర్య ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు.



**ప్రభాతవార్తకు విలేకరులు కావలెను**

తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో విలేకరులుగా పని చేయుటకు ఈదిగువ సెంటర్లలో అనుభవం ఆసక్తి ఉన్నవారు ప్రభాతవార్త విలేకరిగా పనిచేయుటకు కావలెను. ఏలూరు, తాడేపల్లిగూడెం, ఆచంట , పెనుగొండ, పెదవేగి, భీమడోలు, గణపవరం , ఆకివీడు,పోలవరం, చింతలపూడి, లింగపాలెం, మొగల్తూరు, బుట్టాయిగూడెం , దెందులూరు, పెంటపాడు, కామవరపు కోట మండలాలుకు పట్టణాలకు. ఖాళీగా ఉన్న సెంటర్లలో పనిచేయుటకు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కాంటాక్ట్ నెంబర్: 9440374577

# వరుణ్ తేజ్ 'మట్కా' టీజర్ విడుదల



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన తదుపరి చిత్రం మట్కా కోసం ఇంతకు ముందు చేయని ప్రయత్నం చేశాడు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్లపై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మించిన కరుణకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మట్కా కింగ్‌గా ఎదిగిన ఒక సాధారణ వ్యక్తి యొక్క ప్రయాణాన్ని వివరిస్తుంది. విజయవాడ రాజ్ యువరాజ్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో మట్కా టీజర్ విడుదలైంది. ఈ సందర్భంగా వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, అమ్మవారి దీవెనలు కావాలని విజయవాడలో మా సినిమా టీజర్‌ను విడుదల చేయాలనకున్నాం అందులో మీ అందరి చేతుల ద్వారా విడుదల చేయడం ఆనందంగా ఉంది. అభిమానులు మా కుటుంబ సభ్యులు బాబాయ్, పెద్దనాన్న అందరికీ థాంక్స్.1960లో వైజాగ్‌లో జరిగే కథ, టీజర్‌లో కొంత చూశారు. ట్రైలర్‌తర్వాత కథ గురించి ఇంకా విషయాలు తెలుస్తాయి.గర్వంగా చెప్పుకోదగ్గ సినిమా మట్కా అవుతుందని చెప్పగలనని అన్నారు.

దర్శకుడు కరుణకుమార్ మాట్లాడుతూ, దేవి నవరాత్రుల సందర్భంగా మీ ముందు రిలీజ్ చేయాలని టీజర్ రిలీజ్ చేశాం. వరుణ్‌ని ఇప్పటి వరకు చూడని విధంగా చూస్తారు నవంబర్ 14న థియేటర్‌లో సినిమా చూడండని అన్నారు.

నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ.ఈ సినిమా కథ దర్శకుడు వరుణ్‌తేజ్‌ను దృష్టిలోపెట్టుకుని రాశారు. వరుణ్ చాలా బాగా చేశారు. ఇందులో 6సాంగ్స్, 9ఫైట్లు వున్నాయి.నవంబర్14 సినిమా చూసి ఎంజాయ్ చేయండని అన్నారు.

నిర్మాత విజయేంద్ర రెడ్డి మాట్లాడుతూ.ఈ కథ వరుణ్‌కోసం అన్నట్లనిపించిది మంచి కమర్షియల్ ఎంటర్‌టైనర్. ఇంతముందు ఓ లెక్క ఈ సినిమా నుంచి వరుణ్ కటౌట్ మరో లెక్క. జివి.ప్రకాష్ సంగీతం అద్భు తంగా ఇచ్చారని అన్నారు.

ఈ టీజర్ ఒక ఉత్తేజ కరమైన ప్రమోషనల్ జర్నీకి నాంది పలికి సినిమా చుట్టూ గణనీయమైన సంచాలాన్ని సృష్టిస్తుంది. భవిష్యత్ ప్రమోషన్‌లలో కథానాయకుడి ఆర్క్‌ను అన్వేషించడానికి ఎదురుచూస్తున్నం దున అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఇంత భారీ అంచనాలతో మట్కా నవంబర్ 14న విడుదల కానుంది.

# 'అభిమాని' మూవీ గ్లింప్స్



సినీ జర్నలిస్ట్, నిర్మాత సురేష్ కొండేటి సోషల్ మీడియాలో చాలా పాపులర్ అయ్యారు. సురేష్‌కొండేటి హీరోగా అభిమాని అనే సినిమా ప్రేక్షకుల ముందకు రానుంది. నూతన సంవత్సరం సందర్భంగా ఆ సినిమా అనౌన్స్ చేశారు. మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా మూవీ టీం ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అభిమాని ది డైజైర్ ఆఫ్ ఏ ఫ్యాన్ (ఓ అభిమాని కోరిక) అనే ట్యాగ్‌లైన్‌తోనే సినిమా తెరక్కెంది. భూలోకం, యమలోకం చుట్టూ తిరిగే కథతో ఈ చిత్రం రానుందని అర్థమవుతోంది. ఈ చిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్‌కే రహ్మాన్, కంద సాంబశివరావు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే, అభిమాని చిత్రం త్వరలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలో సురేష్ కొండేటి పుట్టిన రోజు (అక్టోబర్ 6) సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా గ్లింప్స్ రిలీజైంది.

దర్శకుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ, ఇప్పుడు సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో నటించిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ చూడడం జరిగింది. చాలా బాగుంది. 'అభిమాని' అనే టైటిల్ చాలా ఆరోగ్యకరంగా, చాలా బాగుంది. అభిమాని అంటే కేవలం ఫస్ట్‌డే ఫస్ట్ షోకి వెళ్లి సినిమా చూసి కాగితాలు ఎగరేయడం కాదు. తన అభిమాన హీరో చేసే మంచి కార్యక్రమాలు, వారిలో ఉన్న మంచి లక్షణాలు, వారు ఎంతకష్టడి పైకి తెచ్చారో తెలుసుకుని, తాను పాటిస్తూ పదిమందికి చెప్పాలి. అదే ఈ సినిమా యొక్క ముఖ్యఉద్దేశం అని చెప్పారు. నటుడిగా సురేష్ కొండేటీ బిజీ అవ్వాలని కోరుకుంటూ ఆల్‌ది బెస్ట్ సురేష్ అన్నారు.

డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ, నేను డైరెక్టర్ చేసిన 'అభిమాని' మూవీ గ్లింప్స్ దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు చేతులుమీదుగా విడుదల కావడం నాకు చాలా హ్యాపీగా వుంది. నామీద నమ్మకంతో సినిమాను ప్రొడ్యూస్ చేసిన ఎస్‌కె. రెహమాన్‌గారికి, కందా సాంబశివరావుకి, చాలా చాలా థాంక్స్. అలాగే మా అభిమాని మూవీ గ్లింప్స్ విడుదల చేసిన దర్శకేంద్రని మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.అక్సా ఖాన్ మాట్లాడుతూ, నేను నటించిన అభిమాని మూవీ గింప్స్ దర్శకుడు రాఘవేంద్రరావు చేతుల మీదుగా విడుదల కావడం మా టీం అందరికీ హ్యాపీగా వుంది నన్ను ఈ పాత్రకు ఎంపిక చేసి టీంకి, ప్రేక్షకుల సపోర్టు ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.సురేష్ కొండేటి మాట్లాడుతూ, దర్శకుడు రాఘవేంద్రరావు నా పరిచయం కొన్ని దశాబ్దాలనాటిది. పంపిణీదారుడుగా నా కెరీర్‌మొదలైంది. రాఘవేంద్ర పర్యవేక్షణలో వచ్చిన స్టూడెంట్ నం.1తో రాజమౌళి దర్శకుడిగా పరిచయమయ్యారు.ఈ సినిమా వెస్ట్ గోదావరి డిస్ట్రిక్‌లో నేను పంపిణీచేశాను. నిర్మాతగా మారాను,ఫిల్మ్ జర్నలిస్టుగా ఉన్న నన్ను సినిమా ఇండస్ట్రీలో నిలబడేలా చేసింది రాఘవేంద్ర గారే.అలాంటి రాఘవేంద్రరావు చేతుల మీదుగా అభిమాని సినిమా గ్లింప్స్ విడుదల కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఇందులో నాది ప్రధాన పాత్ర రాఘవేంద్ర ఆశీస్సులతో ఈ సినిమా మంచి విజయం పొందుతున్నందని, నటుడిగా నేను మరోస్థాయికి చేరుకోవడానికి ఆ విజయం దోహదం చేస్తుందని భావిస్తున్నానని అన్నారు.

# 'త్రికాల' టైటిల్ పోస్టర్ రిలీజ్



శ్రద్ధాదాస్, అజయ్, మాస్టర్ మహేంద్రన్ ప్రధానపాత్రధారులుగా రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న భారీ చిత్రం 'త్రికాల'. 'స్కిప్ట్ ఆఫ్ గాడ్' ట్యాగ్‌లైన్ మణి తెల్లగూటి దర్శకత్వంలో రాధికా శ్రీనివాస్ నిర్మాతగా, శ్రీ సాయి దీప్ చాట్ల, వెంకట్ రమేష్ దాది, ఓంకార్ పవన్‌లు సాహ నిర్మాతలుగా ఈ చిత్రాన్ని నిర్మించారు. చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్‌కార్యక్రమాలను పూర్తి చేసుకుంటోంది. విజువల్ గ్రాఫిక్స్‌కు ఎంతో ప్రాధాన్యమున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

భారీ బడ్జెట్‌తో ఫాంటసీ, హారర్ జోనర్ మూవీగా కుమారి ఖండం నేపథ్యాన్ని ఆధారం చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా మార్పులు చేర్పులు చేసి సినిమాను తెరకెక్కించారు. కుమారి ఖండాన్ని పరిచయం చేస్తూనే మూలకథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులను అద్దుతూ టీమ్ సినిమాను ఆవిష్కరించింది. దేవి చిత్రంలో బాల నటుడిగా మెప్పించిన మహేంద్రన్ ఈ చిత్రంతో ప్రధానపాత్రదారుడుగా మీ ముందుకు వస్తున్నారు. సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా ఈ సినిమాను దర్శకుడు మణి తెల్లగూటి అండ్ టీమ్ రూపొందిస్తున్నారు. త్వరలోనే మరికొన్ని విశేషాలను తెలియజేస్తామని యూనిట్ తెలియజేసింది.

# 'మా నాన్న సూపర్ హీరో' ట్రైలర్ విడుదల



బాబు


నవ దళపతి సుధీర్ బాబు నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మా నాన్న సూపర్ హీరో' టీజర్‌ను ఆవిష్కరించినప్పటి నుండి భారీ స్థాయిలో అభిమానుల్లో సందడి చేసింది. టీజర్ నిజంగానే సినిమా పూర్వాపరాలను పరిచయం చేసింది. మొదటి రెండు పాటకు కూడా మంచి ఆదరణ లభించింది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించగా, సిఎఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో వి సెల్యూలాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను ఈ రోజు ఆవిష్కరించింది. సూపర్‌స్టార్ మహేష్‌బాబు ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ ఎలా వుందంటే.. పేదరికంతో కొట్టుమిట్టాడుక్కు సాయిచంద్ డబ్బు కోసం తన కొడుకును అమ్మేయాలనే హృదయాన్ని కదిలించే నిర్ణయం తీసుకున్నాడు. సుధీర్ తనను తండ్రిలా పెంచిన సాయాజీ షిండేకి అంకిత భావంతో ఉన్నాడు.అసలు తండ్రి సుధీర్ జీవితంలోకి మళ్లీ ప్రవేశించినప్పుడు కథ రక్తికడుతుంది. డ్రామాను తీవ్రతరం చేస్తుంది. తన తండ్రికి సహాయం చేయడానికి సుధీర్ సాహసోపేతమైన అడుగు వేస్తాడు. ఇది ఊహిం చని ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇందులో సుధీర్ తన పేరును మహేష్‌బాబు అని సరదాగా చెప్పుకునే చమత్కారమైన సందర్భం కూడా వుంది కూడా.దానికి సాయిచంద్ హాస్యభరితంగా సమాధానం చెప్పాడు. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర హృదయానికి హత్తుకునేలా కథను అందించాడు. తండ్రీ కొడుకుల మధ్య బంధాన్ని చక్కగా రాసుకున్న పాత్రలు అద్భుతంగా చిత్రీకరించాయి. సుధీర్ బాబు తన పాత్రలో పూర్తిగా లీనమై, తన పాత్రకు తాజా భావోద్వేగాలను జోడించే అసాధారణ నటనను అందించాడు. సాయిచంద్, షియాజీ షిండే తమ పాత్రల్లో మెరిశారు. సుధీర్‌బాబు ప్రేమికురాలిగా ఆర్నా నటిస్తుండగా, ట్రైలర్‌లో రాజు సుందరం కూడా కనిపించాడు.

# 'హరుడు' చిత్రం గ్లింప్స్ విడుదల

శివరామరాజు ఫేమ్ వెంకట్ తొలిసారి మాస్ హీరోగా నటిస్తున్న చిత్రం హరుడు. డాక్టర్ ప్రవీణ్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజ్ తాళ్ళూరి దర్శకుడు. షూటింగ్ పూర్తిచసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు చురుగ్గా సాగుతున్న హరుడు చిత్రం గ్లింప్స్ ప్రసాద్ ల్యాబ్‌లో విడుదల చేశారు. అనంతరం నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, సినిమా ఈ స్థాయికి రావడానికి



కారణం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారు. ఈ సినిమా దర్శకుడు రాజ్ తాళ్ళూరి రాత్రింబవళ్ళు పని చేశారు. హీరో వెంకట్,శ్రీహరి, సలోని, హెబ్బా పటేల్ నటించారు. ఇందులోని పాటలు ఆదరణ పొందేలావున్నాయి. జెన్నా పాటలకు సంగీతం బాగా సమ కూర్చారు. ఈ రోజు విడుదలైన గ్లింప్స్ చాలా బాగున్నాయి. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.దర్శకుడు రాజ్ తాళ్ళూరి మాట్లాడుతూ,ముందుగా నిర్మాత డాక్టర్ ప్రవీణ్ రెడ్డికి థాంక్స్.ఐదు నిముషాల్లోనే కథవిని ఓకేచేశారు. నాకు దర్శకుడు టీమ్‌సపోర్ట్‌గా వుండడంతో అవుట్‌ఫుట్ బాగావచ్చింది అన్నారు. హీరో వెంకట్ మాట్లాడుతూ,హరుడు చిత్రం కమర్షియల్ ఎలిమెంట్‌తో మాస్ ఎంటర్‌టైనర్‌గా వుంటుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా 60 శాతం పూర్తయింది. నిర్మాత డాక్టర్ అయినా.. సినిమాపై తపనతో వచ్చారు. ఆయనకు మంచి హిట్ పడాలని ఆశిస్తున్నాను. నాకు పవర్ ఫుల్ రోల్ దర్శకులు ఇచ్చారు. మాస్ పాత్ర నేను మొదటిసారి చేశాను. నా పాత్రకు ధీటుగా హెబ్బా పటేల్ పాత్ర వుంటుంది. అలాగే నటశాసింగ్ మరో పాత్ర చేసింది. స్పెషల్ సాంగ్‌లో సలోని చేశారు. ఇందులో ఐదు పాటలు న్నాయి. సంగీత దర్శకుడు మణి జెన్నా మంచి బాణీలు ఇచ్చారు. మాస్ సిని మాకు ఫైట్స్ కీలకం. శివ రాజ్ మాస్టర్ బాగా కంపోజ్ చేశార న్నారు.



అనికా సురేంద్రన్

# 'మిస్టర్ ఇడియట్ ' సినిమా ట్రైలర్, సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్

మాస్ మహా రాజ్ రవితేజ్ తమ్ముడు రఘుకొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజె ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పీ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజే ఆర్ రవిచంద్ 'మిస్టర్ ఇడియట్' సినిమాను నిర్మిస్తు న్నారు. గౌరీ రోణంకి దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్‌కు రెడీ అవుతోంది. రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్, 'కాంతార కాంతార..' లిరికల్ సాంగ్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ కాలేజ్‌లో విద్యార్థుల కేరింతల మధ్య 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్, 'కాంతా కాంతా..' సాంగ్ సక్సెస్ సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో మూవీ టీ ఎ ం పాల్గొని తమ హ్యాపీనెస్ స్టూడెంట్స్‌తో షేర్ చేసుకున్నారు. ఈ సందర్భంగా 'రంగస్థలం' మహేష్ మాట్లాడుతూ ఎంతో మందిని స్టైలిష్‌గా మార్చే ఫ్యాషన్ డిజైనర్స్ మీరంతా మీలో ఒకరి గురించే మిస్టర్ ఇడియట్ సినిమా ఉంటుంది. నా ఫ్రెండ్స్ కూడా ఫ్యాషన్ డిజైనర్స్ ఉన్నారు. మిస్టర్ ఇడియట్ సినిమా సక్సెస్ కావలి. ఎందుకంటే ఈ సినిమా నిర్మాతకు సినిమా అంటే ఇష్టం అన్నారు. సింగర్ రాహుల్ మాట్లా డుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాలో కాంతార కాంతార పాట పాడే అవకాశం రావడం రావడం హ్యాపీగా ఉంది. ఈ పాటు మీకు నచ్చిందనుకుంటున్నా. పాట ఎంత హిట్టయ్యిందో ఈ సినిమా కూడా అంతే పెద్ద సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మీ కాలేజ్‌కు వచ్చి మీ అందరి సమక్షంలో కాంతార కాంతార సాంగ్ సక్సెస్



సెలబ్రేషన్స్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఈ సినిమా సక్సెస్ ఫుల్ సినిమాగా మారాలని కోరుకుంటున్నానని అన్నారు.

నిర్మాత జెజే ఆర్ రవిచంద్ మాట్లాడుతూ, ఈ రోజు మా మూవీ వెంట్ బాగా జరగడానికి కారణం. నా ఫ్రెండ్ వెంకట్ రెడ్డి ఆయన మా మూవీ తరఫున థాంక్స్ చెబుతున్నాను. ఈ రోజు దర్శకురాలి గౌరీ పుట్టిన రోజు. ఆమెకు బర్త్‌డే విశేస్ చెతున్నాం. ఇండస్ట్రీలో చాలా మంది వారసులుగా వచ్చి స్టార్స్‌గా ఎదిగారు.టాలెంట్ హార్డ్‌వర్క్ మాత్రం స్టార్స్‌గా నిలబెడుతుంది. మాధవ్‌లో ఆ కష్టపడే తత్వం ఉంది. అతనికి మంచి భవిష్యత్ ఉందన్నారు.

డైరెక్టర్ గౌరీ రోణంకి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా షూటింగ్ టైమ్‌లో స్టూడెంట్స్ మాకు సపోర్టు చేశారు. మీ అందరి సపోర్టుతో మామూవీ పెద్ద సక్సెస్ అవుతుందని అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ మాట్లా డుతూ. మా మిస్టర్ ఇడియట్ సినిమాలో నేను ఫ్యాషన్ డిజైనర్‌కా కనిపిస్తా. మా సినిమా నవంబర్‌లో రిలీజైంతుంది అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ధృవ ఫ్యాషన్ టెక్నాలజీ స్టూడెంట్స్ హాయ్. మీరంతా పార్టిసిపేట్ చేసినందుకు థాంక్స్. మీరు చూపి స్తున్న ఎంకరేజ్ మాటీమ్‌కు ఎంతో ఎనర్జీ ఇస్తుంది. మా మూవీ ట్రైలర్, సాంగ్ నచ్చాయని నమ్ముతున్నాం. మా సినిమాను మీరు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# 'విశ్వం' హిలేరియస్ ఎంటర్ టైనర్

## -దర్శకుడు శ్రీను వైట్ల



మాచో స్టార్ గోపీచంద్, దర్శకుడు శ్రీను వైట్ల కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ యాంటిసిపేటెడ్ మూవీ 'విశ్వం'. రీసెంట్‌గా రిలీజైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమాపై అంచనాలు మరింత పెంచింది. ఈ హై బడ్జెట్ ఎంటర్‌టైనర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, వేణు దోనేపూడి చిత్రాలయం స్టూడియోస్‌పై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. దోనెపూడి చక్రపాణి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. గోపీచంద్, కావ్యథాపర్‌పై విడుదల రొమాటిక్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది. దసరా కానుకగా విశ్వం సినిమా అక్టోబర్ 11న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీనువైట్ల మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఆ విశేషాలు

**గోపీచంద్‌తో విశ్వం ఎలా మొదలైంది?**

గోపీచంద్, నేను ఎప్పటి నుంచో సినిమా చేయాలనుకున్నాం.అందకుకే ఆయన్ను దృష్టిలో పెట్టుకుని కథ రెడీ చేసి వినిపించాను. తను సాటిస్‌పై అయి షూట్‌కు వెళదాం అన్నారు. నా శైలిలోకి రావాలంటే 8 నెలలు పడుతుందని టైం తీసుకున్నా. అంతా బాగా వచ్చాక అభిరుచిగల నిర్మాత దోనెపూడి చక్రపాణితో పాటు విశ్వప్రసాద్ జాయిన్ అయ్యాక సినిమాకు మరింత బలం చేకూరింది అందుకే యాక్షన్ హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్స్ చేయాలని డెప్త్ లోకి వెళ్లి ఈ సినిమా చేశాను.

**గోపీచంద్ యాక్షన్ మార్క్ వుంటుందా, మీ తరహా ఎంటర్‌టైన్ వుంటుందా?**

యాక్షన్‌తోపాటు హిలేరియస్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీగా వుంటుంది.

**పాప చుట్టూ కథ తిరుగుతుందా?**

ఇందులో పాప పాత్ర కీలకంగా వుంటుంది.

**విశ్వం టైటిల్ గురించి చెప్పండి?**

ఏదో టైటిల్ పెట్టాలని కాకుండా కథ ప్రకారమే పెట్టాం. విశ్వంలో చాలా సీక్రెట్ వుంటాయి. అలాగే ఈ విశ్వంలో కూడా చాలా విషయాలుంటాయి.

కోవిడ్ తర్వాత దర్శకుల ఆడియెన్స్ టేస్ట్‌రిత్యా చాలా మార్చుకోవాల్సి వచ్చింది. మీరెలా అప్‌డేట్ అయ్యారు?

గ్యాప్ వచ్చినా నేను ఎక్కడున్నా సినిమాలు చూస్తూ వస్తున్న మార్పులు గమనిస్తూనే వుంటాను. వీటితోపాటు నా శైలిలో ఎంటర్‌టైన్‌మెంట్ ఎలా చెప్పాలో ఎక్కువ స్టగుల్ అయ్యాను.

**గ్యాప్ తీసుకోవడం, సెట్ చేసుకోవడానికి కారణం?**

నేను గ్యాప్ తీసుకున్నా నా శైలిగురించి సోషల్‌మీడియాలో చర్చ జరుగుతుంది. ఫ్రెష్ థీమ్‌తో రావాలని కొంత టైం తీసుకున్నా.

**విశ్వంలో మెయిన్‌థీమ్స్ ఏమిటి? ప్రేక్షకుల సహజత్వం కోరుకుంటున్నాగదా?**

పదేళ్లనాడు హీరో తెలివితేటలు ఏదైనా సాధించగలగడం అనే కథలు వచ్చాయి. ఈ సినిమా అలా ఉండదు. బర్నింగ్ ఇష్యూ. మేకింగ్ వినూత్నంగా వుంటుది నాకు, గోపీకు చాలా ఫ్రెష్ సినిమా అవుతుంది.

**సంగీత దర్శకుడు భరద్వాజ్‌ను తీసుకోవడానికి కారణం?**

తను గతంలో ఓ పాట చేయమంటే బాగా చేశాడు. ఇప్పుడు ఇతను కరెక్టైనా అని అన్నారు. ఆయన ప్రతిభ నాకుతెలుసు.అందుకే రెండు సన్నివేశాలు చెప్పి ట్యూన్‌చేయమన్నా బాగా నచ్చాయి.

**విశ్వం గురించి ఒక్కలైన్‌లో చెప్పాలంటే ఎమి చెపుతారు?**

ఎమోషన్ యాక్షన్ సినిమా అని చెప్పవచ్చు. విశ్వ అనే పాత్ర జర్నీ. ఆయన జర్నీలో ఎలాంటి వ్యక్తుల్ని కలిశారు. చాలా విషయాలు ఉంటాయి.తెరపై చూస్తే అర్థమవుతుంది.

## వారానికోసారి ..



రోజూ అందం, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం ఉండకపోవచ్చు. కానీ వారానికి ఒక్కసారైనా ఈ విషయాలపై కొంత సమయం కేటాయించాలంటున్నారు నిపుణులు.

◆ వారానికి ఒక్కసారైనా హెర్బల్ నూనెలతో శరీరానికి మర్దన చేసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

◆ తీరిక దొరికినప్పుడల్లా ముఖంలో పేరుకున్న మృతకణాలను తొలగించుకునేందుకు స్క్రబ్ చేసుకుంటాం. అలానే వారానికోసారైనా శరీరం మొత్తానికి అంటే.. వీపు, మెడ, కాళ్లకు కూడా స్క్రబ్ అవసరం. డీప్ క్లెన్సింగ్ మిల్క్‌ని అందుకోసం ఉపయోగించవచ్చు. పాలు, పంచదార వంటి.. సహజసిద్ధమైన పదార్థాలనూ వాడచ్చు.

◆. చర్మంపై మృతకణాలు పోయి నిగారింపు రావాలంటే కనీసం అప్పుడప్పుడు ముఖానికి ఫేసియల్ అవసరం. అలాగని పార్లర్‌కే వెళ్లాలని లేదు. ఇంట్లో పండ్ల గుజ్జులో కూడా ప్యాక్‌లు వేసుకోవచ్చు. తద్వారా ట్యాన్ పోయి ముఖం తాజాగా కనిపిస్తుంది. □

# సివంగిలై కాపాడారు..

ఎవరైనా ప్రాణాపాయంలో ఉండటం చూస్తే వెంటనే స్పందిస్తాం. చేతనైతే రక్షించడానికి ప్రయత్నిస్తాం లేదా ఎవరినైనా సహాయం చేయాలని కోరతాం. అయితే ఈ ఇద్దరు మహిళలు మాత్రం క్షణం కూడా తమ గురించి ఆలోచించ లేదు. సివంగుల్లా ముందుకు దూకి మరీ ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడారు.

### నదిలో దూకి..నలుగుర్ని కాపాడా..

యమునానది వేగంగా ప్రవహిస్తోంది. గణేశ నిమజ్జనం



మోహినీ

సందడితో అంతా కోలాహలంగా ఉంది. వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తోన్న సమయంలో నలుగురు యువకులు ఒక్కసారిగా నీళ్లలో మునిగిపోయారు. బయటకు రాలేక సహాయం కోసం కేకలేయడం మొదలుపెట్టారు. ఒడ్డున ఉన్న వాళ్లంతా వాళ్లను రక్షించమని అరుస్తున్నారు తప్ప, నదిలోకి దూకడానికి ఎవరూ ధైర్యం చేయలేదు. 18 ఏళ్ల మోహినీ గోస్వామికి ఆ కేకలు వినిపించాయి. అంతే రెప్పపాటులో ఆ ప్రవాహంలోకి దూకేసింది.నతీసి ఒడ్డుకు చేర్చింది. ఆమె ధైర్యానికి అక్కడున్న వారంతా ఆశ్చర్యపోతూనే ప్రశంసల వర్షం కురిపించారు. అసలింతకీ ఆమెకంత ధైర్యం ఎలా వచ్చిందీ అంటే.. మోహినిది ఆగ్రా. ఓ నిరుపేద కుటుంబంలో పుట్టింది. ఎనిమిదో ఏటనే తండ్రిని కల్పోయింది. స్థానిక బాలికల పాఠశాలలో ఇంటర్ చదువుతోంది. చిన్నప్పుడే నాన్న చనిపోవడంతో అమ్మకు అన్నింటి లోనూ సాయం చేస్తుంటా. ఆర్థిక ఇబ్బందులెన్ని ఉన్నా కూడా అమ్మ నన్ను బాగా చదివించాలను కుంటోంది. ఎప్పటికైనా పోలీసు కావాలనే నా కల కోసమే అమ్మ ఎంతో కష్టపడుతోంది. అందుకే స్కూల్ తర్వాత అమ్మతో కలిసి నేను కూడా యమునానది ఘాట్‌లతో పూలు, పూజాసామగ్రి విక్రయిస్తుంటా. అప్పుడే నలుగురు యువకులు నీటి ప్రవాహంలో కొట్టుకుపోవడం చూశా. నా కళ్లెదుటే వాళ్ల ప్రాణాలు కోల్పోవడం భరించలేకపోయా. అందుకే మరో ఆలోచన లేకుండా నదిలో దూకి వాళ్లను రక్షించా. చదువుతోపాటు ఈత కూడా నేర్చుకున్ననాకు అది ఈ రోజు నలుగురిని బతికించడానికి ఉపయోగపడింది. ఇది నాకెంతో సంతోషాన్నీ ఇచ్చింది అంటోంది మోహిని. అక్కడే ఉండి ఆ సాహసం చేసినకూతుర్ని చూసి ఆమె తల్లి అనిత కూడా మెచ్చుకుంది.



రష్మి

### అద్దం పగులగొట్టి..రైలు ఆపి :

బెంగళూరులోని జ్ఞానభారతి మెట్రో స్టేషన్‌లో సెక్యూరిటీ ఆఫీసర్ విధులు నిర్వహిస్తున్నారు రష్మి. ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం సమయం. రద్దీ ఎక్కువగా లేదు. ప్లాట్‌పామ్‌పైకి రైలు వస్తున్నట్లు అనౌన్స్‌మెంట్ వినిపించింది. ప్రయాణికులంతా రైలు ఎక్కడానికి సిద్ధంగా ఉన్నారు. అంతలో ఓ వ్యక్తి ప్లాట్‌ఫామ్‌పై నుంచి పట్టాలపైకి దూకాడు. అక్కడే ఉన్న రష్మి క్షణాల్లో స్పందించింది. ఇలా జరుగుతుందని కలలో కూడా ఊహించలేదు. నా పక్కనే నిలబడి ఉన్నాడు. అతన్ని చూసినప్పుడు ఎటువంటి అనుమానం రాలేదు. సరిగ్గా రైలు వచ్చే సమయంలో దూకడం చూశా. క్షణంలో ప్లాట్‌ఫామ్‌పై ఉండే ఎమర్జెన్సీ నట్రిప్ సిస్టమ్ (ఈటిఎస్) గుర్తొచ్చింది. ఈ విధుల్లోకి వచ్చేముందు ప్రమాదాల లసమయంలో ఎలా స్పందించాలో ముందుగా శిక్షణ ఇస్తారు. అందుకే వెంటనే ఆ బాక్సు వైపు పరుగు పెట్టా. దాని గ్లాస్‌డోర్ తెరిచే సమయం కూడా లేకపోయే సరికి చేతితో పగలగొట్టి బటన్‌ను యాక్టివేట్ చేశా. దాంతో ట్రాక్‌కు ఎలక్ట్రిక్ కరెంట్ సరఫరా నిలిచిపోయింది. ట్రైన్ డ్రైవరూకూ ఈ సమాచారం అందింది. రైలూ.. ఆగి పోయింది. బాక్సు పగలకొట్టడంతో నా చేతికి గాయాల య్యాయి. చికిత్సతో ఇవి తగ్గుతాయి. అయితే ప్రాణాలు పోతేతిరిగి రావు కదా. అలా పట్టాలపైకి దూకిన వ్యక్తి ప్రాణాలు పోకుండా కాపాడగలిగినందుకు సంతోషంగా ఉంది. ఓ ప్రైవేటు సంస్థలో సేల్స్ మేనేజర్‌గా ఉన్న ఆ వ్యక్తి అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురయ్యాడని, దాంతో ఆత్మహత్యకు ప్రయత్నించాడని తెలిసింది. సమస్యలు అందరికీ ఉంటాయి. అయితే అన్నింటికీ పరిష్కారాలూ ఉంటాయి. ప్రతి సమస్యకూ జీవితాన్ని ముగించుకోవడం మాత్రమే పరిష్కారం కాదు అని చెబుతున్న రష్మి ధైర్యాన్ని మెచ్చుకోనివారంటూ లేరు. □

## శ్రీ మహాచండీ దేవి అలంకారం



"రక్ష రక్ష జగన్మాతర్దేవి ! మంగళ చండికే
హారికే విపదాం రాశేః ! హర్ష మంగళకారికే
హర్ష మంగళ దక్షేచ శుభే మంగళ చండికే
మంగళ మంగళార్హేచ ! సర్వ మంగళ మంగళే
సదా మంగళ దే దేవి ! సర్వేషాం మంగళాలయే"
దేవానాం కార్యసిద్ధర్థ్యం మావిర్భవతిసా యదా !
ఉత్పన్నేతి తదా లోకే సా నిత్యా పృభిధీయతే !!

శరన్నవరాత్రి ఉత  ్సవాలలో అయిదవ రోజు దుర్గమ్మ 'శ్రీ మహా చండీదేవి'గా భక్తులకు దర్శనమిస్తుంది.దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా మహాచండిగా అమ్మవారు ఉద్భవించింది. అమ్మవారిలో సర్వదేవతలు కొలువై ఉన్నారు.

**చండీదేవి అవతార విశ్లేషణ :** చండీదేవి కాళీదేవిని పోలి ఉంటుంది. దయగల రూపంలోను ఒక్కొక్కసారి ఉగ్రరూపంలోను దర్శనమిస్తుంది. దయగల రూపంలో ఉన్నపుడు ఉమా, గౌరి, పార్వతి లేదా హైమవతి, శతాక్షి, శాకాంభరీ దేవి, అన్నపూర్ణ, జగన్మాత మరియు భవానీ అని పిలుస్తారు. అలాగే భయంకరమైన రూపంలో ఉన్నప్పుడు దుర్గ, కాళి మరియు శ్యామ, చండీ లేదా చండిక, భైరవి, చినమస్త మొదలైన పేర్లతో పిలువబడుతుంది. నవరాత్రుల మహోత్సవాల్లో దుర్గాదేవి తొమ్మిది రూపాల్లో ఒకటైన చండీదేవి అవతార ఎలా జరిగిందంటే రాక్షసులు ఇంద్రుడి సింహాసనాన్ని ఆక్రమించడానికి వచ్చినపుడు దేవతలందరూ ఒకేచోట సమావేశమై పరమశివుడి దగ్గరకు వెళ్లి రాక్షసుల ఆగడాలను వివరించగా పరమశివుడు మాతృదేవతను ఆరాధించమని తెలుపగా మాతృదేవత అనుగ్రహంతో తల్లి మహాకాళి ఛండి రూపాన్ని ధరించి మధుకైటబ, మహిషాసుర, శుంభనిశుంబ ఇత్యాధి రాక్షసులను సంహారించింది.

**అమ్మవారి పూజ ఫలితం :** అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభించి శత్రువులు మిత్రులుగా మారుతారు. ప్రార్థిస్తే కోరిన కోరికలు సత్వరమే లభిస్తాయి. బ్రహ్మాది దేవతలు అమ్మవారి వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ లేదా దుర్గా సప్తశతి.

**నైవేద్యం :-** సర్వ దేవీ స్వరూపాలకు ఇష్టమైన బెల్లపు పాయసాన్నం

- భట్టిప్రోలు నటరాజ కుమార్

## నేడు అలిగిన బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో ఆరవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను ఆరు వరుసెత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు. ఆలిగిన బతుకమ్మగా ఆడరు. □

## శుభ్రతతో మనసుకు హాయి..

**అలా ఆఫీసులోకి అడుగుపెట్టామో లేదో.. బోలెడు పని ఎదురు చూస్తుంటుంది. ఇక తుడవడం లాంటివన్నీ పెట్టుకోవాలా? అయినా మా పని కాదు. అనిపిస్తోందా!**

కానీ ఒత్తిడి పెంచే వాటిల్లో ఇదీ ఒకటి ఆట, కాబట్టి.. అదనపు శ్రమ అనుకోకుండా దీనిపైనా దృష్టిపెట్టండి. అందుబాటులో ఉండాలి. అని ఫైల్స్, పేపర్లు వగైరా అన్నీ పక్కన పెట్టుకుంటూ ఉంటాం. తీరా చూస్తేనేమో డెస్క్ అంతా నిండిపోయి కనిపిస్తుంది. గజిబిజి ప్రదేశం మనసునీ చిరాకు పెడుతుంది. కాబట్టి, వీటిని మార్చడం కష్టం అన్నవి మినహా మిగిలినవన్నీ తీసేయండి.

సిస్టమ్ శుభ్రత క్లీనింగ్ డిపార్ట్‌మెంట్‌ది అనేసుకుంటాం. బాగానే ఉంది కానీ.. పని మధ్యలో ఎప్పుడో వేళ్లను చూసుకున్నప్పుడు మురికిగా కనిపించడం, డెస్క్ మీద చిన్నమరక లాంటివి



కనిపించినప్పుడు ఏమనిపిస్తుంది? పొరపాటున ముఖం మీద పెట్టుకున్నానా అనుకోవడం, దానిమీదకే దృష్టిమళ్లడం లాంటివి జరుగుతుంటాయి కదూ! టిష్యూ, లేదా చిన్న వస్త్రాన్ని పెట్టుకోండి. రాగానే ఒకసారి తుడిచేసుకుంటే దృష్టిమళ్లదు. చాలా గుర్తుగా పెట్టాం అనుకుంటామా? తీరా అవసరానికి సద్రాలోని వస్తువులన్నీ ఎన్నిసార్లు తిరగేసినా కావాల్సిన ఫైల్ దొరకదు. ఆందోళన కమ్మేస్తుంది. ఇలా జరగొద్దంటే ఫలానా రోజు ఫలానాది అవసరం అనుకుంటూ ఒక వరస క్రమంలో పెట్టుకోండి. స్టాప్లర్, పెన్, పెన్సిల్, పిన్నులు వంటివాటిని ఒకచోట, రిఫరెన్స్ మెటీరియళ్లను మరోచోట ఇలా సర్దుకోండి. ఎంత తొందరలో ఉన్నా, వాటిని అక్కడే పెట్టేలా అలవాటు చేసుకుంటే సరి. చేయమన్నారు కదా అని గంటలకొద్దీ కేటాయించొద్దు. పని పెండింగ్‌లో పడుతుంది. రోజూ రాగానే ఓసారి చూసుకుని పనిలో పడిపోవాలి. వారాంతాల్లో పూర్తయిన ఫైళ్లను తొలగించడం, అనవసరమైన వాటిని కింది డ్రాలో పెట్టడం లేదా తీసేయడం వంటివి చేస్తే చాలు. పని ప్రదేశం శుభ్రం ఉంటుంది, మనసుకీ హాయి. □

## బతుకమ్మను పేర్చేద్దామిలా..














పసుపు ముద్దతో గౌరీదేవిని చేసి.. అందమైన పూల అలంకరణ మధ్య ఉంచి.. ఆటపాటలతో అమ్మని పూజించడం దగ్గర్నుంచి తిరిగి సాగనంపడం వరకు ప్రతి ఘట్టాన్నీ ఓ వేడుకలా జరుపుకొనే పండగే బతుకమ్మ.న అందమైన ప్రకృతికి అద్దం పట్టే ఈ పండుగలో గౌదీదేవిని చూడచక్కని బతుకమ్మలుగా అలంకరించడం తెలిసిందే. బతుకమ్మలేకాదు.. వాటిని తయారుచేసే పద్ధతి కూడా అందంగానే ఉంటుంది. అందమైన బతుకమ్మని తయారుచేసుకోవడానికి కావాల్సిన తంగేడు, గునుగు, గోరింట, పోకబంతి.. మొదలైన విభిన్న రకాల పూలు, గుమ్మడి లేదా సొరకాయ వంటి పెద్ద ఆకులు తెచ్చుకోవాలి. ఒక పళ్లెంలో ముందుగా గుమ్మడి ఆకుని పరిచి దాని మీద

గునుగు పూలను ఒక క్రమపద్ధతిలో గుండ్రంగా అమర్చుకోవాలి. తర్వాత గునుగు పూల మీద తంగేడు పూలు అమర్చుకుని వాటి మీద గులాబీ రంగులో అద్ది ఆరబెట్టుకున్న ముత్యాల పువ్వుల్ని పేర్చాలి. రెండు విభిన్నమైన రంగుల్లో లభ్యమయ్యే బంతిపూలల్లో ఒక రంగు పూలను ముత్యాల పూల వరుస మీద అందంగా అమర్చుకోవాలి. బంతిపూల మీద నీలం రంగులో ముంచిన ముత్యాల పూలను మళ్లీ పేర్చాలి. ఇప్పుడు ఇంతకుముందు పేర్చుకున్న రంగు బంతులు కాకుండా వేరే రంగు బంతిపూలను పెట్టుకోవాలి. వాటి మీద అందమైన గులాబీలను పొందికగా సర్దుకోవాలి. ఇలా తయారుచేసుకున్న బతుకమ్మ మధ్యలో ఉన్న ప్రదేశంలో గౌరీదేవిని పెట్టి పైన పూలు లేదా బంగారు లేస్‌తో అందంగా అలంకరించుకోవచ్చు. తల్లి బతుకమ్మకు తోడు పిల్ల బతుకమ్మని కూడా చూడచక్కగా సిద్ధం చేసుకుని బతుకమ్మ సంబరాలనిన ఆనందంగా మొదలు పెట్టడమే తరువాయి. ఆటకు తీసుకెళ్లే ముందు బతుకమ్మ మీద పత్తివత్తి వేసి, అంగరబత్తీలు గుచ్చి తీసుకెళ్లాలని చాలా మందికి తెలిసిన విషయమే. పూలతో బతుకమ్మని అలంకరించుకునే క్రమంలో తంగేడు, గునుగు, ముత్యాల పువ్వులతో పాటు మనకు అందుబాటులో ఉన్న పూలను కూడా ఉపయాఎగించుకోవచ్చు. బతుకమ్మని పేర్చే క్రమంలో కింది భాగంలో వెడల్పుగా ఉంటూ పై భాగానికి వచ్చేసరికి గోపురంలా కనిపించేలా చేసుకోవాలి. వాటి మధ్యభాగంలో మిగతా పూలరెక్కలు, ఆకులు ఉపయోగిస్తూ నింపడం వల్ల చుట్టూ అమర్చిన పూలు అటూఇటూ కదలకుండా ఉంటాయి. □

## చెలి చిట్కా

★ కొత్తచీపురు ఎక్కువకాలం రావాలంటే కొంచెం నీటిలో ఉప్పువేసి వేడిచేయండి. వేడిచేసిన నీటిలో చీపురు మొదళ్లను నానబెట్టండి.

★ కోసిన ఉల్లిపాయముక్కలపై చిటికెడు సాల్ట్‌వేసి, వాటిని శనగపిండితో కలిపి పకోడీలు చేస్తే కరకర లాడుతాయి. □

## అపరాధ భావం లేకుండా..

పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం చేయాలి? మీకోసం ఈ చిట్కాలు. పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది. పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు. □

## తినే తీరులో తెలుస్తుంది..

**ఇంటర్వ్యూలో కూర్చునే విధానం, హావభావాలు గమనించుకోండి అని చెప్పడం విన్నారా? మాటలే కాదు. ముఖ కవళికలు మన గురించి బోలెడు విషయాలు చెప్పేస్తాయి. అయితే తినే తీరూ మన వ్యక్తిత్వాన్ని బయటపెడుతుందని తెలుసా?**

◆ ఒక్కో ముద్దనీ ఆస్వాదిస్తూ నెమ్మదిగా తింటారా? పనినీ మీరలాగే నెమ్మదిగా చేస్తారన్న భావన పక్కవారిలో ఉంటుందట. ఇక వేగంగా తినేవారు. మల్టీటాస్కర్లే. చకచకా పని చేయడమే కాదు. .గడువుకన్నా ముందు పని ముగిస్తారట. కాకపోతే పనిలో పడి వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతారు అంటారు నిపుణులు.

◆ అన్నం మధ్యలోనే ఉండాలి. కర్రీ రంగు మారకూడదు. ఇలా ప్రతిదీ పట్టించుకునేవారు అన్నీ ప్రణాళిక ప్రకారం సాగాలి అనుకుంటారట.



ఇలాంటివారు చుట్టుపక్కల ప్రదేశాన్నీ శుభ్రంగా ఉంచుకుంటారట. ఇక ఇది తినను, అది వద్దని వంకలు పెడుతోంటే మిమ్మల్ని రిస్క్ తీసుకోనివారిగానే పరిగణిస్తారు. వీళ్లెప్పుడూ ఓటమి భయంతో కొత్తవే ప్రయత్నించరట. కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రాకపోతే విజయాలెలా సాధిస్తారు మరి?

◆ కొందరు ఇంకా చిన్నపిల్లల్లానే ఎంత పెద్ద ప్లేట్ అయినా ఇవ్వనీ..చుట్టూ మెతుకులు పడాల్సిందే! కానీ వాళ్లు పక్కనుంటే సమయమే తెలియదట. పనినీ, చుట్టుపక్కల వాళ్లనీ ప్రేమిస్తారట. అయితే వీటన్నింటిలో పడి తుది గడువులు మర్చిపోవడమే వీరిలో లోపం. శబ్దం చేస్తూ తినేవాళ్లదీ వీరి తరహానే. కాకపోతే పక్కవాళ్లే కాస్త వీరిని ఇష్టపడరు. ఇక కొత్తవి ప్రయత్నించేవారు జీవితంలో సవాళ్లకు ఎదురెళతారు. రిస్క్ తీసుకుంటారు. మీదే తరహా? □

## పనిపై శ్రద్ధ అవసరం..

మనలో చాలామందికి ఒక్కరే ఉండాలంటే బోరింగ్. చేతిలో ఫోన్.. లేకుంటే ఎవరో ఒకరు తమతో మాట్లాడుతూ ఉండాలనీ, కబుర్లు చెబుతూ ఉండాలనీ అనుకుంటుంటారు. మీరూ అలానే ఆలోచిస్తున్నారా! ఇంటిపని, ఉద్యోగం.. ఏ పనులైనా సరే పరిపూర్ణంగా చేయాలంటే ఏకాంతం, పనిపై శ్రద్ధ ఉండాలి. ఇక ఈ డిజటల్ యుగంలో మన దృష్టిని మరల్చే సాధనలే ఎక్కువ. మరి



వీటన్నింటినీ జయించా లంటే మనసు స్థిరంగా ఉంచుకోవాల్సిందే. యూనివర్సిటీ ఆఫ్ అరిజోనా పరిశోధన ప్రకారం సృజనాత్మకంగా ఆలోచించేవాళ్లు ఒంటరిగా ఉన్నా బోర్‌గా ఫీలవకుండా, తమ ఆలోచనలపైనే దృష్టి పెడతారట. కొత్తగా ఏం చేద్దాం అని ఆలోచిస్తుంటారు. అందుకే కొవిడ్ సమయంలో పరిస్థితులు ఎక్కువమందికి ఒత్తిడి కలిగిస్తే.. వీళ్లు మాత్రం ఏ ఇబ్బంది లేకుండా ఉండగలిగారట. ఈ టెక్ ప్రపంచంలో మనతో మనం సమయం గడపగలిగీ, ఆలోచనలపై దృష్టి పెట్టగలిగితే అనుకున్న లక్ష్యాలను తేలిగ్గా సాధించగలం. □

## టెన్నిస్ ఛాంపియన్స్ విజేతగా వైదేహి, రిథిన్




**ఢిల్లీ:** ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో వైదేహిచౌదరి, రెథిన్ ప్రణవ్ విజేతగా నిలిచారు. ఈ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో టాప్ సీడ్, గుజరాత్ క్రీడాకారిణి వైదేహిచౌదరి విజేతగా నిలిచింది. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన వైదేహి 6-3, 6-3తో తమిళనాడుకు చెందిన మాయా రేవతిపై విజయం సాధించింది. గంటన్నర పాటు సాగిన తుది పోరులో తొలి గేమ్ కోల్పోయిన వైదేహి ఆ తర్వాత వరుసగా మూడు గేములు నెగ్గి ముందంజలోకి వచ్చింది. అదే జోరులో తొలి సెట్ కైవసం చేసుకున్న ఆమె రెండో సెట్ కూడా నెగ్గి రెండోసారి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. కాగా పురుషుల సింగిల్స్ ఫైనల్లో అన్‌సీడ్, తమిళనాడుకు చెందిన ప్లేయర్ రెథిన్ ప్రణవ్ 6-4, 2-6, 6-2తో రైల్వేకు చెందిన నితిన్ కుమార్ సిన్హాపై గెలిచి ఛాంపియన్‌గా అవతరించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగిన 17 ఏళ్ల రెథిన్ వరుస విజయాలతో సత్తా చాటి విజేతగా నిలిచాడు.





### మహిళల టి20 ప్రపంచ కప్:

# పాక్‌పై భారత్ విజయం

### 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన దాయాది జట్టు

### బౌలర్ల దెబ్బకు చేతులెత్తేసిన పాక్ బ్యాటర్లు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్ చిత్తుగా ఓడిపోయింది. పాక్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ మహిళల జట్టు ఘన విజయం సాధించింది. భారత్ బ్యాటర్లలో షెఫాలీ వర్మ 32 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 23 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 29 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గట్టెక్కించారు. స్మృతి మంధాన 7 పరుగులు, దీప్తి శర్మ 7 పరుగుల స్కోర్ చేసి సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దీంతో 18.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది.

ఇక పాక్ బౌలర్లలో ఫాతిమా 2 వికెట్లు తన ఖాతాలో వేసుకోగా, సాదియా, ఒమైనా చెరో వికెట్ పడగొట్టారు. దుబాయ్‌లో ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. భారత్ బౌలర్లు నిప్పులు చెరుగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి పాక్ స్వల్పంగా 105 పరుగులు మాత్రమే చేసింది. పాక్ బ్యాటర్లలో నిధా దార్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్ల ధాటికి పాకిస్థాన్ 3వ వికెట్ కోల్పోయింది. 3 పరుగులు చేసిన సోహైల్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరింది. క్రీజులో నిధా దార్ వచ్చింది. అప్పటికి 8 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 35 పరుగులు చేసింది. క్రీజులో మునీబా అలీ 16 పరుగులు, దార్ 2 పరుగులతో ఉన్నారు. శ్రేయాంకా పటిల్ చేతిలో మునీబా ఔట్ కావడంతో 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పాక్ కష్టాల్లో పడింది. 11 ఓవర్లకు స్కోరు 4 వికెట్లు నష్టానికి 47 పరుగులే చేసింది. ఈ సమయంలో క్రీజులో రియాజ్ 1 పరుగు, నిధా దార్ 11 పరుగులో ఉన్నారు. తదుపరి క్రీజులో నిధా దార్ 19 పరుగులు, సైదా అరోబ్ 3 పరుగులతో ఉండగా, పాకిస్థాన్ 5వ వికెట్ కోల్పోయింది. తదుపరి 4 పరుగులు చేసిన రియాజ్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగింది. దీంతో 12.1 ఓవర్లకు పాక్‌స్కోరు కేవలం 5 వికెట్లు నష్టానికి 52 పరుగులే చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి పాక్ 7 వికెట్లు నష్టానికి 76 పరుగులు చేసింది. ఇలా 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 105 పరుగులకే పాకిస్థాన్ పరిమితమైంది. భారత్ బౌలర్లలో అరుంధతిరెడ్డి 3 వికెట్లు పడగొట్టగా, శ్రేయాంక పాటిల్ 2 వికెట్లు, రేణుకా, దీప్తి శర్మ, ఆశా తలా వికెట్ సాధించారు.

## ఇండియన్ లీగ్‌లో.. జంషెడ్‌పూర్‌కు మూడో గెలుపు



**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్ మూడో విజయం నమోదు చేసుకుంది. జంషెడ్‌పూర్‌లో జరిగిన పోరులో జంషెడ్‌పూర్ జట్టు 2-0తో పశ్చిమ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. జంషెడ్‌పూర్ జట్టు తరపున రెయి తెచికవా 21వ నిముషంలోను, లాల్ చుంగ్‌నుంగా 70వ నిముషలంలో చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో జంషెడ్‌పూర్ జట్టు కన్నా ఎక్కువ సేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు వరుస దాడులతో ఒత్తిడి పెంచినా, జంషెడ్‌పూర్ రక్షణ శ్రేణిని ఛేందించ లేకపోయింది. జంషెడ్‌పూర్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం కాగా, 9 పాయింట్లతో ఆ జట్టు పట్టికలో మూడో స్థానానికి చేరింది. ఇక నాలుగో పరాజయం మూటగడ్డుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది. కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింగ్ 3-0తో మొహమ్మదాన్ స్పోర్టంగ్ క్లబ్‌పై గెలిచింది. మోహన్ బగాన్ తరపున జేమీ మెక్‌లారెన్ 8వ నిముషంలో, సుభాశీష్ బోస్ 31వ నిముషంలో, గ్రెగ్ స్టెవార్ట్ 36వ నిముషంలో తలా ఒక గోల్ కొట్టారు. తాజాగా సీజన్‌లో మోహన్ బగాన్ జట్టుకు ఇది రెండో విజయం కాగా, 7 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఆ జట్టు పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మొహమ్మదేన్ జట్టు రెండో ఓటమి మూటగట్టుకుంది. గత నెల 13న మొదలైన ఐఎస్‌ఎల్లఓ ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో ఫలితాలు రాగా, ఏడు మ్యాచ్‌లు డ్రా ముగిశాయి. 11 రోజుల విరామం అనంతరం ఈ నెల 17న నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్ ఆడనుంది.

## ముగ్గురు ప్లేయర్లకు లక్కీ ఛాన్స్

### రూ.4 కోట్ల నుండి రూ.11 కోట్లకు పెరిగిన వాల్యూ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు లీగ్‌కు ముందు నిర్వహించే ఆటగాళ్ల మెగా వేలానికి సంబంధించి మారిన నిబంధలను భారత్ ప్లేయర్లకు కలిసొచ్చాయి. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తాజా నిబంధనలు పలువురు ఆటగాళ్ల తలరాతను మార్చేస్తున్నాయి. గతంలో రూ.4 కోట్లు పలికిన ఆటగాళ్లు త్వరలో జరగబోయే మోగా వేలంలో రూ.11 కోట్లకు వారి విలువ చేరింది. ఐపీఎల్ నిబంధనల మేరకు అన్‌క్యాప్ట్ జాబితా నుండి రిటైన్ చేసిన ఆటగాళ్లకు రూ.4 కోట్లు ఇస్తే సరిపోతుంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు టీమిండియాలో కనిపించారు. ఈ ఆటగాళ్లు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో పాల్గొంటే అన్‌క్యాప్డ్ జాబితా నుండి బయటపడతారు. అయితే బంగ్లాదేశ్‌తో ఆదివారం ప్రారంభమైన టీ20లో టీమిండియాలో ఇద్దరు కొత్త ఆటగాళ్లు కనిపించారు. వారిలో మయాంక్ యాదవ్, నితీష్ కుమార్‌రెడ్డి ఉండగా, హర్షిత్ రాణా ఎక్కడా కనిపించ లేదు. ఈ ముగ్గురిలో బాంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టిమిండియా తరపున మయాంక్, నితీస్ అరంగేట్రం చేయడంతో వీరిద్దరు ఐపీఎల్ అన్‌క్యాప్‌డ్ లిస్ట్‌కు దూరంగా ఉంటారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌తో సిరీస్ ప్రారంభం కావడంతో ఏ ఆటగాడు అన్‌క్యాప్డ్ అయ్యాడనేది తేలిపోయింది. మయాంక్, నితీస్ బంగ్లాదేశ్‌తోజరిగే మ్యాచ్‌లో టీమిండియాలో ఉండడంతో వీరిద్దరూ అన్‌క్యాప్డ్ లిస్ట్‌కు దూరమయ్యారు. ఇక మిగిలింది హర్షిత్ రాణా ఒక్కడే అన్‌క్యాప్డ్‌గా మిగిలాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం భారత్ తరపున



ఆడని, అలాగే ఐదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న ఆటగాళ్లను మాత్రమే అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. అలాగే ఈ ఆటగాళ్లను మెగా వేలానికి ముందు 5+1 లేదా 4+2 ఫార్ములా కిందా ఉంచుకోవచ్చు. అంటే మెగా వేలానికి ముందు ఒక ఫ్రాంఛైజీ ఆరుగురు ఆటగాళ్లను ఉంచుకోవాలనుకుంటే, వారిలో ఒకరు తప్పనిసరిగా అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయి ఉండాలి. ఈ వేలానికి ముందుకు గరిష్టగా 2 అన్‌క్యాప్డ్ ప్లేయర్లను రిటైన్ చేసుకోచ్చు. తద్వారా అన్‌క్యాప్డ్ జాబతాలో ఉంచిన ప్లేయర్లకు కేవలం 4 కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌లో అగ్రగామి స్పీడ్‌స్టర్‌గా ఉన్న మయాంక్ టీమ్ ఇండియాకు ఆడటంతో లక్నో ఫ్రాంఛైజీ అతనిని నిలబెట్టుకోవడానికి కనీసం 11 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా అన్‌క్యాప్డ్ జాబితాలో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంఛైఐజీ నితీష్ కుమార్‌రెడ్డి ఎంపికైతే 4 కోట్లు రూపాయలు ఇస్తే సరిపోయేది కాని ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టీమిండియా తరపున ఆడటంతో అతనికి కనీసం రిటైన్ మొత్తం 11 కోట్ల రూపాయలుగా ఉంటుది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంఛైజీ హర్షిత్ రాణాకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. గత సీజన్‌లో కోల్‌కతా తరపున మంచి ప్రదర్శన చేసిన హర్షిత్ ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో అడటం లేదు. దీంతో ఇతను అన్డ్‌క్యాప్డ్ జాబితాలో ఉండటం వల్ల 4 కోట్ల రూపాయలకే పరిమితం కావాల్సి వచ్చింది.

## మహిళల టి20లో ఇంగ్లండ్ జయభేరి

**ఢిల్లీ:** ఇంగ్లండ్ స్థాయికి సరితూగని బంగ్లాదేశ్ బౌలింగ్‌లో మెరిసింది. కలిసొచ్చిన పిచ్‌పై మాజీ ఛాంపియన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లు బౌలింగ్ అనుకూలించే వికెట్‌పై నిప్పులు చెలరేగడంతో మహిళ్చల టీ20 ప్రపంచ కప్‌ను ఇంగ్లండ్ జట్టు విజయంతో ఆరంభించింది. గ్రూప్ బిలో షార్జాలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించిది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 97 పరుగులే చేయగలిగింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ డానీ వ్యాట్ 40 బంతుల్లో 41 పరుగులు, 5 ఫోర్లు, మయా బౌచర్ 18 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు చేసి మంచి ఆరంభమే ఇచ్చారు. 48 పరుగుల వద్ద బౌచర్ ఔట్ కావడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ గతి తప్పింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ మినహా న్ సివర్ బ్రంట్ 2 పరుగులు, కెప్టెన్ మీథెర్ నైట్ 6 పరుగులు, అలైజ్ క్యాప్సీ 9 పరుగులను స్వల్ప వ్యవధిలో బోల్తా కొట్టించిన బాంగ్లాదేశ్ బౌలర్లు ఇంగ్లండ్‌ను కష్టాల్లోకి నెట్టారు. ఓపెనర్లు తర్వాత ఏమీ జోన్స్ 12 పరుగులతో నాటౌట్‌గా ఒక్కరిదే రెండంకెల స్కోరు కావడం విశేషం. బాంగ్లా బ్యాటర్ల ఆటలేమి సాగ లేదు. వన్‌డౌన్ బ్యాటర్ శోభన మోస్తరి 48 బంతుల్లో 44 పరుగులు, 1 ఫోరు, 1 సిక్స్‌తో ఒంటరి పోరాటం చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 15 పరుగులు చేసినా కూడా ప్రభావం చూపకపోగా, ఇతర బ్యాటర్లంతా పూర్తిగా విఫలమయ్యారు. లిన్సే సిమ్మత్ 2/11, చార్లీ డీన్ 2/22తో ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

# వాణిజ్యం

## రూ.27,142 కోట్లు ఉపసంహరించుకొన్న విదేశీ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల వంటి ఒత్తిళ్ల మధ్య పెట్టుబడులు తరలిపోతున్నాయి. మూడు రోజుల్లోనే నికరంగా రూ.27,142 కోట్లను వెనక్కి తీసుకున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని నిర్ణయించడంలో భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్లు వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం జూన్ నెలలో రూ.25,565 కోట్లు, జులైలో రూ.32,359 కోట్లు నిధులను వెచ్చించాయి. ఆగస్టులో రూ.7,322కోట్ల విలువైన షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు కొనుగోలు చేయగా, సెప్టెంబర్‌లో భారీ మొత్తంలో నిధులను మార్కెట్లోకి తెచ్చాయి.



ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకున్నాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి ఈ కౌంటర్లలో విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్‌లలో ఏకంగా రూ.27,142 కోట్లు ఉపసంహరించుకున్నాయి. ఒక్క సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు నికరంగా రూ.57,724 కోట్లను ఇన్వెస్ట్ చేశాయి. దీంతో వీటి పెట్టుబడులు ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికి చేరాయి. అయితే అంతర్జాతీయ ఒత్తిళ్ల మధ్య ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి

## మార్కెట్లోకి రెండు కొత్త ఐపిఒలు..

**ముంబై, అక్టోబర్ 6:** ఈ యేడాది ఐపిఒల ద్వారా కంపెనీలు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తమ మూలధన అవసరాల కోసం ఏకంగా రూ.1.5 లక్షల కోట్లను సమీకరించనున్నాయి. వృద్ధి దశలో ఉన్న కంపెనీలు తమ అవసరాల కోసం మార్కెట్లో ఐపిఒలను ఫ్లోట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో విదేశీ ఇన్వెస్టర్లు కూడా ఇండియన్ మార్కెట్లపై దృష్టిని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ వారం సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే ఐపిఒల జాబితా పరిశీ లిస్తే, గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబర్ 8-10 వరకు అందు బాటులో ఉండనుంది. ఐపిఒ మార్కెట్ల నుంచి రూ.264.10 కోట్లను సమీ కరించాలని చూస్తోంది. ఇందులో దాదాపు రూ.90 కోట్లకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.92-95గా నిర్ణయించింది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ అక్టోబర్ 8నుంచి 10 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.101.35 కోట్లను సమీకరించే లక్ష్యంతో దీనిని ప్రారంభించింది. ఈక్రమంలో పూర్తిగా 61.06 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచుతోంది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.158-166గా సెచ్ చేసింది. ప్రస్తుత ఐపిఒకు విప్రో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.




## భయపెడుతున్న ఆర్‌బిఐ నివేదిక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో ఆర్థిక భారాన్ని మోస్తున్న సామాన్యులకు ఆర్‌బిఐ నివేదిక మరింత భయపెట్టేదిగా ఉంది. కూరగాయల ధరలపై ఆర్‌బిఐ నిర్వహించిన అధ్యయనంలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్యకాలంలో అత్యధికంగా పెరుగుతున్నాయని, ఆలూ ధరలు అక్టోబర్-నవంబర్ నెలల్లో గరిష్ట స్థాయికి చేరుకున్నాయని పేర్కొంది. టమాటా, ఉల్లి, ఆలూ ధరలు తక్కువగా ఉన్న సమయంలో కూరగాయల ద్రవ్యోల్బణం కూడా తక్కువగానే ఉందని పేర్కొంది. కొన్నిసంవత్సరాలుగు టాప్ అంటే టమాటా, ఉల్లి, ఆలూ ధరలు చుక్కలు దాటి ఎలా పరుగులు తీస్తున్నాయో ఈ నివేదికలో వివరంగా వెల్లడించింది. సాధారణంగా కూరగాయల ధరలు పెరిగితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందని, కూరగాయల ధరల్లోనూ ఆ మూడింటి ధరల ప్రభావమే ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. గత యేడాది ఆగస్టు నుంచి ఈ యేడాది ఆగస్టు వరకు వీటి ధరల్లో



సగటున 30 శాతం పెరుగుదల నమోదైనట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఆర్‌బిఐ అధ్యయన నివేదిక మేరకు 10 రోజుల క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30గా ఉన్న టమాటా ధర తాజాగా రూ.100కి చేరువైంది. అటు ఉల్లిపాయల ధర కూడా ప్రస్తుతం రూ.80కి చేరుకుంది. వర్షాలు, వరదల కారణంగా ఇతర రాష్ట్రాల్లో కూరగాయల దిగుబడి తగ్గింది. దాంతో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మునుముందు టమాటా, ఉల్లి, ఆలుగడ్డల ధరలు భారీగా పెరగడం ఖాయంగా కనిపిస్తుండడం సామాన్య ప్రజలను కలవరపెట్టేదిగానే ఉందంటున్నారు విశ్లేషకులు. డి. రిజర్వ్ బ్యాంకుకు చెందిన ఎకానమిక్ అండ్ పాలసీ రీసెర్చ్ విభాగం ఈ అధ్యయన నివేదికను వెల్లడించింది. నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలే కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. ఆంగ్ల భాషలో ఈ మూడింటి మొదటి అక్షరాలను కలిసి టిఒపి-టాప్‌గా ఆర్‌బిఐ

## కొత్త బిఎండబ్ల్యూ కారు ఇదే..

**ముంబై, అక్టోబర్ 6:** బిఎండబ్ల్యూ కంపెనీ భారత దేశంలో 'ఎం4 సిఎస్' పేరుతో ఓ కొత్త కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.1.89 కోట్లు. ఇది ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన మొట్టమొదటి బిఎండబ్ల్యూ సీఎస్ మోడల్. ఎం4 కాంపిటీషన్ మోడల్ కంటే కూడా దీని ధర రూ.36 లక్షలు ఎక్కువ. కొత్త బిఎండబ్ల్యూ ఎం4 సిఎస్ స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే 3.0 లీటర్ ట్విన్ టర్బో స్ట్రెయిట్-సిక్స్ ఇంజిన్ పొందుతుంది. ఇది 550హార్స్ పవర్, 650 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. టర్బో బూస్ట్ ప్రెజర్ 1.7 బార్ నుంచి 2.1బార్‌కి పెంచడం వల్ల పవర్ కొంత ఎక్కువ ప్రొడ్యూస్ అవుతుంది. బిఎస్‌డబ్ల్యూ ఎం4సిఎస్, టైటానియం ఎగ్జాస్ట్‌సైలెన్సర్, సెంటర్ కన్సోల్, గేర్‌బాక్స్ ప్యాడిల్స్ వంటివి ఫైబర్‌నిర్మితం. ఈ కారు ముందు భాగంలో 19 ఇంచెస్ అల్లాయ్స్, వెనుక 20 ఇంచెస్ అల్లాయ్స్ పొందుతుంది. ఎం4సిఎస్ కారులో ఎల్లో కలర్ డే టైమ్ రన్నింగ్ లైట్స్ ఉంటాయి. కిడ్నీ గ్రిల్ బార్డర్ ఎరుపు రంగులో ఉండడం చూడవచ్చు.




## యధాతథంగానే వడ్డీరేట్లు: నిపుణుల అంచనా

**ముంబై, అక్టోబర్ 6:** రెపో రేటును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 6.5శాతం వద్ద కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరల విషయాలను పరిగణనలోకి తీసుకొని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం లేదని భావిస్తున్నారు. డిసెంబరులో రేట్ల కోత విధించొచ్చని అభిప్రాయపడుతున్నారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వడ్డీరేట్ల సవరణ విషయంలో ఆర్‌బిఐ అప్రమత్తంగా వ్యవహరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెంపు, భౌగోళిక రాజకీయ పరిణామాలను చూస్తుంటే, వడ్డీరేట్లలో కోత ఉండదని అభిప్రాయపడుతున్నారు. ఈ నెల ప్రారంభంలోనే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేట్ సెట్టింగ్ ప్యానల్ మానిటరీ పాలసీ కమిటీని పునరుద్ధరించింది. కొత్తగా ముగ్గురు వ్యక్తులను నియమించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో ద్రవ్య పరపతి విధాన కమిటీ అక్టోబర్ 7-9 మధ్య సమావేశం నిర్వహించనున్నారు. సమావేశ నిర్ణయాలను అక్టోబర్ 9న దాస్ ప్రకటించనున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.